


# మనం

చిత్తూరు | తిరుపతి | శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

8 పేజీలు

శనివారం 21, సెప్టెంబరు 2024





# నెయ్యి నాణ్యతలో రాజీ లేదు

**స్వచ్ఛమైన ఆవు నెయ్యిని ఉపయోగించి లడ్డూ ప్రసాదాల తయారీ**

**టీటీడీ ఈవో జె. శ్యామలరావు**




తిరుమల,20సెప్టెంబర్,మనం న్యూస్: స్వచ్ఛమైన ఆవు నెయ్యిని ఉపయోగించి శ్రీవేంకటేశ్వర స్వామివారి లడ్డూ ప్రసాదాలను తయారు చేస్తున్నట్లు టీటీడీ ఈవో జె శ్యామలరావు చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామిని దర్శించుకోవడంతోపాటు, ఎంతో పవిత్రంగా భావించే లడ్డూ ప్రసాదాల దైవత్వాన్ని కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. తిరుమల అన్నమయ్య భవనంలోని సమావేశ మందిరంలో శుక్రవారం మీడియా ప్రతినిధులతో ఈవో మాట్లాడుతూ, లడ్డూ ప్రసాదంలో నాణ్యత, రుచి ఉండేలా చూడాలని, పవిత్రతను పునరుద్ధరించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్ర బాబు నాయుడు ఆదేశించినట్లు చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది భక్తుల మనోభావాలతో ముడిపడి ఉన్నందున, స్వచ్ఛమైన ఆవు నెయ్యిని ఉపయోగిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా నూతనంగా టీటీడీ పరిపాలన బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి లడ్డూల నాణ్యత మరియు రుచిని మెరుగుపరచడంపై దృష్టి పెట్టడం ప్రారంభించామన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా లడ్డూల నాణ్యత తక్కువగా ఉందని భక్తుల నుండి అభిప్రాయాన్ని స్వీకరించిన తరువాత పోటు కార్మికులతో (లడ్డూ తయారీదారులు) మాట్లాడిన తరువాత, మొదటిసారిగా నెయ్యి శాంపుల్స్ ను పరీక్ష కోసం బయటి ల్యాబ్‌కు టీటీడీ పంపిందన్నారు.టీటీడీకి ఐదు మంది నెయ్యి సరఫరాదారులు ఉన్నారన్నారు. వారి ధరలు రూ. 320 నుండి రూ. 411 మధ్య ఉన్నాయని, వారి పేర్లు ప్రీమియర్ అగ్రి ఫుడ్స్, కృపరామ్ డైరీ, వైష్ణవి,శ్రీ పరాగ్ మిల్క్ మరియు ఏఆర్ డెయిరీ. ప్రాథమికంగా ఈ రేట్లతో స్వచ్ఛమైన నెయ్యిని సరఫరా చేయడానికి ముందుకు వచ్చాయన్నారు.

లనాణ్యమైన నెయ్యిని సరఫరా చేయాలని సరఫరాదారు లందరినీ కోరినట్లు చెప్పారు. కల్తీ నెయ్యిని పరీక్షించడానికి నమూనాలను బయటి ల్యాబ్‌లకు పంపబడుతుందని, కల్తీ అని తేలితే బ్లాక్‌లిస్ట్ చేయనున్నట్లు వారిని హెచ్చరించినట్లు తెలిపారు. హెచ్చరించిన తర్వాత కూడా, ఏఆర్ ఫుడ్స్ పంపిన 4 నెయ్యి ట్యాంకర్లు నాణ్యత లేనివిగా ప్రాథమికంగా గుర్తించామన్నారు. ప్రఖ్యాత ఎన్ డిడిబి సిఏఎల్ ఎఫ్ (%చీణణదీ జూూఖీ%) ఆనంద్‌కు పంపిన నమూనాపై ఏస్-విలువ విశ్లేషణ నిర్వహించబడిందన్నారు. ఇందులో నెయ్యి నాణ్యత ప్రమాణాలు నిర్దేశించిన పరిమాణంలో లేదని నిర్ధారణ అయిందని తెలిపారు. ఇందులో సోయా బీన్, పొద్దుతిరుగుడు, %జూఖశ్రీఎ ఎవతీఅవశ్రీ టఫ్, శ్రీఖతీఃఎవవట ‾ఖశ్రీశ్రీశీష% వంటివి గుర్తించినట్లు చెప్పారు. స్వచ్ఛమైన పాల కొవ్వుకు ఆమోదయోగ్యమైన ఏస్-విలువ 98.05 మరియు 104.32 మధ్య ఉంటుంది, అయితే పరీక్షించిన నమూనా 23.22 మరియు 116 నుండి గణనీయ వ్యత్యాసాలను చూపిందన్నారు. ఈ నమూనాలు వెజిటబుల్ ఆయిల్ కల్తీని కూడా సూచించాయన్నారు. టీటీడీకి ల్యాబ్ లో అత్యాధునిక సాంకేతిక పరికరాలు లేకపోవడమే నాణ్యత లోపానికి కారణమన్నారు. సరఫరాదారులు ఈ లోపాలను ఆధారంగా చేసుకొని కల్తీ నెయ్యి సరఫరా చేశారన్నారు. ఇటువంటి కల్తీ నెయ్యి సరఫరాలను గుర్తించి అరికట్టడానికి నుడబ్ రూ. 75 లక్షల నెయ్యి కల్తీ పరీక్ష పరికరాలను విరాళంగా ఇవ్వడానికి ముందుకు వచ్చిందన్నారు. నూతన ల్యాబ్ ను వచ్చే డిసెంబర్ లేదా జనవరి నాటికి అందుబాటులోకి

7లో


## "తిరుమల లడ్డు" పై మఠాధిపతుల మౌనం అపచారం కాదా?



తిరుమలలో గత పాలకులు పురావస్తు శాఖ అనుమతులు లేకుండా "పురాతన మండపాలను" (పార్వేటి మండపం) లాంటివి కూల్చేసినా,లడ్డు తయారీలో అపవిత్రమైన పదార్థాలను వినియోగించారని ఏపీ సీఎం బహిరంగంగా ప్రకటించినా మఠాధిపతులు పీఠాధిపతులు "మౌన దీక్ష" లో వుండడం హిందూ సనాతన ధర్మానికి అత్యంత ప్రమాదకరం కాదా? స్వాములూ ప్రపంచవ్యాప్తంగా ఉన్న తిరుమల శ్రీవారి భక్తుల మనస్సును గాయపరిచే విధంగా గతంలో తిరుమల లడ్డు తయారీపై నేడు జరుగుతున్న చర్చను దేశ అత్యున్నత న్యాయస్థానం "సుప్రీంకోర్టు సుమోటో" గా స్వీకరించి సమగ్ర విచారణ జరిపి దోషులను శిక్షించి శ్రీవారి ఆలయ పవిత్రతను, కోట్లాదిమంది భక్తుల మనోభావాలను కాపాడాలి...బిజెపి నేత నవీన్ కుమార్ రెడ్డి విజ్ఞప్తి తిరుమల శ్రీవారి లడ్డుపై దేశవ్యాప్తంగా ప్రపంచవ్యాప్తంగా గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా హిందువుల మనోభావాలు దెబ్బతిన్నాయని పెద్ద ఎత్తున చర్చ జరుగుతుంటే దేశంలోని "మఠాధిపతులు పీఠాధిపతులు" తిరుమలలోని "పెద్ద జీయర్ చిన్న జీయర్ స్వాములు" ఎందుకు మౌనంగా ఉన్నారో శ్రీవారి భక్తులకు సమాధానం చెప్పాలిఅంతర్జాతీయ గుర్తింపు కలిగిన మన తిరుమల శ్రీవారి లడ్డును అపవిత్రం చేసి ప్రపంచవ్యాప్తంగా చర్చకు దారి తీసిన నాణ్యతలేని నెయ్యితో తయారైన లడ్డు విషయంలో కమిషన్లకు కక్కుర్తి పడిన గత పాలకులను అందుకు సహకరించిన అధికారులను వెంటనే శిక్షించాలి!50 సంవత్సరాల నుంచి తిరుమల శ్రీవారి లడ్డూ తయారీతో అనుబంధం ఉన్న కర్ణాటక మిల్క్ ఫెడరేషన్ (%ఖవీఖీ%) నెయ్యిని కాదని

7లో

## గత ఐదేళ్లుగా తిరుమలలో మహా పాపం జరిగింది.. రమణ దీక్షితులు



తిరుమల,20సెప్టెంబర్: తిరుమల లడ్డూ ప్రసాదం కల్తీ వివాదం ఇప్పుడు తెలుగు రాష్ట్రాలు మరియు దేశవ్యాప్తంగా సంచలనంగా మారింది. భక్తులంతా ఎంతో పవిత్రంగా భావించే లడ్డూ ప్రసాదం కల్తీ అయ్యిందంటే భక్తులు తీవ్ర మనో ఆవేదనకు గురవుతున్నారు. పరమ పవిత్రమైన లడ్డు ప్రసాదం కల్తీ ఎలా చేస్తారంటూ ప్రశ్నిస్తున్నారు. అయితే ఈ ప్రసాదాలపై టీటీడీ శ్రీవారి ఆలయ మాజీ ప్రధాన అర్చకుడు ఏవి రమణ దీక్షితులు శుక్రవారం మీడియా సమావేశం ఏర్పాటు చేసి మీడియాతో మాట్లాడుతూ ,గత ప్రభుత్వ హయాంలో ప్రసాదాలపై అనేక ఫిర్యాదులు చేశానన్నారు. ప్రసాదాలు నాణ్యత లేదని, దిట్టం సరైన పద్ధతితో చేయడం లేదని, రుచిలో కూడా మార్పు వచ్చిందని అప్పటి ఈవో, చైర్మన్ల దృష్టికి తీసుకెళ్లామన్నారు. కానీ తన ఫిర్యాదులు కనీసం పట్టించుకోలేదన్నారు.గత ఐదేళ్ల పాలనలో నాసిరకం అన్న ప్రసాదం, నివేదించారన్నారు. సిఎంగా చంద్రబాబు అధికారం చేపట్టగానే టీటీడీలో ప్రక్షాళన చేపట్టారన్నారు.

అనేక అంశాల్లో ప్రక్షాల చేస్తూ వస్తున్నారు ,ల్యాబ్ రిపోర్ట్ తాను కూడా చూశానన్నారు. ల్యాబ్ రిపోర్ట్ అనుగుణంగా అందులో వెజిటబుల్ ఫ్యాట్,జంతువుల కొవ్వు ఉన్నట్లు తెలిసిందన్నారు. నాణ్యతపై లోపాలు ఎత్తి చూపినందుకు తనను గత ప్రభుత్వం అనేక ఇబ్బందులకు గురి చేసిందన్నారు. అధికారులు కూడా కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేశారన్నారు. ప్రభుత్వ కేసుల వల్ల ఆలయానికి దూరంగా ఉండవలసి వచ్చిందన్నారు. ఇప్పుడు శ్రీవారి కైంకర్యాలు ఎలా

7లో

## ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తా...

# వెనుకడుగు వేసే ప్రసక్తి లేదు!

**అభివృద్ధి చేసి చిత్తూరు ప్రజల రుణం తీర్చుకుంటా**

**గ్రామప్రజల నడుమ బంగారు పాళ్యంలో డయాలసిస్ సెంటర్ ను ప్రారంభించిన మంత్రి లోకేష్**

**నూతనగా ఏర్పాటు చేసిన ఆస్పత్రిని ప్రారంభించిన మంత్రి లోకేష్.**





బంగారు పాల్యం సెప్టెంబర్ 20 మనం న్యూస్: బంగారుపాళ్యం: యువ పాదయాత్రలో ఇచ్చిన ప్రతి హామీ అమలు చేస్తానని రాష్ట్ర విద్య,ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. .యువగళం 100 కి.మీ. పూర్తయిన సందర్భంగా ఇచ్చిన తొలి హామీ మేరకు గ్రామప్రజల ఆనందోత్సాహాల నడుమ బంగారుపాళ్యంలో

2లో

## "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించండి

**కమిషనర్ సూర్యతేజ**




నెల్లూరు , మనం న్యూస్, (కార్పోరేషన్): రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశాల మేరకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నగర పాలక సంస్థ పరిధిలోని రూరల్, సిటీ నియోజకవర్గాల్లో నిర్వహిస్తున్న "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమంలో అధికారులంతా చురుకుగా పాల్గొని, 100 రోజుల ప్రభుత్వ పాలనపై ప్రజలకు అవగాహన కల్పించాలని కమిషనర్ సూర్యతేజ శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేసారు. ఈ మేరకు వార్డు సచివాలయాలకు నోడల్ అధికారులను నియమించి స్థానిక వార్డు కార్యదర్శులను పర్యవేక్షించాలని సూచించారు. "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమంలో భాగంగా ఈ నెల 20 వ తేదీ నుంచి 26 వరకు స్థానిక శాసన సభ్యులు పాల్గొనేలా అన్ని డివిజనుల్లో గ్రామ సభ/వార్డు సభ (ప్రజా వేదిక) లను నిర్వహించాలని సూచించారు. వేదికలో ప్రజా ప్రతినిధులను, ప్రజలను మమేకం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన స్వర్ణాంధ్ర విజన్ - 2047 ప్రణాళికలను వివరించాలని సూచించారు. ఈ నెల 25 వ తేదీ నుంచి అక్టోబర్ 5 వ తేదీ వరకు నగర పాలక సంస్థ పరిధిలో రాబోవు 5 సంవత్సరాల కాలంలో తీసుకునే ముందస్తు ప్రణాళికలను ప్రజలకు వివరించాలని తెలిపారు. అదేవిధంగా సచివాలయ కార్యదర్శులు తమ పరిధిలోని గృహాలకు వెళ్లి స్టిక్కర్ ను అంటించి కరపత్రాలు అందజేసి ప్రభుత్వ ప్రణాళికలను వివరించాలని కమిషనర్ సూచించారు.

# 108 అంబులెన్స్ లో ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలి..

**మంత్రి లోకేష్ ను కోరిన 108 ఉద్యోగుల సంఘ నాయకులు.**



ఆత్మకూరు, సెప్టెంబర్ 20, మనం న్యూస్: రాష్ట్ర వ్యాప్తంగా 108 అంబులెన్స్ లో పనిచేస్తున్న ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని రాష్ట్ర మంత్రి నారా లోకేష్ కు ఆ సంఘం నాయకులు విన్నవించారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా పర్యటనలో ఉన్న మంత్రి లోకేష్ ను శుక్రవారం 108 అంబులెన్స్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగ సంఘ నాయకులు కలసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 2017లో ప్రతి ఉద్యోగికి సమానంగా నాలుగు వేల రూపాయలు వేతనాన్ని పెంచారని గుర్తు చేసినట్లు వారు తెలిపారు. ఉద్యోగులకు స్లాబ్ విధానంలో వేతనాలను ఇవ్వకుండా ప్రతి ఒక్కరికి సమాన వేతనం అందించేలా చర్యలు తీసుకోవాలని కోరినట్లు వారు తెలిపారు. 108 అంబులెన్స్ లో విధులు నిర్వహించే ప్రతి ఒక్కరికి ప్రమాద బీమా 20 లక్షల రూపాయలు వచ్చేటట్లు చూడాలని వారు విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. గత ప్రభుత్వంలో కొంతమంది సిబ్బంది ఆ ప్రభుత్వానికి తొత్తుగా వ్యవహరించి అనేకమంది ఉద్యోగులను ఇబ్బందులు గురి చేసిన విషయాలను మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు వారు తెలిపారు. ఈ ప్రభుత్వంలో ఉద్యోగుల సంక్షేమం కొరకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని వారు విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. సమాన వేతనంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు వారు వెల్లడించారు. అందుకు సానుకూలంగా స్పందించిన మంత్రి నారా లోకేష్ 108 ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తామని వెల్లడించినట్లు వారు పేర్కొన్నారు.



## పెట్టుబడుదారులకు సౌకర్యాల కల్పనే ధ్యేయం..

**ఆర్డీఓ చంద్రముని**

నాయుడుపేట, సెప్టెంబర్ 20, మనం న్యూస్: తిరుపతి జిల్లా సూళ్లూరుపేట రెవెన్యూ డివిజన్ లో పరిశ్రమల స్థాపనకు వచ్చే పెట్టుబడిదారులకు మౌలిక సౌకర్యాల కల్పనే ధ్యేయంగా పనిచేస్తామని రెవెన్యూ డివిజనల్ అధికారి ఆర్ చంద్రముని అన్నారు. శుక్రవారం నాయుడుపేట మండలం మేనకూరు పారిశ్రామిక వాడను ఓ ప్రముఖ పరిశ్రమ ప్రతినిధులు సందర్శించారు. ఈ సందర్భంగా పరిశ్రమ ప్రతినిధులకు ఆర్డీఓ చంద్రముని స్వాగతం పలికి పారిశ్రామిక వాడలో సౌకర్యాలను వివరించారు. పరిశ్రమల స్థాపనకు మేనకూరు సెజ్ ఎంతగానో అనువుగా ఉంటుందని ఆయన తెలిపారు. ఇటు కృష్ణపట్నం పోర్టుకు, అటు చెన్నై పోర్టుకు మధ్యలో మేనకూరు సెజ్ ఉందని పేర్కొన్నారు. తద్వారా రవాణా సౌకర్యం అనువుగా ఉన్నందున పరిశ్రమల స్థాపనకు మేనకూరు పారిశ్రామిక వాడ సౌకర్యంగా ఉంటుందన్నారు. పరిశ్రమల స్థాపనకు కావలసిన అన్ని సౌకర్యాలు మేనకూరు పారిశ్రామికవాడలో ఉన్నాయని ఆర్డీఓ తెలిపారు. జిల్లాలో పరిశ్రమలను స్థాపనకు కృషిచేసి యువతకు ఉద్యోగ కల్పన ధ్యేయంగా పనిచేసేలా జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ కృతనిచ్చయంతో ఉన్నారని తెలిపారు. ఆ దిశగా అధికారులందరూ సమన్వయంతో పనిచేసి పరిశ్రమల స్థాపనకు వచ్చే పెట్టుబడిదారులకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించినట్లు తెలిపారు. అనంతరం తాసిల్దార్ గీతా వాణి, ఉప తాసిల్దార్ రాజేంద్ర, ఏపిఐఐసి అధికారులు, పరిశ్రమ ప్రతినిధులు, సిబ్బంది తదితరులు మేనకూరు పారిశ్రామిక వాడలో పర్యటించారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**జిల్లా కలెక్టర్ ఆనంద్**





నెల్లూరు, మనం న్యూస్: రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వ సర్వజన వైద్యశాల అభివృద్ధికి వైద్యులు, అధికారులు అందరూ సమన్వయంతో సమర్థవంతంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ సూచించారు. శుక్రవారం ఉదయం నెల్లూరు ప్రభుత్వ సర్వజన వైద్యశాలను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆనం చెంచు సుబ్బారెడ్డి ప్రభుత్వ మెడికల్ కళాశాలలో వైద్యులు, అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఆసుపత్రి అభివృద్ధికి చేపట్టాల్సిన పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. మౌలిక వసతులు, ఆసుపత్రి నిర్వహణకు సంబంధించి చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలను వైద్యులు కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆస్పత్రిలో బయో మెడికల్ వ్యర్థాల సేకరణకు ప్రైవేట్ ఏజెన్సీని ఏర్పాటు చేయాలని, నెల్లూరు మున్సిపాలిటీ వారు సేకరించే సాధారణ చెత్తతో ఈ బయో వ్యర్థాలు కలవకుండా చూడాలని, ఎట్టి పరిస్థితుల్లో కూడా బయో వ్యర్థాలు సాధారణ కాలువల్లో వదలకూడదని, ఎవరైనా అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని వైద్యాధికారులకు సూచించారు. అలాగే ఆస్పత్రిలోని ఎస్ టి పి ప్లాంటును వినియోగంలోకి తీసుకొచ్చేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఆస్పత్రిలో ఆరోగ్యశ్రీ కేసుల సంఖ్యను మరింత మెరుగుపరచాలని, ప్రస్తుతం 60 శాతం మాత్రమే ఆరోగ్యశ్రీ ద్వారా వైద్య సేవలు అందిస్తున్నారని, దీనిని నూరు శాతానికి పెంచేలా ప్రత్యేక దృష్టి పెట్టాలని వైద్యులకు సూచించారు. ఆరోగ్యశ్రీ ద్వారా వైద్యం కోసం వచ్చిన ప్రతి ఒక్కరికి క్లైములు మంజూరయ్యేలా చూడాలన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా ఆస్పత్రికి మంజూరైన నగదుతో ఆస్పత్రిలో అత్యవసర అవసరాలకు వినియోగించాలని సూచించారు. ఆస్పత్రిలో అవసరమైన మౌలిక వసతులు, మెడికల్ ఎక్విప్మెంట్ కోసం ఏపీఎంఐడిసి ద్వారా ఎస్టిమేషన్లు తయారుచేసి పంపాలని సూచించారు.

**బ్లడ్ కాంపోనెంట్ సపరేటర్ యూనిట్‌ను ప్రారంభించిన కలెక్టర్**

ఐసిఐసి బ్యాంక్ వారు సి ఎస్ ఆర్ నిధుల ద్వారా సమకూర్చిన బ్లడ్ కాంపోనెంట్ సపరేటర్ యూనిట్ను కలెక్టర్ ఆనంద్ ప్రారంభించారు. 25 లక్షలు విలువైన బ్లడ్ కాంపోనెంట్ సపరేటర్ (సెంట్రిఫ్యూజ్) ఎక్విప్మెంట్ ను ఆసుపత్రిలోని బ్లడ్ బ్యాంకు కు అందజేయడం పట్ల ఐసిఐసి బ్యాంకు వారిని కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఐసిఐసిఐ బ్యాంక్ ప్రతినిధులు హరీష్, రాంజీ, విజయ్ కుమార్ పాల్గొన్నారు.

**ఆస్పత్రిలోని వివిధ విభాగాలను పరిశీలించిన కలెక్టర్**

నెల్లూరు ప్రభుత్వ ప్రధాన వైద్యశాలకు విచ్చేసిన కలెక్టర్ ఆసుపత్రిలోని వివిధ విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించారు. తొలుత బ్లడ్ బ్యాంకు ను సందర్శించి వివరాలు తెలుసుకున్నారు. ఓపి కౌంటర్ ను పరిశీలించి రోగులకు అందిస్తున్న ఓపీ స్లిప్పులను, డేటా ఎంట్రీ ని దగ్గరుండి పరిశీలించారు. అనంతరం ఆర్థోపెడిక్ విభాగాన్ని, ఆర్థోపెడిక్ పురుషుల, మహిళల వార్డులను పరిశీలించారు. డయాలసిస్ సెంటర్ ను పరిశీలించారు. ఆస్పత్రిలో రోగులకు అందిస్తున్న వైద్య సేవలు, సౌకర్యాలపై ఆరా తీశారు. వైద్య సేవలో ఏమైనా లోపం ఉందా, వైద్యులు సక్రమంగా చూస్తున్నారా, ఆస్పత్రిలో చేరిన తర్వాత మీకు ఆరోగ్యం ఎలా ఉంది అని వివరాలను రోగులను అడిగి తెలుసుకున్నారు.

కలెక్టర్ వెంట జిజిహెచ్ సూపరింటెండెంట్ సిద్దా నాయక్, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ గోవిందు, అడ్మినిస్ట్రేటివ్ అధికారి కళారాణి, జిల్లా వైద్యాధికారి పెంచలయ్య, డిప్యూటీ సూపరింటెండెంట్ బాషా, డి సి హెచ్ ఎస్ రమేష్ నాథ్, ఏపీ ఎంఎస్ఐడిసి ఈఈ సుధాకర్ గౌడ్, పలువురు వైద్యులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# బంగారుపాళ్యంలో మంత్రి నారా లోకేష్ "ప్రజాదర్బార్" కార్యక్రమం

**ప్రజల నుంచి విజ్ఞప్తులు స్వీకరించిన మంత్రి.**

**సమస్యల పరిష్కరానికి కృషిచేస్తామని హామీ**

**బంగారుపాళ్యం: యువగళం పాదయాత్ర హామీ డయాలసిస్ సెంటర్ ప్రారంభానికి**





బంగారు పాల్యం సెప్టెంబర్ 20 మనం న్యూస్: బంగారుపాళ్యం వచ్చిన విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ శుక్రవారంఉదయం 10.30 గంటల ప్రాంతంలో. ఎస్ ఎల్ వి కల్యాణమండపంలో "ప్రజాదర్బార్" నిర్వహించారు. ఉమ్మడి చిత్తూరు, అన్నమయ్య జిల్లాల నుంచి ప్రజలు పెద్దఎత్తున చేరుకున్నారు. తాము ఎదుర్కొంటున్న సమస్యలపై మంత్రి నారా లోకేష్ ను కలిసి విన్నవించారు. ప్రతి ఒక్కరికి అండగా ఉంటామని మంత్రి హామీ ఇచ్చారు. అంగన్ వాడీలు 42 రోజుల సమ్మె ఒప్పందంలో అంగీకరించిన అంశాల ఆధారంగా పెండింగ్ లో ఉన్న జీవో ఇవ్వాలని, వేతనాలు పెంచాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలంటూ ఏపీ అంగన్ వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. ఎలాంటి అండా లేని తన మనవరాలి ఆలనాపాలనకు ఆర్థికసాయం చేసి ఆదుకోవాలని బంగారుపాళ్యం మండలం టేకుమందకు చెందిన వడ్డి గోవిందమ్మ కోరారు. జీవో 117 రద్దుతో పాటు సీపీఎస్ పై నిర్ణయం తీసుకోవాలని, డీఎస్సీ 2023 ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని వర్తింపజేయాలని తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వం చేపట్టిన స్టాఫ్ నర్స్ నియామకాల్లో జరిగిన అక్రమాలను సరిదిద్ది న్యాయం చేయాలని రామసముద్రంకు చెందిన ఎస్.దివ్య కోరారు. విద్యాశాఖలో సీఆర్ఎమ్ టీలను రెగ్యులర్ చేయాలని ఏపీ క్లస్టర్ రీసోర్స్ పర్సన్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. ఐరాల గ్రామంలో షాదీమహల్ పెండింగ్ పనులు పూర్తిచేసిన తమకు గత ప్రభుత్వం బిల్లులు మంజూరు చేయలేదని, పరిశీలించి బిల్లులు మంజూరయ్యేలా చర్యలు తీసుకోవాలని ఎస్.జలీల్ బాష కోరారు. తిరుపతిలో హథీరాం బావాజీ అన్యాక్రాంత భూములను బంజారాల ఆధ్వర్యంలో ట్రస్ట్ బోర్డు ఏర్పాటుచేయడంతో పాటు ఆస్తుల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని శ్రీ స్వామి హథీరామ్ బావాజీ పరిరక్షణ కమిటీ విజ్ఞప్తి చేసింది. ఆయా సమస్యలను పరిశీలించి పరిష్కరిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తగ్గముల ప్రసాద్ రావు. పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి చంద్రగిరి ఎమ్మెల్యే నాని. పూతలపట్టు శాసనసభ్యులు కలిగిరి మురళీమోహన్. తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు%అజూ% జయ ప్రకాష్. ధరణి. విక్రమ్. కొండేటూరు శివ. జనార్ధన్ గౌడ్. కమల్ నాథ్ రెడ్డి. సర్పంచ్ల సంఘం అధ్యక్షులు ప్రకాష్ నాయుడు. ఎర్ర పల్లి మధు నాయుడు. మండల తెలుగుదేశం పార్టీ వైస్ లోకనాథ నాయుడు. మాజీ సింగల్ విండో అధ్యక్షులు హేమచంద్ర నాయుడు. తెలుగు యువత రమేష్. తుమ్మ కుప్పం తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు గిరిబాబు. సంక్రాంతి పల్లి సర్పంచి రమేష్. స్థానిక సర్పంచి అమరావతి. ఎగ్ గుడి భాస్కర్. మనీ. చిరంజీవి. పూతలపట్టు నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కృష్ణకుమారి. 170 గొల్లపల్లి ఎంపీటీసీ. రమణ. మాజీ ఎంపీపీ సుచిత్ర. పూతలపట్టు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తవణంపల్లి మాజీ జడ్పిటిసి వెంకటేష్ చౌదరి. తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రచార కార్యదర్శి సప్తగిరి ప్రసాద్. మండల నాయకులు. పలువురు భారీ ఎత్తున మంత్రికి ఘన స్వాగతం పలికి సాలువల కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు .

## ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తా...

# వెనుకడుగు వేసే ప్రసక్తి లేదు!





(మొదటి పేజీ తరువాయి)

కిడ్నీ డయాలసిస్ సెంటర్ ను మంత్రి లోకేష్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... రాబోయే 5ఏళ్లలో చిత్తూరు జిల్లా సమగ్రాభివృద్ధి చేసి ఇక్కడి ప్రజల రుణం తీర్చుకుంటానని అన్నారు. యువగళం పాదయాత్ర సందర్భంగా జిల్లా ప్రజలు తనపై చూపిన అభిమానాన్ని జీవితంలో మరువలేనని అన్నారు. గత ఏడాది జనవరి 27వతేదీన కుప్పం శ్రీ వరదరాజస్వామి పాదాల చెంతనుంచి నేను ప్రారంభించిన యువగళం పాదయాత్ర రాష్ట్ర రాజకీయాల్లో చరిత్ర సృష్టించిన విషయం మీకందరికీ తెలుసు. 11ఉమ్మడి జిల్లాలు, 97 అసెంబ్లీ నియోజకవర్గాల మీదుగా 2200 గ్రామాలను స్పృశిస్తూ 3132 కి.మీ.ల మేర యువగళం పాదయాత్ర సాగింది. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో గతంలో మరెవరూ చేయనివిధంగా 14 అసెంబ్లీ నియోజకవర్గాలను కవర్ చేస్తూ 45రోజులపాటు 577 కి.మీ.ల మేర కొనసాగిన యువగళం పాదయాత్ర రికార్డు సృష్టించింది. యువగళాన్ని అడ్డుకునేందుకు ఆరోజున ఇదే బంగారుపాళ్యంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలోని పోలీసులు ఎంత అరాచకం సృష్టించారో మీరంతా కళ్లారా చూశారు. నా పాదయాత్రను అడ్డుకునేందుకు జిఓ.1 విడుదలచేసి, ఇదే బంగారుపాళ్యంలో నా ప్రచారరథాన్ని నాటి పోలీసులు అడ్డుకుని నా గొంతునొక్కాలని విఫలప్రయత్నం చేశారు. కానీ, యువగళం అన్నది నా ఒక్కడి గొంతు కాదు... 5కోట్లమంది ప్రజల గొంతుక అని వారికి తర్వాత అర్థమైంది. ఎన్ని అడ్డంకులు సృష్టించినా యువగళాన్ని ఆపడం వారి తరం కాలేదు. పాదయాత్ర సమయంలో ప్రతి 100 కి.మీ.లకు ఒక అభివృద్ధి కార్యక్రమానికి మైలురాయివేసి, అధికారంలోకి వచ్చాక నెరవేర్చాలని ఆనాడు నిర్ణయం తీసుకున్నాను. అందులో భాగంగా యువగళం పాదయాత్ర 8వరోజు (3-2-2023)న బంగారుపాళ్యంలో 100 కి.మీ.లు పూర్తిచేసుకున్న సందర్భంగా ఇక్కడ తొలి మైలురాయిని ఆవిష్కరించాను. ఈ ప్రాంతంలో డయాలసిస్ కేంద్రం అవసరం ఉందని స్థానికుల చెప్పిన మీదట ప్రభుత్వ ఆస్పత్రిలో డయాలసిస్ కేంద్రం ఏర్పాటు చేస్తానని ఆనాడు హామీ ఇచ్చాను. పాదయాత్ర సమయంలో మీరు నాపై చూపిన అభిమానానికి రుణం తీర్చుకోవడానికి ఈరోజు చంద్రబాబునాయుడు నేతృత్వంలోని ప్రజాప్రభుత్వంలో మంత్రిగా మీ ముందుకువచ్చాను. బంగారుపాళ్యం ప్రాంతంలో కిడ్నీ వ్యాధిగ్రస్తులు అధికంగా ఉన్నారు. తరచూ డయాలసిస్ కోసం దూరప్రాంతాలకు వెళ్లడానికి డబ్బు, సమయం ఖర్చవుతోంది. ప్రైవేట్ డయాలసిస్ సెంటర్లకు వెళ్లి వేలు వెచ్చించి డయాలసిస్ చేయించుకోవడం ఇక్కడి పేదలకు తలకుమించిన భారంగా మారింది. పాదయాత్రలో ఇచ్చిన మాట ప్రకారం మీ అందరి ఆశీస్సులతో అధికారంలోకి వచ్చిన వందరోజుల్లోపే ఈరోజున బంగారుపాళ్యంలో డయాలసిస్ సెంటర్ ను ప్రారంభిస్తున్నాను. ఈ డయాలసిస్ కేంద్రం ఏర్పాటుతో కిడ్నీబాధితులు వ్యయప్రయాసల కోర్చి దూరప్రాంతాలకు వెళ్లే బాధ తప్పుతుంది. తమ ఊళ్లోనే ఉచితంగా డయాలసిస్ చేయించుకునే అవకాశం దొరుకుతుంది. యువగళం సందర్భంగా కుటుంబసభ్యుడి మాదిరిగా నాపై అభిమానాన్ని చూపి, ఈరోజు రాష్ట్రప్రజలకు సేవ చేసుకునే అవకాశమిచ్చిన ప్రజలందరికీ మంత్రి లోకేష్ కృతజ్ఞతలు తెలిపారు. గత స్మృతులను నెమరు వేసుకున్న లోకేష్ యువగళం పాదయాత్ర బంగారు పాళ్యంలో 100 కి.మీ. చేరుకున్న సమయంలో తాను ఆవిష్కరించినశిలాఫలకం దగ్గర లోకేష్ సెల్ఫీ దిగారు. అభిమానులుతనను ఆపిన బంగారుపాళ్యం సర్కిల్లో ఆగి స్థానికులతో మాట్లాడి పాదయాత్రలో జరిగిన ఘటనలు గుర్తు చేసుకున్నారు. ఆ రోజున పోలీసులు మైకు లాగేయడంతో అప్పుడు తాను మాట్లాడిన భవనం ముందు సెల్ఫీ దిగారు. ప్రజారోగ్యానికి పెద్దపీట: లోకేష్ రాష్ట్రంలో చంద్రబాబునాయుడు నేతృత్వంలోని ప్రజాప్రభుత్వం ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తోందని మంత్రి లోకేష్ పేర్కొన్నారు. బంగారుపాళ్యం కొత్తగా నిర్మించిన 30 పడకల ఆసుపత్రిని మంత్రి ప్రారంభించారు. అనంతరం ఆసుపత్రి ఆవరణలో రెడ్ క్రాస్ ఆధ్వర్యాన రక్తదాన శిబిరాన్ని మంత్రి ప్రారంభించారు. తర్వాత ఆసుపత్రి ఆవరణలో మంత్రి లోకేష్ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు ఎంపి దగ్గుమళ్ళ ప్రసాదరావు, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి ,పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని. తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు %అజూ%. జయప్రకాష్.ధరణి. విక్రమ్. జయచంద్ర నాయుడు. పారిశ్రామికవేత్త ఈశ్వర్ నాయుడు. జనార్ధన్ గౌడ్. కమలాద్ రెడ్డి. తగ్గువారు పల్లి వైస్ సర్పంచి మండల ఉపాధ్యక్షులు లోకనాథ నాయుడు. మాజీ సింగల్ వింటూ అద్యక్షులు హేమచంద్ర నాయుడు. తెలుగు యువత రమేష్. గిరిబాబు. బిసి సెల్ పార్లమెంటు సభ్యులు కోదండ యదవ. సర్పంచ్ అధ్యక్షులు కోకో ప్రకాష్ నాయుడు. రమణ. సంక్రాంతి పల్లి సర్పంచ్ రమేష్. అమరావతి. కొండేటూరు శివ. ఎర్రాళ్లపల్లి టిడిపి యువ నాయకుడు మధు నాయుడు తెలుగుదేశం పార్టీ మహిళలు యువ నాయకులు రాజకీయ నాయకులు నియోజవర్గం నుండి తరలివచ్చిన టిడిపి



చిత్తూరు జిల్లా పర్యటన ముగించుకుని తిరుగు పయనమైన రాష్ట్ర మంత్రి శ్రీ నారా లోకేష్ బాబు గారికి రేణిగుంట విమానాశ్రయంలో ఘనంగా వీడ్కోలు పలికిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు శ్రీ దగ్గుమళ్ళ ప్రసాదరావు గారు, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని గారు,నగరి ఎమ్మెల్యే శ్రీ భాను ప్రకాష్ గారు,

## "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమంలో

# మంత్రి లోకేష్ వెంట ఎమ్మెల్యే పులివర్తి నాని...

**ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మొదటి నుంచి చివరి వరకు వెన్నంటి సాగిన నాని...**

**యువగళం పాదయాత్రను గుర్తుచేసుకొని మురుగన్ కేఫ్ లో టీ తాగిన మంత్రి లోకేష్...**

**విమానాశ్రయంలో లోకేష్ కు ఘన వీడ్కోలు పలికిన ఎమ్మెల్యే నాని**






చంద్రగిరి సెప్టెంబర్ 20 మనం న్యూస్: రేణిగుంట విమానాశ్రయంలో గురువారం రాత్రి విమానం దిగిన సమయం నుంచి చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నింటతానై మంత్రి లోకేష్ వెంట బంగారు పాల్యం చేరుకొని శుక్రవారం అక్కడ నిర్వహించిన "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమంలో పాల్గొన్నారు. యువగళం పాదయాత్రలో నూరు కిలోమీటర్లు పూర్తి చేరుకున్న సందర్భంగా ఇచ్చిన హామీ నెరవేరుస్తూ మంత్రి లోకేష్ బంగారుపాళ్యంలో కిడ్నీ పేషెంట్లకు డయాలసిస్ కేంద్రాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా లోకేష్ గతంలో యువగళం పాదయాత్ర సందర్భంగా అప్పటి వైసిపి ప్రభుత్వం పెట్టిన బాధలను ఏకరువు పెట్టారు. అనంతరం చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పెద్దాయన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ఎన్నో చేపట్టి పూర్తి చేశామన్నారు. కార్యక్రమం అయిన వెంటనే రేణిగుంట విమానాశ్రయానికి తిరుగు ప్రయాణంలో బయలుదేరారు. ఈ సందర్భంగా గతంలో యువగళం పాదయాత్ర నిర్వహించినప్పుడు చంద్రగిరి మండల సరిహద్దు అయిన పనపాకం టోల్గేట్ సమీపంలో మురుగన్ కేప్ నందు టీ తాగిన విషయం పులివర్తి నాని లోకేష్ కు గుర్తు చేశారు. తిరిగి అక్కడే కాన్వాయ్ ని ఆపించి ఎమ్మెల్యే నానితో కలిసి టీ తాగి పిచ్చా పార్టీ మాట్లాడుకోవడం అందరినీ ఆకట్టుకునింది. ఈ సందర్భంగా మురుగన్ కేఫ్ నిర్వాహకులు రమేష్, హర్షవర్ధన్ లు అమరావతి నిర్మాణానికి 25వేల రూపాయలు తమ వంతు విరాళంగా ఎమ్మెల్యే నాని సమక్షంలో మంత్రి లోకేష్ కి అందించారు. అక్కడ నుంచి విమానాశ్రయానికి ప్రయాణిస్తూ ఎమ్మెల్యే నాని గత ప్రభుత్వ హయాంలో వరదలకు కొట్టుకుపోయిన కాజ్వేలు రోడ్లను మంత్రి లోకేష్ కి వివరించారు. వాటిని పునర్నిమించడానికి సహాయ సహకారాలు అందించాలని కోరారు. చంద్రగిరి తన సొంత నియోజకవర్గం అని ఇక్కడ అభివృద్ధి చేయటం మన బాధ్యతని కావలసిన నిధులను అందిస్తానని హామీ ఇచ్చారు. అవసరమగు పనుల వివరాలను అంచనాలను తయారుచేసి పంపాలన్నారు. రేణిగుంట విమానాశ్రయం చేరుకుని మంత్రి లోకేష్ కి ఎమ్మెల్యే పులివర్తి నాని కూటమి పార్టీల నాయకులతో కలిసి ఘనంగా వీడ్కోలు పలికారు.



## లడ్డు కల్తీ లో దోషుల పై వెంటనే చర్యలు తీసుకోవాలి

**లేనిపక్షంలో టీటీడీ పరిపాలన భవనం ముందు ధర్నా చేస్తాం**

**కాంగ్రెస్ పార్టీ హెచ్చరిక**

హిందువులు ప్రధానంగా వెళ్లే ఆధ్యాత్మిక ఆలయం తిరుమల లడ్డులో జంతువుల కొవ్వు నూనెను నెయ్యిలో కల్తీ చేసిన విషయంలో.. ప్రధాన సూత్రధారులు , దోషులు ఎవరో కనిపెట్టి వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని.. లేని పక్షంలో టీటీడీ పరిపాలన భవనం ముందు ధర్నా చేస్తామని.. కాంగ్రెస్ నేతలు దొడ్డా రెడ్డి రాంభూపాల్ రెడ్డి , వెంకట నరసింహులు , చిట్టిబాబు , నరేంద్రబాబు , సుప్రజ , లోకేష్ రెడ్డి , కలిందర్ , గోపి తదితరులు డిమాండ్ చేశారు. తిరుపతి ప్రెస్క్లబ్లో శుక్రవారం మీడియా ముందు వీరు మాట్లాడుతూ.. తమిళనాడు , దిండిగల్ కు చెందిన ఫుడ్ పరిశ్రమ నుండి కల్తీ నెయ్యి తిరుమలకు సరఫరా చేసినట్లు తెలిసిందన్నారు. గత రెండు నెలల క్రితం తెలిసినా.. ఆ సంస్థను బ్లాక్లిస్టులో పెట్టా రేగాని , ఇప్పటివరకు వారిపై చర్యలు తీసుకోకపోవడంలో ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. ఈ గూడుపుఠాణి వెనుక ఉన్న గుంటనక్కలను ఎందుకు కాపాడుతున్నారో తెలియట్లేదన్నారు. ఇందులో పాత్రధారులు , సూత్రధారులు అందరూ జైలుకు వెళ్ళడం ఖాయమన్నారు.

## రాజంపేట పార్లమెంటరీ అధ్యక్షుడిని కలిసిన తెలుగు యువత సుబ్రహ్మణ్యం రాజు



పుంగనూరు సెప్టెంబర్ 20 మనం న్యూస్: రాజంపేట పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడు చామంతి జగన్మోహన్ రాజును టిడిపి నాయకులు రాజంపేట పార్లమెంట్ తెలుగు యువత అధ్యక్షుడు కే సుబ్రహ్మణ్యం రాజు రాజంపేట పార్లమెంట్ కార్యలయం నందు మర్యాద పూర్వకంగా కలిశారు .ఈ సందర్భంగా పార్లమెంట్ అధ్యక్షుడు చామంతి జగన్మోహన్ రాజు మాట్లాడుతూ పుంగనూరు నియోజకవర్గం లో టిడిపి పార్టీ గెలుపుకు కృషి చేసి ప్రభుత్వం ద్వారా ప్రజలకు చేస్తున్న అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయడానికి నాయకులు, కార్యకర్తలు అందరు కలసి కట్టుగా పనిచేయాలన్నారు రానున్న రోజుల్లో టీడీపీ పార్టీ కి కృషి చేసిన ప్రతి ఒక్కరికి మంచి గుర్తింపు లభిస్తుందని హామీ ఇచ్చారు.టిడిపి పార్టీ అధికారం లోకి రావడానికి రాజు క్షత్రియులు అందరు కలసి అండగా నిలిచారాని పార్టీ కార్యక్రమలలో చురుకుగా పాల్గొంటూ అభిమానం చూపరని వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో టీడీపీ నాయకులు కే.లక్ష్మణ రాజు ఎక్స్ టిడిపి కౌన్సిలర్,కే.జ్యోతి రాజు,కే.వరదరా రాజు,కే. విజయ భాస్కర్ రాజు మరియు ఎం.సుబ్రహ్మణ్యం రాజు తదితరులు పాల్గొన్నారు.

## నారా లోకేష్ ను కలిసిన చల్లా బాబు



పుంగనూరు సెప్టెంబర్ 20 మనం న్యూస్ : రాష్ట్ర మంత్రి నారా లోకేష్ బాబును పుంగనూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి చల్లా రామచంద్రారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారుయువగళం 100 కి.మీ. పూర్తయిన సందర్భంగా ఇచ్చిన తొలి హామీ మేరకు ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లోనే గ్రామప్రజల ఆనందోత్సాహాల నడుమ చిత్తూరు జిల్లా బంగారుపాళ్యంలో కిడ్నీ డయాలసిస్ సెంటర్ ను మంత్రి నారాలోకేష్ బాబు ప్రారంభించారు.ఈ సందర్భంగా బంగారుపాళ్యంలో మంత్రి నారా లోకేష్ బాబును పుంగనూరు నియోజకవర్గ ఇంచార్జి మర్యాదపూర్వకంగా కలిశారు.

## ప్రజా సంక్షేమమే మా.. ప్రభుత్వ ధ్యేయం..



**ఏపీ సీఎం చంద్రబాబుతోనే సూపరిపాలన సాధ్యం..**

**చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు**

చిత్తూరు, సెప్టెంబర్-20: రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే తమ ప్రభుత్వ ధ్యేయమని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాద్ రావు అన్నారు.చిత్తూరు జిల్లా, బంగారు పాళెం సమీపంలోని ఎన్ .కోటూరు గ్రామంలో జరిగిన ప్రజా వేదిక కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి నారా లోకేష్ బాబుతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు మాట్లాడుతూ... ప్రజా అభ్యున్నతితో పాటు ప్రజల కోసం పాటుపడుతున్న మా ప్రభుత్వం చాలా మంచిదన్నారు. ప్రజా ఆశీస్సులతో.. పదవి బాధ్యతలు చేపట్టిన అనతి కాలంలోనే.. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు పరచి, ప్రజలచేత ప్రసంశలందుకుందన్నారు. రాష్ట్రమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలో ఎన్డీఏ కూటమి ప్రజా ప్రతినిధులంతా చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని చెప్పారు. ఈ నేపథ్యంలోనే మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా..మా ప్రభుత్వం మంచిది అనే నినాదంతో.. వారం రోజులపాటు చిత్తూరు పార్లమెంటు వ్యాప్తంగా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు దగ్గుమళ్ళ ప్రసాదరావు వెల్లడించారు. ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో తాను ఇప్పటికే చిత్తూరు పార్లమెంటు అభివృద్ధి కోసం ఎన్నో సంస్కరణలను తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నానని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. భవిష్యత్తులో పేదలు లేని నియోజకవర్గంగా చిత్తూరు పార్లమెంటును తీర్చిదిద్దుతానన్నారు. ఈ కార్యక్రమంలో పూతలపట్టు ఎమ్మెల్యే కె మురళీమోహన్ , చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని , చిత్తూరు జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## నడమూరు సంబంధించి సిమెంట్ రోడ్డు భూమి పూజ కార్యక్రమం



కుప్పం సెప్టెంబర్ 20 మనం న్యూస్: కుప్పంమండలం సంబంధిం చినడుమూరు పంచాయతీ హం సాపురం గ్రామం లో నూతన సిమెంట్ రోడ్డు కి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ప్రేమ్ కుమార్, సర్పంచ్ జె కె సంతోష్ మాదమ్మ మాజీ ఎంపీటీసీ నాగరాజు ,కుమార్,పలని, మరియు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు

## నేడు కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఉచిత వైద్య శిబిరం



ఈనెల 21న స్థానిక కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు శ్రీ వాసవి ఆర్యవైశ్య సేవా కమిటీ సభ్యులు తెలిపారు దాతలు గుంటి దశరథ రామయ్య శెట్టి గుంటి వెంకటరత్నం శెట్టి ఆధ్వర్యంలో శ్రీహిత మల్టీ స్పెషాలిటీ ఆయుర్వేదిక్ హాస్పిటల్ అడ్వాన్స్ ఆనోరెక్టల్ సెంటర్ వారిచే వైద్య పరీక్షలు నిర్వహిస్తారు అన్నారు మెడనొప్పి వెన్నునొప్పి ఆర్థరైటిక్ నొప్పులతో బాధపడుతున్న వారు ఎముకలలో కాల్షియం లోపించి ఉన్నవారు శిబిరంలో ఉచిత వైద్య సేవలు అందించబడతాయన్నారు వీరికిరూ 2500లు విలువ చేయు పరీక్షలు పూర్తిగా ఉచితంగా వందమందికి చేయబడునని తెలిపారు ఇక్కులూరి రూపేష్ డాక్టర్ బి మౌనీశ్వరి లు డాక్టర్లుగా వ్యవహరిస్తారని ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు కాగా షుగర్ బీపీ ఉన్నవారు ఉదయం 6 గంటలకే పరీక్షలు చేయించాలని వాసవి ఆర్యవైశ్య సేవా కమిటీ సభ్యులు కోరారు

## బోయకొండ గంగమ్మకు రాహుకాల అభిషేకం





చౌడేపల్లి సెప్టెంబరు 20 మనం న్యూస్: శక్తి స్వరూపిణి బోయకొండ గంగమ్మకు శుక్రవారం లోక సుభిక్షం కోరుతూ రాహుకాల అభిషేకాన్ని సాంప్రదాయపద్ధంగా నిర్వహించారు రాహుకాల అభిషేకానికి భక్తుల నుంచి విశేష స్పందన లభించింది ఉదయాన్నే ప్రధాన అర్చకులు వేద పండితుల ఆధ్వర్యంలో అమ్మవారికి విశేష అభిషేకము అలంకరణ గావించారు అనంతరం రాహుకాల సమయంలో రాహుకాల అభిషేకాన్ని నిర్వహించారు పాత కళ్యాణ కట్ట వద్ద భక్తులకు శుక్రవారం ఉచిత అన్న ప్రసాద శిబిరాన్ని ఏర్పాటు చేశారు అన్నదాన కార్యక్రమానికి పలమనేరు కు చెందిన నవీన్ ఉచిత అన్న ప్రసాదానికి కూరగాయలు విరాళంగా అందించారు ఆలయ ఇఓ మరియు ఉప కార్యనిర్వాహణాధికారి ఏకాంబరం అర్చక అధికార సిబ్బంది పాల్గొన్నారు.

## మారెమ్మకు విశేష పూజలు



పుంగనూరు సెప్టెంబర్ 20 మనం న్యూస్ : పుంగనూరు పట్టణంలోని శ్రీ విరూపాక్షి మారెమ్మకు శుక్రవారం విశేష పూజలు నిర్వహించారు ఆలయ అర్చకుడు శ్రీనివాసులు ఆధ్వర్యంలో అమ్మవారికి అభిషేకాలు పూజలు చేశారు మారెమ్మను కుంకుమ పసుపుతో విశేషంగా అలంకరించారు ఆలయ ఆవరణలో మహిళలు దీపాలు వెలిగించారు అర్చకులచే అమ్మవారి పవిత్ర తీర్థ ప్రసాదాలు అందించారు

## శ్రీకాళహస్తిలో అన్న క్యాంటీన్ ప్రారంభించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, బిజెపి నేత కోలా ఆనంద్



శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 20,మనం న్యూస్. శ్రీకాళహస్తి లో 5 రూ.లకే పేదవారి ఆకలి తీర్చే రెండు అన్న క్యాంటీన్లను శుక్రవారం ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ లు ప్రారంభించారు. పట్టణం లోని ఏరియా ఆసుపత్రి సమీపంలో, సూపర్ బజార్ కూడలి లో పేదవారి కోసం అన్న క్యాంటీన్లు ప్రారంభించారు. ఈసందర్బంగా అన్న క్యాంటీన్లలో 5 రూపాయలకే ఉదయం టిఫిన్, రెండు పూటలా భోజనం అందుబాటులో ఉంటాయని సుధీర్ రెడ్డి, కోలా ఆనంద్ తెలిపారు. అన్న' క్యాంటీన్ల నిర్వహణ బాధ్యతను ప్రస్తుతం 'అక్షయపాత్ర'కు అప్పగించారని, ఇస్కాన్ ఆధ్వర్యంలో నడిచే ఆ సంస్థకు చెందిన సెంట్రలైజ్డ్ కిచెన్‌ల నుంచి ఆహారం తయారుచేసి క్యాంటీన్లకు సరఫరా చేస్తారని ప్రభుత్వానికి శ్రమ గానీ, ఖర్చులు గానీ ఉండవని చెప్పారు. ప్రభుత్వం చెబుతున్న దాని ప్రకారం, ఉదయం టిఫిన్‌కు 22 రూపాయలు, ఒక పూట భోజనానికి 34 రూపాయల చొప్పున ఖర్చు అవుతోంది. అంటే మూడు పూటలకు మొత్తం 90 రూపాయలు ఖర్చు కానుంది. ఇందులో వినియోగదారుల నుంచి 15 రూపాయలు మాత్రమే వసూలు చేస్తారు. మిగిలిన 75 రూపాయలు ప్రభుత్వం రాయితీగా ఇవ్వడంతోపాటు దాతలు విరివిగా చందాలు ఇస్తున్నారని తెలిపారు. కార్యక్రమం లో టీడీపీ పట్టణ అధ్యక్షులు విజయకుమార్, కంటా రమేష్, కాసరం రమేష్,ఢిల్లిబాబు మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.

## ఓపెన్ స్కూల్ ప్రవేశాలకు గడువు పొడిగింపు

తిరుపతి ,సెప్టెంబర్ 20: ఓపెన్ స్కూల్ నందు 2024 25 విద్యా సంవత్సరం ప్రవేశము కోసం ఆన్లైన్ లో చేసుకునే దరఖాస్తులకు గడువు ఈనెల 28వ తేదీ వరకు 200 రూపాయల అపరాధ రుసుముతో పొడిగించినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి శేఖర్, ప్రభుత్వ పరీక్షల అసిస్టెంట్ కమిషనర్, మరియు ఓపెన్ స్కూల్ తిరుపతి జిల్లా కో ఆర్డినేటర్ గురు స్వామి రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అడ్మిషన్ ఫీజును 30వ తేదీ వరకు ఏపీ ఆన్లైన్ ద్వారా చెల్లించవచ్చునని చెప్పారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని ఔత్సాహికులు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా సూచించారు. జిల్లాలోని ఓపెన్ స్కూల్ అధ్యయన కేంద్రాల సమన్వయకర్తలు ఈ విషయాన్ని విరివిగా ప్రచారం చేయాలని కోరారు. గత సంవత్సరం కంటే కూడా ఈ సంవత్సరం ఎక్కువ సంఖ్యలో దరఖాస్తు చేసుకునే దానికి చైతన్య పరచాలని తెలియపరిచారు. అదేవిధంగా అధ్యయన కేంద్రాల పరిధిలోని డ్రాపోర్ట్స్ ను కూడా దరఖాస్తు చేసుకునేటట్లు చూడాల్సిన అవసరం ఉందన్నారు.

## ఇరిగినేనికి ఘనంగా నివాళులర్పించిన దారపనేని



కనిగిరి సెప్టెంబర్ 20 మనం న్యూస్: కనిగిరి నియోజకవర్గం కనిగిరి మాజీ శాసనసభ్యులు కీర్తిశేషులు స్వర్గీయ ఇరిగినేని తిరుపతి నాయుడు 86వ జయంతి సందర్భంగా కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ ఇరిగినేని చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. రాజకీయాల్లో మాట తప్పని, మడమతిప్పని మహానేతగా, అనునిత్యం ప్రజలతో, ప్రజల మధ్యనే రాజకీయ ప్రస్థానం కొనసాగించారని, మచ్చలేని రాజకీయ నాయకుడిగా, కనిగిరి ప్రజల గుండెచప్పుడు ఇరిగినేని తిరుపతి నాయుడు అని, ఇరిగినేని సేవలు చిరస్మరణీయమని దారపనిని చంద్రశేఖర్ పేర్కొన్నారు. తూర్పు కోడిగుడ్లపాడు మాజీ ఎంపీటీసీ చెనికల పెదమాల కొండయ్య అండ్ బ్రదర్స్, నూతంగి నారాయణ అండ్ బ్రదర్స్, గుర్రం రామ సుబ్బారావు, చెనికల నాగేశ్వరరావు, మానం మల్లికార్జునరావు పెద్దాయనకు ఘనంగా నివాళులర్పించారు.

## మొక్కల సంరక్షణతోనే మానవ మనుగడ

**కమిషనర్ ఎన్.మౌర్య**



మొక్కలు నాటి వాటిని సంరక్షించడంతోనే మానవ మనుగడ సాధ్యమని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అన్నారు. స్వచ్చతా హీ సేవ-2024 కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నగరంలోని వైకుంఠపురం ఆర్చి రోడ్డు పక్కన ఖాళీ ప్రదేశాల్లో చెత్త కుప్పలను తొలగించి మొక్కలు నాటారు. ఈ సందర్బంగా కమిషనర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కొరకు పచ్చదనాన్ని పెంపొందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. అవకాశం ఉన్న ప్రాంతాల్లో మొక్కలు నాటి పచ్చదనం పెంచాలని అన్నారు. మొక్కలు నాటి వదిలేయకుండా వాటిని సంరక్షిస్తేనే భావితరాలకు మనం మంచి వాతావరణాన్ని అందించిన వారమవుతామని అన్నారు. ఈ సందర్బంగా నగరంలోని పలు ప్రాంతాల్లో నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బంది మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డిసిపి శ్రీనివాసులు రెడ్డి, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంబూరు పంచాయితీలో ఘనంగా ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం




వరదయ్యపాలెం, సెప్టెంబర్ 20, మనం న్యూస్: వరదయ్య పాలెం మండలం లోని అంబూరు పంచాయతీలో %చీ=×% ఆణిముత్యం నందకిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 100రోజుల అయిన సందర్భంగా ప్రభుత్వ పరిపాలన గురించి ప్రజలకు వివరిస్తూ కర పత్రాలను పంపిణీ చేయడం జరిగింది. పెన్షన్ పెంపు, పంచాయతి అభివృధి ఒకే రోజులో రాష్ట్రం మొత్తం గ్రామ సభలను ఏర్పాటు చేసి ప్రణాళికలకు రూపం దాల్చే విదంగా ప్రభుత్వ కృషి చేయడాన్ని వివరిస్తూ గ్రామంలోని తెలుగు యువత , మాజీ మండల అధ్యక్షుడు చలపతి నాయుడు, మాజీ సర్పంచ్, సొసైటి ప్రెసిడెంట్ మునిచంద్రా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం ఒక సంవత్సరం పూర్తయిన సందర్భంగా

# దేశం మొత్తం 500 సెంటర్లలో ప్రధానమంత్రి ప్రత్యక్ష ప్రసారం









**50 సెంటర్లో కార్యక్రమం ప్రత్యక్షంగా నిర్వహణ**

**ప్రధానమంత్రి విశ్వ కర్మ పథకం ఒక వరం..**

**సద్వినియోగం చేసుకోండి: ఆం.ప్ర రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు సత్యకుమార్ యాదవ్**

తిరుపతిటౌన్, సెప్టెంబర్ 20: ప్రధాన మంత్రి విశ్వ కర్మ పథకం కుల వృత్తులు చేసుకునే వారికి ఒక గొప్ప వరం అని సద్వినియోగం చేసుకోవాలని ఆం.ప్ర రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు.

శుక్రవారం స్థానిక కచ్చపి ఆడిటోరియం నందు కేంద్ర ప్రభుత్వం విశ్వకర్మ పథకం ను ప్రారంభమై ఒక సంవత్సరం పూర్తి అయిన నేపథ్యంలో వార్ధా పట్టణం, మహారాష్ట్ర నుండి దేశ ప్రధాని నరేంద్ర మోడీ జీ గారు వర్చువల్ విధానంలో అన్ని రాష్ట్రాలలోని పలు జిల్లాలతో అనుసంధానమై తమ సందేశాన్ని అందించిన నేపథ్యంలో ఎంఎస్ఎంఈ, న్యాక్, నైపుణ్య అభివృద్ధి సంస్థ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు, స్థానిక తిరుపతి ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు, తిరుపతి జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ సంబంధిత అధికారులతో కలిసి హాజరయ్యారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విశ్వ కర్మ పథకం మొదటి వార్షికోత్సవ మనం జరుపుకుంటున్న సందర్భంగా మన అందరికి సందేశం ఇవ్వడానికి ప్రధానమంత్రి స్వయంగా వర్చువల్ గా మహారాష్ట్ర వార్ధా నుండి పాల్గొంటున్నారని ఈ సందర్భంగా విచ్చేసిన చేతివృత్తుల సోదర సోదరీమణులకు అందరికీ ధన్యవాదాలు అని తెలుపుతూ దేవుడు ప్రాణం పోసి మనిషిని సృష్టిస్తే మీరు ఎంతో నైపుణ్యంతో అద్భుతమైన కళాఖండాల్ని తయారు చేసి వాటికి జీవకల ఉట్టిపడేలాగా చేసే సృష్టికర్తలు అని, భగవాన్ విశ్వకర్మ జయంతి సందర్భంగా కార్యక్రమాన్ని ప్రారంభించి ఈ దేశంలో లక్షల మందికి చేతి వృత్తుల మీద ఆధారపడిన వారికి అండగా నిలిచే ప్రయత్నం ఈ దేశ ప్రధాని నరేంద్ర మోడీ గారు చేశారని, గ్రామాల సాధికారికతకి చేతివృత్తుల వాళ్లే ప్రధానం అని అన్నారు. సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణ కోసం మన ఘనమైన వారసత్వ సంపదను పరిరక్షించుకోవడం కోసం వారికి భరోసా ఇచ్చి అండగా నిలబడేలా ఈ కార్యక్రమాన్ని తీసుకొచ్చారని అన్నారు. అద్భుతమైన చెక్కబొమ్మలు, రాతి విగ్రహాలు తయారు చేసే, ఇత్తడి,ఇనుము విగ్రహం తదితరాలు చేసే 18 రకాల చేతి వృత్తులపై లబ్ధిదారులను గుర్తించి వాటిలో నైపుణ్య శిక్షణ ఇచ్చి, ఆర్థికంగా తోడ్పాటు అందించి వారి ఉత్పత్తులకు మార్కెటింగ్ అనుసంధానం చేస్తున్నామని తెలిపారు. స్థానిక తిరుపతి ఎమ్మెల్యే మాట్లాడుతూ మన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీజీ గారి నాయకత్వంలో ఈరోజు విశ్వకర్మలను గుర్తించి వారికి చేతివృత్తులు ప్రోత్సహించడానికి ఈ కార్యక్రమం రూపొందించడం జరిగిందనీ అన్నారు. చేతి వృత్తుల వారికి ఆర్థిక సహాయం కూడా ప్రధానమంత్రి చేతుల మీదుగా రెండు లక్షల రూపాయలు ఐదు శాతం వడ్డీకి ఇవ్వడం చాలా సంతోషకర విషయమని, వడీలకి డబ్బు తీసుకోవడం సంపాదించిన డబ్బులు అంతా వడ్డీలకే కట్టుకోవడం వంటి పరిస్థితులు ఉంటాయని గుర్తించి దాదాపు రెండు లక్షల వరకు తక్కువ వడ్డీకే ఇచ్చి వారి ప్రోత్సహించడం ప్రధానమంత్రి మోడీ ఔన్నత్యం మనం గుర్తు పెట్టుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. విశ్వ కర్మ పథకం కింద చేతి వృత్తులు పనులపై ట్రైనింగ్ సెంటర్ల ద్వారా శిక్షణ ఇచ్చి తద్వారా వారికి ఆర్థిక స్వావలంబన కల్పించడం జరుగుతోందని తెలిపారు. మన జిల్లాలో శ్రీకాళహస్తి నియోజకవర్గంలో కలంకారీ ప్రపంచ స్థాయిలో, దేశ స్థాయిలో రికార్డు అని తెలిపారు. మన రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు పూర్తి చేసిన సందర్భంగా మన ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గౌరవనీయులు నారా చంద్రబాబునాయుడు, అదే విధంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, నారా లోకేష్ గారు ఎంతో అభివృద్ధి, సంక్షేమం రాష్ట్రంలో అమలుకు చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. ఇంకా ఎన్నో మంచి మంచి ఫలితాలు మన ప్రధానమంత్రి గారి సహకారంతో అమరావతి నిర్మాణానికి, పోలవరం ప్రాజెక్టు వంటి బృహత్తర పనులు సాధించుకోవడం జరుగుతోందని తెలిపారు.

ఈ పీఎం విశ్వకర్మ పథకం కింద మన జిల్లాలో 43,287 మంది రిజిస్ట్రేషన్ చేసుకోగా, మూడు విభాగాల్లో వెరిఫికేషన్ పూర్తి అయినటువంటి వారు 12394. మన జిల్లాలో 13 ట్రైనింగ్ సెంటర్లలో పీఎం విశ్వకర్మ 8 జాబ్ రోల్స్ లో ప్రారంభించబడి, 9744 మంది ఇప్పటివరకు శిక్షణ పూర్తి చేసుకున్నారు. ప్రస్తుతం 10 బ్యాచులు శిక్షణ జరుగుతున్నాయి. ఇప్పటివరకు ఈ పథకం ద్వారా డిబిటి పొందిన అమౌంటు రూ. 1,61,49,000, 6998 మందికి టూల్ కిట్ ఇవ్వడం జరిగింది. బ్యాంకురుణ సౌకర్యం అర్హత కలిగినటువంటి వారు 852 వారికి రుణ సదుపాయం అందించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పీఎం విశ్వకర్మ, నైపుణ్యశిక్షణ పొందినటువంటి అభ్యర్థులకి గౌరవ మంత్రివర్యులు సర్టిఫికెట్స్ అందించడం జరిగినది మరియు యూనియన్ బ్యాంకు ఎల్డీఎం ద్వారా , ఈ పీఎం విశ్వకర్మకు సంబంధించి నైపుణ్య శిక్షణ పూర్తయిన తర్వాత 1392 బ్యాంకు అకౌంట్స్ కు రుణ సౌకర్యానికి చర్యలు చేయడం జరిగింది. అలాగే బ్యాంకుల ద్వారా ఆర్థికరుణ సహాయం 9 కోట్ల 34 లక్షలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. దీనికి సంబంధించినటువంటి చెక్కులను గౌరవ మంత్రివర్యులు మరియు ఎమ్మెల్యే చేతులమీదుగా ద్వారా అందచేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో జెసి శుభం బన్సల్,దినేష్ కుమార్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, స్కిల్ డెవలప్మెంట్ మరియు ఏడిజి %చీూజ%,రాంప్రసాద్, డిజిఎం, యూనియన్ బ్యాంక్, ప్రతాపరెడ్డి, జిఎం,డిఐసి ప్రభావతి, పిడి, డిఆర్డిఏ, విశ్వనాథ్ రెడ్డి, ఎల్డిఎం, సతీష్ రెడ్డి, డిప్యూటీ డైరెక్టర్, ఎం ఎస్ డి ఈ, శివ కుమార్, ఎం ఎస్ డి, కిరణ్, డైరెక్టర్, %చీూజ%,ఎన్ శ్యామ్మోహన్, ఆర్ ఎస్ డి ఓ, ఆర్,లోకనాథం, డి ఎస్ డి ఓ ఏపీ ఎస్ఎస్డిసి,సతీష్ చంద్ర ఏడి,%చీూజ%,శివరామిరెడ్డి, కోఆర్డినేటర్,పీఎం విశ్వకర్మ, మరియు ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొనడం జరిగినది.

# సిఐఐ "సీఎఫ్ఓ ఎక్సలెన్స్ అవార్డ్" అందుకున్న శ్రీసిటీ సీఎఫ్ఓ

శ్రీసిటీ, సెప్టెంబర్ 20, 2024: శ్రీసిటీని మరో ప్రతిష్టాత్మక అవార్డు వరించింది. కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సిఐఐ) సంస్థ వారి "సీఎఫ్ఓ ఎక్సలెన్స్ అవార్డ్" శ్రీసిటీ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ (సీఎఫ్ఓ) ఆర్.నాగరాజన్ కు దక్కింది. గురువారం బెంగుళూరులో నిర్వహించిన సదరన్ రీజియన్ సిఐఐ సీఎఫ్ఓ ఎక్సలెన్స్ అవార్డుల మూడవ ఎడిషన్ కార్యక్రమంలో ఈ అవార్డును అందచేశారు. సిఐఐ మాజీ ప్రెసిడెంట్, ఇన్ఫోసిస్ కో-ఫౌండర్, యాక్సిలర్ వెంచర్స్ చైర్మన్ క్రిస్ గోపాలకృష్ణన్, సిఐఐ సిఎఫ్ఓ ఎక్సలెన్స్ అవార్డ్స్ 2023-2024 చైర్మన్, భారత్ వోల్వో గ్రూప్ ప్రెసిడెంట్ %ఆ% మేనేజింగ్ డైరెక్టర్ కమల్ బాలి చేతుల మీదుగా అవార్డును స్వీకరించారు. మౌళిక వసతుల కల్పన రంగంలో ఆర్థిక నిపుణుడుగా తాను చూపిన అసాధారణమైన ప్రతిభ, కృషికి గుర్తింపుగా ఆయనకు ఈ గౌరవం దక్కింది.

సీఎఫ్ఓ కు అభినందనలు తెలిపిన శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, ఈ ప్రతిష్టాత్మిక అవార్డు గెలుచుకోవడం తమకు చాలా గర్వంగా వుందన్నారు. ఆర్థికరంగ నిపుణులను ప్రోత్సహిస్తూ ఏటా అవార్డుల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న సిఐఐ సంస్థను ఈ సందర్భంగా ఆయన అభినందించారు.

కాగా, అత్యంత ప్రభావవంతమైన సంస్థలకు ప్రాతినిధ్యం వహిస్తున్న సీనియర్ ఆర్థిక నిపుణులను గుర్తిస్తూ సిఐఐ సంస్థ ప్రతి సంవత్సరం అవార్డుల కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. వివిధ రంగాలలో పలు కీలక అంశాలలో ప్రతిభ ఆధారంగా ఫైనాన్స్



నిపుణులను ఇది గుర్తిస్తుంది. ఈ పురస్కారంలో భాగంగా ట్రోఫీ మరియు ప్రశంసాపత్రం అందచేశారు.

ప్రస్తుత ప్రతిష్టాత్మక అవార్డుతో పాటు గతంలో పలు అవార్డులను నాగరాజన్ అందుకున్నారు. 2022లో సీఎఫ్ఓ ఇండియా సంస్థ నుండి సీఎఫ్ఓ-100 అవార్డు, 2021లో ఇన్స్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా నుండి 'బెస్ట్ సిఎంఏ సీఎఫ్ఓ' అవార్డు, 2021లో ఆసియా సీఎఫ్ఓ లీడర్‌షిప్ అవార్డులలో 'సీఎఫ్ఓ ఆఫ్ ది ఇయర్' గౌరవాన్ని సొంతం చేసుకున్నారు.

# రోడ్లపై ప్రమాదకర విన్యాసాలు చేస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం

**జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ఆదేశాల మేరకు అలిపిరి సీఐ రామకిషోర్ హెచ్చరిక**

**బైక్ స్టైంట్స్ చేస్తూ, అతివేగంగా నడుపుతూ పట్టుబడ్డ మోటార్ సైకిల్ సీజ్**

**బైక్ రైడర్ పై కేసు నమోదు చేసిన అలిపిరి పోలీసులు**

తిరుపతి,20 సెప్టెంబర్,మనం న్యూస్: తిరుపతి ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ఉత్తర్వులు మేరకు తిరుపతి డి.ఎస్.పి వెంకటనారాయణ పరివేక్షణలో అలిపిరి సీఐ రామ కిషోర్ ఆధ్వర్యంలో తన సిబ్బందితో కలిసి శుక్రవారం తిరుపతి మంచాల వీధికి చెందిన డి. రాఘవేంద్ర రోహిత్ తండ్రి పేరు బి. రమేష్ బాబు అనే వ్యక్తి తన యొక్క యమహా %=%15 మోటార్ సైకిల్ ను తిరుపతి పట్టణములో లైసెన్స్ లేకుండా అతివేగంగా బైక్ తోలుతూ ప్రమాదకరమైన విన్యాసాలు, విచిత్రమైన చేష్టలతో వింత శబ్దాలు చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ శబ్ద కాలుష్యం చేస్తూ పిల్లలకు, పెద్దలకు ప్రాణహని కలిగేల తోలుతూ అలాంటివి వీడియోగ్రఫీ చేసి సోషల్ మీడియా లో పోస్ట్ చేస్తూ ఉన్న అతన్ని పట్టుకొని, అతని వద్ద ఉన్న వాహనాన్ని సీజ్ చేశారు. తదుపరి చర్య నిమిత్తము తిరుపతి ఆర్టీవో కు పంపించడం జరిగినది. తిరుపతి ఆర్టీవో సదరు వాహనానికి మరియు తోలిన వ్యక్తికి పై కేసు నమోదు చేశారు. సదరు రాఘవేంద్ర రోహిత్ తన సోషల్ మీడియా అకౌంట్ లో తనను పోలీస్ వారు పట్టుకున్న ఫోటో ను షేర్




చేస్తూ, తన లాగా ఎవరు ఇలాంటి ప్రమాదకర విన్యాసాలు చేసి, సాధారణ ప్రజలకు అపాయము కలిగించ వద్దని తెలిపి, తాను పలు పర్యాయాలు, అలాంటి విన్యాసాలు చేస్తూ ప్రమాదానికి గురి అయినట్లు తెలిపారు. ఈ విధముగా తిరుపతి పట్టణములో గల గరుడ వారధి ఫ్లై ఓవర్ బ్రిడ్జి పైన, అలిపిరి బైపాస్ రోడ్, కరకంబాడి రోడ్ మరియు ఇతర రోడ్ లలో ఇలాంటి ఆకతాయి చర్యలకు పాల్పడితే కఠిన తీసుకుంటామని పోలీసువారు హెచ్చరించారు.

# ఐదేళ్లలో దేశంలోనే ఏపీ మోడల్ అనేలా ప్రభుత్వ స్కూళ్లను తీర్చి దిద్దుతాం

**ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను మెరుగు పరుస్తాంలి**

**అకనంబట్టు జడ్పీ హైస్కూల్లో మంత్రి నారా లోకేష్ ఆకస్మిక తనిఖీలు**





బంగారుపాళ్యం సెప్టెంబర్ 20. మనం న్యూస్ : పూతలపట్టు నియోజకవర్గం అకనంబట్టు జిల్లా పరిషత్ హైస్కూల్ ను రాష్ట్రవిధ్యా, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా 8,9,10 తరగతి విద్యార్థుల క్లాస్ రూమ్ లను సందర్శించిన మంత్రి లోకేష్ అక్కడి లోటుపాట్లపై విద్యార్థులను ఆరా తీశారు. కొంత మంది విద్యార్థులు ఇంకా తమకు టెక్స్ట్ బుక్స్ అందలేదని చెప్పడంతో తక్షణమే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందేలా చూడాలని అధికారులను మంత్రి ఆదేశించారు. పాఠ్యాంశాలను ఏ లాంగ్వేజ్ లో భోదిస్తున్నారని మంత్రి అడగ్గా.. తెలుగు, ఇంగ్లీషు రెండింటిలో చెబుతున్నారని విద్యార్థులు చెప్పారు. స్కూలులో బెంచీలు లేకపోవడంతో నేలపై కూర్చొని చదువుకోవాల్సి వస్తోందని.. విద్యార్థులు చెప్పగా, త్వరలో ఫర్నీచర్ ఏర్పాటు చేస్తామని మంత్రి తెలిపారు. టాయిలెట్స్ పరిశుభ్రతపై ఆరా తీయగా, గత మూడు నెలలుగా ఇదివరటికంటే మెరుగ్గా ఉన్నాయని విద్యార్థులు సంతృప్తి వ్యక్తం చేశారు.

నేను మీ అన్నలాంటి వాన్ని ఎలాంటి సమస్య ఉన్నా నాకు చెప్పండి అని మంత్రి విద్యార్థులను కోరారు. ఐదేళ్లలో రాష్ట్రంలోని ప్రభుత్వ స్కూళ్లను ఉత్తమంగా తీర్చిదిద్ది, దేశంలో ఏపీ మోడల్ అని చెప్పుకునేలా చేస్తామని అన్నారు. యూరప్ వంటి దేశాల్లో మాతృభాషను ప్రోత్సహిస్తున్నారని, మన రాష్ట్రంలో తెలుగు విద్యార్థులు ఇంగ్లీష్ లో చదువుకోవడానికి కొంత ఇబ్బందిపడుతున్నారని చెప్పారు. అయితే ఉన్నత చదువులకు వెళ్లాక ఇంగ్లీష్ అవసరమని మంత్రి అభిప్రాయపడ్డారు. అన్ని ఆలోచించి ఈ విషయంపై సముచితమైన నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. అనంతరం స్కూల్ ప్రధాన ఉపాధ్యాయురాలు టీచర్లతో మంత్రి లోకేష్ సమావేశం అయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు 70 శాతం మాత్రమే ఉండటానికి కారణమేంటని ప్రశ్నించారు. పాఠశాలలకు రవాణా సౌకర్యం మెరుగుపర్చాల్సి ఉందని టీచర్లు మంత్రికి చెప్పారు. ప్రభుత్వ స్కూళ్లపై ఇప్పుడిప్పుడే తల్లిదండ్రులు ఆసక్తి చూపుతున్నారని వారు పేర్కొన్నారు. నేను ఎవర్నీ తప్పుబట్టడానికి రాలేదు. పారదర్శకమైన విధానాలతో విద్యాప్రమాణాలను మెరుగు పర్చడమే మా లక్ష్యం. గతంలో ఉపాధ్యాయులకు టాయిలెట్స్ బాధ్యత అప్పగించి తీవ్రంగా అవమానించడం బాధాకరం. ఒక్కసారిగా ప్రభుత్వ స్కూళ్లను మార్చడం సాధ్యమయ్యేది కాదు. మౌలికసదుపాయాలను కల్పించి క్రమేణా విద్యా ప్రమాణాలను మెరుగు పరుస్తాం. వెనుకబడిన విద్యార్థులపై టీచర్లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అందరం కలిసికట్టుగా ప్రభుత్వ స్కూళ్లను ఉత్తమంగా తీర్చిదిద్దుదామని అన్నారు. విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాల్సిన గురుతర బాధ్యత టీచర్లపై ఉందని లోకేష్ పేర్కొన్నారు. రాష్ట్రంలో 55% విద్యార్థులు ప్రైవేట్ స్కూళ్లలో చదువుతున్నారని, ప్రభుత్వ స్కూళ్లలో చదువుతున్నది 45% మంది మాత్రమే అని చెప్పారు. గతంలో ప్రభుత్వం అందజేసిన ట్యాబ్ లలో విద్యార్థులు అనవసరమైన కంటెంట్ చూస్తున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయని, ఈ విషయం లో టీచర్లు డేగకన్ను వేసి ఉంచాలని సూచించారు. ఇకపై ట్యాబ్స్ కు బదులుగా ప్రభుత్వ పాఠశాలల్లోనే కంప్యూటర్ ల్యాబ్స్ అభివృద్ధి చేసే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు చెప్పారు. హైస్కూల్లోని కొన్ని తరగతి గదులు పెచ్చులూడుతున్నాయని టీచర్లు చెప్పగా, మరమ్మతులు చేయిస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ప్రభుత్వ స్కూళ్లలో వాతావరణం తెలుసుకోవడానికే ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నానని.. విద్యాశాఖ మంత్రిగా నేర్చుకోవడానికే మీ ముందుకు వచ్చానని చెప్పారు. గతంలో తాను పంచాయతీ రాజ్ మంత్రిగా ఏ నిర్ణయమైనా వెనువెంటనే తీసుకునేవాడినని.. లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్ తో కూడుకున్నందున విద్యాశాఖలో ఆచితూచి నిర్ణయాలు తీసుకోవాల్సి ఉందని మంత్రి లోకేష్ పేర్కొన్నారు. తరగతి గదుల పరిశీలన అనంతరం విద్యార్థులు, టీచర్లతో లోకేష్ ఫోటోలు దిగారు.

### స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో

# మొక్కలు నాటిన కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి

మదనపల్లి సెప్టెంబర్ 20 మనం న్యూస్ : మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకుందామని కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి ప్రజలకు, అధికారులు , నాయకులకు పిలుపునిచ్చారు...

తల్లి పేరుతో ఒక చెట్టు కార్యక్రమం సందర్భంగా స్థానిక కురవంక పంచాయతీలో కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి వారి తల్లి పసుపులేటి చెన్నమ్మ పేరుతో చెట్లు నాటడం జరిగింది.ఈ సందర్భంగా సర్పంచ్ చలపతి మాట్లాడుతూ పర్యావరణ రక్షణ కొరకు చెట్లు నాటడం చాలా ముఖ్యమన్నారు.చెట్లను కాపాడుకోకపోతే పర్యావరణానికి ముప్పు వాటిల్లే ప్రమాదం ఉంది..కావున పర్యావరణాన్ని రక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని గుర్తు చేశారు.పర్యావరణాన్ని మనం రక్షించుకోవడానికి ఎక్కువగా చెట్లు నాటి ఆ చెట్లను కాపాడుకోవాలన్నారు .తిరిగి పర్యావరణం చెట్ల రూపంలో మనకి మంచి గాలి, వాతావరణం ఇస్తూ ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండడానికి ఎంతగానో ఉపయోగపడతాయన్నారు.ఇలాటి మంచి కార్యక్రమాన్ని మొదలుపెట్టిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి ధన్యవాదాలు తెలిపారు. ప్రతి ఒక్కరు కూడా ఎక్కువ శాతం మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో కురవంక పంచాయతీ సెక్రటరీ షబానా, కురవంక బిల్డర్ బోయపాటి మురళినాయుడు , వార్డు మెంబర్ నాగరాజా, సీనియర్ నాయకులు శ్రీనివాసులు, పంచాయతీ, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నరు



# ప్రజాక్షేత్రంలో గెలిచి రండని టిడిపి, జనసేనా, బిజెపి శ్రేణుల సవాల్

**కూటమి ఆందోళనతో మండల మీట్ వాయిదా.**



ప్రజాస్వామ్యానికి తలవంచిన భారీ పోలీసు బలగాలు. బి.కొత్తకోట,సెప్టెంబర్20(మనంన్యూస్): తంబళ్లపల్లె నియోజకవర్గం బి కొత్తకోట మండల కేంద్రం శుక్రవారం గత వైకాపా అవినీతి పాలన పై టిడిపి ,జనసేన,బిజెపి,ప్రజల తిరుగుబాటు తో రణరంగంగా మారింది. శుక్రవారం బి.కొత్తకోట మండల సర్వసభ్య సమావేశం జరగాల్సి ఉంది. ఈ సర్వసభ్య సమావేశాన్ని అడ్డుకోవాలని తంబళ్లపల్లె టిడిపి ఇన్చార్జి దాసరి పల్లి జయచంద్ర రెడ్డి సూచన మేరకు టిడిపి, జనసేన, బిజెపి కూటమి నాయకులు ఉదయం 8 గంటల నుండే ఎంపీడీవో కార్యాలయ గేట్లు మూసి వందలాదిగా నాయకులతోపాటు ప్రజలు సైతం కార్యాలయం ముందు బైటాయించారు. బెదిరింపులు, దౌర్జన్యాలతో గెలిచిన ఎంపీటీసీలు గో బ్యాక్, దమ్ముంటే రాజీనామా చేసి ప్రజా క్షేత్రంలో గెలిచిరండి, చంద్రబాబు నాయుడు నాయకత్వం వర్ధిల్లాలి, కూటమి ప్రభుత్వం వర్ధిల్లాలి, జయచంద్రారెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి నినాదాలతో బి.కొత్తకోట మండల పరిషత్ కార్యాలయ ఆవరణం మారు మ్రోగింది. ఉదయం 11 గంటల ప్రాంతంలో ఎంపీపీ మండల పరిషత్ కార్యాలయానికి వస్తుండగా కూటమి నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ అడ్డుకున్నారు. ఎంపీపీ విధి లేని పరిస్థితుల్లో అక్కడినుండి వెళ్లిపోయారు. కొందరు ఎంపీటీసీలు సమీప ప్రాంతాలలో ఉన్నా ఎంపీడీవో కార్యాలయం వద్ద వందలాదిగా వచ్చిన కూటమి నాయకులు, ప్రజలు చేస్తున్న ఆందోళనకు వెరసి చల్లగా జారుకున్నారు. మండల సర్వసభ్య సమావేశం వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడటానికి స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజారెడ్డి ముందస్తుగా ముగ్గురు సీఐలు, ఎస్సైలు, పోలీసు అదనపు బలగాలతో మోహరించారు. అయితే ప్రజాస్వామ్యబద్ధంగా కూటమి నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని చేస్తున్న ఆందోళన చూసి పోలీసుల సైతం ప్రజాస్వామ్యానికి కట్టుబడి మిన్నకుండిపోవడం విశేషం. మండల అభివృద్ధి అధికారి శంకరయ్య మధ్యాహ్నం 12 గంటల వరకు వేచి ఉండి కోరం లేకపోవడంతో మండల సర్వసభ్య సమావేశం తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు అధికారికంగా ప్రకటించారు. అనంతరం టిడిపి, జనసేన, బిజెపి నాయకులు మాట్లాడుతూ దొడ్డిదారిన గెలిచిన ఎంపీటీసీలు రాజీనామా చేసి తిరిగి ప్రజాక్షేత్రంలో గెలిచి వచ్చేంతవరకు మండల సర్వసభ్య సమావేశం జరగనివ్వమని ముక్తకంఠంతో శాసించారు. నాడు పెద్దిరెడ్డి కుటుంబం అధికారం మదంతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి ఎన్నికలు జరగనివ్వకుండా అప్రాజస్వామికంగా ప్రత్యర్థులను బెదిరించి, దౌర్జన్యాలతో వారి నామినేషన్ పత్రాలను చించివేసి అక్రమంగా వారి అభ్యర్థులను గెలిపించుకున్నారని వారి ఆటలు ఇకపై తంబళ్లపల్లె నియోజకవర్గం లో సాగనివ్వమని హెచ్చరించారు. తంబళ్లపల్లి నియోజకవర్గం లో ఇసుక మాఫియా, మైనింగ్ మాఫియా, మద్యం మాఫియా,పేదల భూముల ఆక్రమణ ప్రత్యర్థి పార్టీల నేతల పై దౌర్జన్యాలు, అరాచకాలు, బెదిరింపులు, అక్రమ కేసులు బనాయించి తంబళ్లపల్లె ను దోపిడీ దొంగల్లా దోచుకున్నారని దుయ్యబట్టారు. నేడు టిడిపి కూటమి ప్రజా ప్రభుత్వంలో వందరోజుల పాలనలోనే ప్రజల మనసులను తాకిందని ఇందుకు నిదర్శనం నేడు బి. కొత్తకోటలో జరిగిన మండల పరిషత్ కార్యాలయ దిగ్బంధ కార్యక్రమానికి భారీ ఎత్తున వచ్చిన ప్రజాదరణ నిలువు టద్దమన్నారు. రాబోయే రోజుల్లో సైతం మా నాయకుడు తంబళ్లపల్లె టిడిపి ఇన్చార్జ్ దాసరిపల్లి జయ చంద్రారెడ్డి, కూటమి నాయకుల ఆధ్వర్యంలో తంబళ్లపల్లి నియోజకవర్గం లోని ఆరు మండలాలలో ఈ పెద్దిరెడ్డి కుటుంబాన్ని అడుగుపెట్టనిచ్చే ప్రసక్తేలేదని తేల్చి చెప్పారు.అనంతరం టిడిపి,బిజెపి,జనసేన్ నాయకులు అందరూ పట్టణం లోనీ జ్యోతి చౌక్ లో కూటమి ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు పూర్తయిన సందర్భంగా టపాకాయలు పేల్చి,కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.అనంతరం చంద్ర బాబు గారి నాయకత్వం లో టిడిపి ఇన్చార్జి జయచంద్ర రెడ్డి ఆధ్వర్యంలో లో అభివృద్ధి పథం లో నడిపించడానికి ఆయన వెంట నడుస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల వ్యాప్తంగా వందల సంఖ్యలో టిడిపి,జనసేనా,బిజెపి నాయకులు పాల్గొన్నారు

# ఎయిడ్స్ వ్యాధిని నిర్మూలిద్దాం - కోర్ సంస్థ ప్రతినిధి తులసి

**సంస్థ సేవలు బెషుగ్గా ఉన్నాయంటూ పలువురు కితాబు**



చిన్నగొట్టిగల్లు సెప్టెంబర్ 20 మనం న్యూస్: సమాజంలో ప్రతి ఒక్కరూ చైతన్యవంతులై ఎయిడ్స్ వ్యాధి నిర్మూలనకు కృషి చేయాలని కోర్ సంస్థ ప్రతినిధి తులసి కోరారు . శుక్రవారం ఎర్ర వారిపాలెం మండలం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ,కోర్ సంస్థ ఆధ్వర్యంలో మీకు తెలుసా కార్యక్రమంలో భాగంగా, హెచ్ఐవి పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కోర్ సంస్థ ప్రతినిధి తులసి మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన లేకపోవడంతో ఎంతోమంది యువతి యువకులు వ్యాధి భారిన పడి తమ జీవితాలను అర్ధాంతరంగా పోగొట్టుకుంటున్నారని ఆమె తన ఆవేదనను వ్యక్తం చేశారు. సమాజంలో చాప కింద నీరులా వ్యాపిస్తున్న ఎయిడ్స్ వ్యాధిని కనుగొనుటకు అవగాహనతో ప్రతి ఒక్కరూ హెచ్ ఐ వి నిర్ధారణ పరీక్షలను చేయించుకోవాలన్నారు. హెచ్ఐవి ఉన్నవారికి ప్రభుత్వం మెరుగైన వైద్య సదుపాయాలను కల్పిస్తున్నదన్నారు. ఈ నిశ్శబ్ద విప్లవాన్ని చేదించేలా ప్రతి ఒక్కరూ అసురక్షితమైన లైంగిక విధానాలను విడనాడాలని పేర్కొన్నారు. తప్పనిసరి పరిస్థితులలో తప్పకుండా కండోమ్లను వాడాలని కోరారు. ప్రాజెక్ట్ మేనేజర్ సుమలత మాట్లాడుతూ సుఖవ్యాధులు పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు . ఎయిడ్స్ వచ్చినవారు తప్పనిసరిగా సిడి ఫోర్ కౌంట్ ను చూసుకొని,వ్యాధి తీవ్రతను తగ్గించుకొనేలా ముందులు వాడాలన్నారు. ఎయిడ్స్ రహిత సమాజ స్థాపన కోసం ప్రతి ఒక్కరం కృషి చేద్దామని ఆమె పిలుపునిచ్చారు.సమాజ హితం కోరే విధంగా కోర్ సంస్థ ప్రజలకు అందిస్తున్న సేవలు భేషుగ్గా ఉన్నాయని పలువురు కితాబు నివ్వడం విశేషం. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు విజయలక్ష్మి ఎంపిఈహెచ్ ఓ నరసింహ ప్రసాద్, ఏంఎల్ పి హెచ్చు,ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి వందరోజుల పాలనపై సంబరాలు

**ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం**

**వందరోజుల పాలన అత్యద్భుతం**

**ప్రజల్లో అభద్రతాభావం తొలగింది**

**ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్**





కుప్పం సెప్టెంబర్ 20 మనం న్యూస్: కుప్పం మున్సిపాలిటీ కి సంబంధించిముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రజా ప్రభుత్వ పాలన ఎంతో అభివృద్ధి దిశగా ఎన్నో అడుగులు వేసింది. వందరోజుల పాలన అత్యద్భుతమని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు శుక్రవారం నుంచి వారం రోజులపాటు కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమం, అభివృద్ధిపై ప్రజలకు వివరించడం, రాబోయే రోజుల్లో చేపట్టబోయే కార్యక్రమాలపై ప్రజలకు వివరించడం జరుగుతుందని స్పష్టం చేసారు. శుక్రవారం 12 వార్డు లో 'ఇది మంచి ప్రభుత్వం' పేరుతో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ, ఐదేళ్లు రాజకీయ అక్కసు ప్రదర్శించి రాక్షసానందం పొందిన నిరంకుశత్వం బద్దలై ప్రజల ఆకాంక్షల నుంచి ఉదయించిన కూటమి ప్రభుత్వానికి వంద రోజులు పూర్తయిందన్నారు. ప్రజల ఆకాంక్షలకు పట్టం కదుతూ.. అభివృద్ధే కంకణంగా... ఇచ్చిన హామీలను ఒక్కోటిగా నిజం చేస్తూ.. వైసీపీ అరాచకత్వంతో కుంటుపడ్డ నియోజకవర్గానికి మళ్లీ జవసత్వాలు కల్పిస్తూ కూటమి ప్రభుత్వం రూపురేఖలను మార్చే దిశగా ఈ వందరోజుల్లో వడివడిగా ఎన్నో అడుగులు వేసుకుంటూ కదులుతోంది. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా ముందుకు సాగుతోందన్నారు. ఏరోజుకొస్తాయో తెలియని ఉద్యోగుల, పెన్షన్‌దారుల జీతాలు ఠంచనుగా ఒకటినే జమ చేస్తున్నామన్నారు. అరకొర పింఛన్ స్థానంలో పెంచిన పెన్షన్ నేరుగా లబ్ధిదారుల ఇంటికే అందజేత కార్యక్రమం, అన్న క్యాంటీన్లకు అయిదేళ్ల గ్రహణం వీడి పేదోడి ఆకలి తీర్చుతూ కళకళలాడుతున్నాయన్నారు. ఖాళీ ఖజానా నుంచి మళ్లీ ఆర్థిక పరిపుష్టి దిశగా పంచాయతీలు పయనం ఈ వందరోజుల్లో పంచాయతీలకు కోట్ల రూపాయల ఆర్థిక సంఘం నిధులు జమ చేయడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో సూపర్‌సిక్స్ పథకాలు ప్రక టించింది. అందులో ఒక్కో హామీని వడివడిగా అమలుచేస్తోందన్నారు. ఇప్పటికే పింఛన్ల పెంపు అమలు చేసింది. దీపావళి నుంచి ఉచిత గ్యాస్ సిలెండర్ అందివ్వబోతోంది. ఇంటింటికి కుళాయిపైనా సమీక్షించింది. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపైనా ఇప్పటికే అధ్యయనం దాదాపు పూర్తిచేసిందని తెలిపారు. శుక్రవారం నుంచి ఆరు రోజులపాటు 'ఇది మంచి ప్రభుత్వం' పేరిట నాయకులు ఇంటింటి ప్రచారానికి శ్రీకారం చుట్టామన్నారు. కేంద్రం, రాష్ట్రం చేసిన పనుల వల్ల ప్రజలకు ఎలాంటి మేలు జరుగుతోందనే విషయాన్ని చెప్పడంతోపాటు భవిష్యత్తులో చేయబోయే కూటమి ప్రభుత్వ కార్యక్రమాల గురించి వివరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, బీజేపీ నాయకరాలు, ఎంపీ పురందేశ్వరి ఇప్పటికే పిలుపునివ్వడంతో అన్నిచోట్లా ఈ ప్రచార కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలు, చేయబోయే అభివృద్ధి కార్యక్రమాలను క్షేత్ర స్థాయిలో ప్రజల్లోకి వెళ్లేవిధంగా ఈ కార్యక్రమం సాగేందుకు ఎక్కడికక్కడ ఏర్పాట్లు చేసుకుంటున్నామన్నారు.ఆర్థిక సంక్షోభంలోనూ లబ్ధిదారులకు సంక్షేమం 100 రోజుల్లోనే హామీలను అమలు చేస్తున్నాం దేశంలోనే తిరుగులేని విధంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను అందించిన ఘనత కూటమి ప్రభుత్వానిది రాబోయే దీపావళి నుంచి ఉచిత సిలిండర్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టనున్నారూ రాష్ట్రం ఎంత ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ వస్తుందని అందుకు ఈ వంద రోజుల్లో అమలు చేసిన కార్యక్రమాలే నిదర్శనమని పేర్కొన్నారు. సంక్షోభంలోనూ సంక్షేమం అందించి, అభివృద్ధికి రెక్కలు తొడిగి, మొదటి 100 రోజుల్లోనే 'ఇది మంచి ప్రభుత్వం!" అని ప్రజల చేత అనిపించుకుంటోంది కూటమి ప్రభుత్వం అన్నారు. పింఛన్లు ఒకేసారి రూ.1000 పెంచి రూ.4 వేలు ఇవ్వడం ఒకటైతే, మొదటి నెల ఒక్కొక్కరికీ రూ.7000లు చొప్పున ఒకేరోజు 65.18 లక్షల మందికి ఇంటింటికీ వెళ్లి రూ.4,408 కోట్లు పంపిణీ చేయడం దేశంలోనే ఒక తిరుగులేని సంక్షేమ చరిత్ర అని ఆయన పేర్కొన్నారు. రూ.1674.47 కోట్ల ధాన్యం కొనుగోలు బకాయిలను చెల్లించి అన్నదాతను ఆదుకున్నారు. స్థానిక సంస్థలకు నిధులను అందించి పంచాయతీలకు ప్రాణం పోశామన్నారు. ఉద్యోగస్తులకు ఒకటవ తేదీన జీతాలు అందిస్తున్నామన్నారు. పేదల కోసం రాష్ట్ర వ్యాప్తంగా కేవలం 5 రూపాయలతోనే ఆకలి తీర్చే 175 అన్న క్యాంటీన్లను పునః ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఏర్పడి గడిచిన వంద రోజుల్లో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు నెరవేర్చిన కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకు వెళుతున్నామన్నారు. నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు సుపరిపాలన అందించాలని దిశగా పనిచేస్తున్నాయన్నారు. అమరావతి రాజధాని, పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్ర సహకారం చేస్తుందని ఆ దిశగా ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఆలోచన చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఇటీవల విజయవాడ నగరం వరదలలో ఆర్థిక నష్టాన్ని ఆపలేకపోయినా ప్రాణ నష్టం లేకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 10 రోజుల పాటు బస్సులో ఉండి, నిద్రాహారాలు మాని, ప్రజలను ఓ తండ్రిలా కాపాడారని ఆయన పేర్కొన్నారు. రాబోయే దివాళి నాటికి ఇచ్చిన హామీలు మరొక పథకం అయిన ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ పథకాన్ని అమలు చేయనున్నామన్నారు. గత ప్రభుత్వం అన్యాయంగా అర్హులైన వారికి కూడా పెన్షన్ ఇవ్వలేదని, అటువంటి వారిని గుర్తించే వారి అర్హత మేరకు పెన్షన్లు అందించే కార్యక్రమాలు చేపడతామన్నారు. అదేవిధంగా 50 సంవత్సరాలు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలకు వారి అర్హత మేరకు పెన్షన్ అందించడం జరుగుతుందన్నారు. ప్రజా ప్రయోజనాలు కోరుతూ ప్రభుత్వం అందించే పథకాలు ప్రజలకు తెలియజేసే విధంగా ఆరు రోజులు పాటు నగరంలో కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. సాక్షాత్తు కలియుగ దైవమైన శ్రీ వెంకటేశ్వర స్వామి ప్రసాదం తయారీలో వాడే నెయ్యి కూడా జంతువులు నుంచి తీసిన కొవ్వు ను ఆవు నెయ్యిగా సృష్టించి గత ప్రభుత్వం కల్తీ నెయ్యి సప్లై చేయటం అనేది క్షమించరాని నేరమని, ఇందుకు దేవుడే వారికి శిక్షను విధించడం వలన 11 సీట్లకే పరిమితమయ్యారని పేర్కొన్నారు. ఈ 100 రోజుల్లో ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను ప్రజలు ప్రజల్లోకి తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. ప్రజలకు నిద్ర లేకుండా చేసిన "ల్యాండ్ టైటిలింగ్యాక్ట్"ను రద్దు చేసి ప్రజల ఆస్తులకు భద్రతను కల్పిస్తామన్నారు. నిరుద్యోగ యువతకు అండగా నిలబడుతూ మెగా డీఎస్సీతో 16,437 ఉపాధ్యాయ పోస్టుల భర్తీని త్వరలో ప్రభుత్వం చేపడుతుందన్నారు. ప్రజల ఆకాంక్షలకు, అవసరాలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని ఆ దిశగా సీఎం చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పనిచేస్తున్నారని . అదేవిధంగా కాలుష్య రహిత తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. ప్రభుత్వం అందించే పథకాల్లో ప్రయోజనాలను లబ్ధిదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రోగ నిరోధక శక్తి పెంపుకు ఆరోగ్యకరమైన ఆహారం అవసరం పోషక మాసోత్సవ కార్యక్రమంలో సిడిపిఓ దేవ కుమారి.



సత్యవేడు, సెప్టెంబర్ 20, మనం న్యూస్,ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుందని తిరుపతి జిల్లా సత్యవేడు స్త్రీశిశు సంక్షేమ అధికారిని దేవకుమారి చెప్పారు. శుక్రవారం సత్యవేడు పట్టణంలోని దలవాయి అగ్రహారం అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడీ కార్యకర్త అనురాధ ఆధ్వర్యంలో పోషక ఆహార మాసోత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఐసిడిఎస్ అధికారిని దేవకుమారి మాట్లాడుతూ ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం వల్ల ఎముకలు బలోపేతం అవుతుందన్నారు.ప్రధానంగా ప్రోటీన్లు,కార్బోహైడ్రేట్లు, కొవ్వులు,విటమిన్స్ వంటి సూక్ష్మ పోషకాలు సమతుల్య ఆహారంలో భాగమే అన్నారు.ఓట్స్,బ్రౌన్ రైస్,గింజలు,విత్తనాలు వంటి ఫైబర్ ఎక్కువగా ఉన్న ఆహారాలను గర్భవతులు,బాలింతలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.అయితే మైదా,నూడుల్స్ వంటి ఆహార పదార్థాలకు ప్రతి ఒక్కరు దూరంగా ఉండాలన్నారు.మినరల్స్ అధికంగా ఉన్న చేపలు, తృణధాన్యాలను తీసుకోవాలని ఆమె కోరారు. తదనంతరం పోషక ఆహారానికి సంబంధించి పండ్లు, ఆకుకూర,చిరుధాన్యాలను ప్రదర్శనలో ఉంచారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం నాగేంద్ర, అంగన్వాడీ కార్యకర్తలు కాంతమ్మ,భాగ్యలక్ష్మి,ఏఎన్ఎం లతాదేవి, ఎంఎల్ హెచ్పి సుమ,ఆశ వర్కర్లు విద్య,జయశీల, పలువురు గర్భవతులు,బాలింతలు,పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి మండలంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం




శాంతిపురం మండలం సెప్టెంబర్ 20 మనం న్యూస్: మండల పరిధిలోని 23 గ్రామ పంచాయతీలలో నేటి నుండి ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించ నున్నట్టు ఎంపీడీవో కుమార్ తెలిపారు. నేటి నుండి 26 సెప్టెంబర్ 2024 వ వరకు వివిధ పంచాయతీలలో పంచాయతీ భవనంలో సమావేశాలు నిర్వహించనున్నట్టు, ఈ కార్యక్రమానికి పలువురు అధికారులను పర్యవేక్షణ అధికారులుగా నియమించి ఇప్పటివరకు ప్రభుత్వం చేసిన కార్యక్రమాల గురించి తెలియజేస్తూ రానున్న రోజుల్లో చేపట్టనున్న కార్య చరణ గురించి ప్రజలకు ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం ద్వారా తెలియజేయునట్టు ఎంపీడీవో కుమార్ తెలిపారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు శుక్రవారం నుంచి వారం రోజులపాటు కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమం, అభివృద్ధిపై ప్రజలకు వివరించడం, రాబోయే రోజుల్లో చేపట్టబోయే కార్యక్రమాలపై ప్రజలకు వివరించడం జరుగుతుందని స్పష్టం చేసారు.

## నేటి నుండే ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం.

**ఎమ్మెల్యే షాజహాన్ బాషా**



మదనపల్లి సెప్టెంబర్ 20,మనం న్యూస్ మదనపల్లి శాసనసభ్యులు ఏం షాజహాన్ బాషా నిర్వహించిన పత్రిక సమావేశంలో తెలుగుదేశం పార్టీ వందరోజుల పాలన గురించి మాట్లాడటం జరిగింది.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటయి వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహిస్తున్న ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మదనపల్లి నియోజకవర్గంలో ఎమ్మెల్యే షాజహాన్ భాషా అధ్యక్షతన 21వ తేదీ నుండి 26వ తేదీ వరకు ప్రజా వేదిక కార్యక్రమాలతో పాటు సమావేశాలు నిర్వహిస్తారు... శనివారం మదనపల్లి పట్టణం దేవలం వీధి పరిధిలోని మాలిక్ ఫంక్షన్ హాల్ లో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే షాజహాన్ భాష 23 వ తేదీ సోమవారం పోతబోలుసచివాలయం, 24వ తేదీ నిమ్మనపల్లి మండలం రెడ్డివారిపల్లి సచివాలయం, 25వ తేదీ రామసముద్రం మండలం ఆర్ నడింపల్లి సచివాలయం, 26వ తేదీ మదనపల్లి గ్రామీణ మండలం సిటిఎం2 సచివాలయ పరిధిలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు...

## మదనపల్లెలో రైతు బజారును తనిఖీ చేసిన జెసి



మదనపల్లి సెప్టెంబర్ 20,మనం న్యూస్.: మదనపల్లె వారపు సంత దగ్గర ఉన్న రైతు బజార్ ను జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ శుక్రవారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. త్వరలో రైతు బజారులో ఏర్పాటు చేయనున్న రైతు వ్యాపారస్తుల స్టాల్స్ ఎలా ఏర్పాటు చేయాలి, సౌకర్యాలు తదితరాలపై మున్సిపల్ కమిషనర్ ప్రమీలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మండలం లో పర్యటించిన జేసీ పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. జేసీ వెంట తహసిల్దార్ ఖాజాబి, తదితరులు ఉన్నారు

## గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలి: వెంకటాద్రి యాదవ్



రేణిగుంట సెప్టెంబర్ 20,2024: తిరుపతి జిల్లాకు విచ్చేసిన గౌరవ మంత్రివర్యులు యాదవ సత్య కుమార్ యాదవ్ ను మర్యాదపూర్వకంగా కలిసి గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలని వినతి పత్రం అందజేసిన వెంకటాద్రి యాదవ్ అడిగిన వెంటనే స్పందించి తమకు అపాయింట్మెంట్ ని కలిగించిన మంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు


## వరదయ్య పాలెం మండలం లోని ఇందిరానగర్ పంచాయితీలో ఘనంగా ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం





వరదయ్యపాలెం, సెప్టెంబర్ 20, మనం న్యూస్, ఇందిరా నగర్ పంచాయతి సీనియర్ టీడీపీ నాయకుడు సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో కూటమి నాయకులతో కలిసి ఇంటి ఇంటికి తిరిగి కర పత్రాలను పంపిణీ చేస్తూ ప్రజలకు కూటమి ప్రభుత్వం మొదటి 100 రోజుల్లోనే ఇది మంచి ప్రభుత్వం అని ప్రజల చేత అనిపించుకుంది. అని వివరిస్తూ అవ్వాతాతలకు పింఛన్ 4వేల రూపాయలు దివ్యాంగులకు 6వేల రూపాయలు ఇస్తున్నారు లక్షల మంది పేదల ఆకలి తీరుస్తున్న అన్న క్యాంటీన్ నిరుద్యోగ యువత భవిష్యత్తుపై మొదటి సంతకం మెగా డీఎస్సీల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుతో ప్రజల ఆస్తుల భద్రతకు భరోసా. త్వరలోనే మహిళలకు మూడు గ్యాస్ సిలిండర్ల పంపిణీ అలాగే ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించే దిశగా కసరత్తులు చేస్తున్న కూటమి ప్రభుత్వం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ గారి కృషి వారు చేస్తున్న అభివృద్ధి ప్రణాళిక కార్యక్రమాలు వివరిస్తూ తిరిగిన నాయకులు మరియు కార్యకర్తలు.

## తల్లి పేరుతో ఒక మొక్క నాటుదాం- తెలుగు మహిళ నియోజకవర్గ అధ్యక్షురాలు సావిత్రి



పాకాల, సెప్టెంబర్ 20,మనం న్యూస్:చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం కావలి వారి పల్లెలో శుక్రవారం తల్లి పేరుతో ఒక మొక్క నాటుదాం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు సావిత్రి ప్రభాకర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ తల్లి అంటే ఎంతో ప్రేమ ఉంటుందని,తల్లి జ్ఞాపకార్థం ఒక మొక్క నాటి సంరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కావలి వారి పల్లి సర్పంచ్ చంగల్ రాయులు. వార్డ్ మెంబర్ వేణుగోపాల్ పంచాయతీ సెక్రటరీ బేబీ రాణి. గుణశేఖర్, రాము,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

## మద్యం దుకాణాల టెండర్లో ఎస్సీ ఎస్టీలకు రిజర్వేషన్లు కల్పించాలి: తలారి రాజేంద్ర



నూతనంగా ఏర్పాటు చేయబోయే మద్యం దుకాణా ల టెండర్లలో రిజర్వేషన్లు కల్పించాలని .. వైయస్సార్సీపి ఎస్సీ సెల్ విభాగం అధ్యక్షులు తలారి రాజేంద్ర డిమాండ్ చేశారు. శుక్రవారం ప్రెస్ క్లబ్ లో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో మద్యం దుకాణ టెండర్ విషయంలో రిజర్వేషన్లు ద్వారా ఎస్సీ ఎస్టీలకు 10 శాతం గీత కార్మికులకు ఐదు శాతం కల్పించారని కొనియాడారు. అదే తరహాలో ఆంధ్రలో కూడా ఇవ్వాలని కోరారు. మద్యం దుకాణ విషయంలో తాము కోరిన న్యాయమైన డిమాండ్ ను నెరవేర్చని పక్షంలో ... పెద్ద ఎత్తున ఉద్యమం చేపడుతామన్నారు.

## సీఎం చంద్రబాబు వందరోజుల పాలనకు అభినందనం

**టిడిపి బీసీ నేతల ఆశాభావం**



దాదాపు అర్థ శతాబ్ద కాలంగా తలపండిన నేతగా .. రాష్ట్ర ప్రయోజనాలే ధ్యేయంగా.. పరితపించే .. ఏపీ సీఎం చంద్రబాబు కూటమి పాలన లో... ముఖ్యమంత్రి గా 100 రోజులు పూర్తి చేసుకున్నారని.. టిడిపి బీసీ సెల్ నాయకులు రుద్ర కోటి సదాశివం తెలియజేశారు. ప్రెస్ క్లబ్లో శుక్రవారం మీడియా ముందు విశ్వనాథ్ , అశోక్ , సత్యవతి , రాములు , ఆముదాల తులసి రామ్ , తంజావూరు రామయ్యలతో కలిసి సదాశివ%శీ% మాట్లాడుతూ.. టిడిపి అంటేనే బీసీల పార్టీ అన్నారు. గత ఐదు ఏళ్ళు

బీసీలు నరకాన్ని అనుభవించారన్నారు. బిసి కార్పొరేషన్ ఏర్పాటు చేసి బీసీలకు ఒక్క రూపాయి ఇచ్చిన పాపాన వైసీపీ పోలేదని దుయ్యబట్టారు. కూటమిపాలనలతో బీసీలకు ఇక స్వర్ణ యుగమే అన్నారు. బీసీలకు ఎన్టీఆర్ ఉన్నత విద్య. , విదేశీ విద్య తోపాటు ఎన్నో సంక్షేమ పథకాలు (ఎన్డీఏ) కూటమి పాలనతో నెరవేరుస్తారని కొనియాడారు.

## ఇది మంచి ప్రభుత్వం పోస్టల్ విడుదలచేసిన మంత్రి ఎంపీ ఎమ్మెల్యేలు నాయకులు




బంగారుపాళ్యం సెప్టెంబర్ 20 మనం న్యూస్ : రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నర లోకేష్ బాబు చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండలంలోని ఎన్ కోటూరుశుక్రవారం. వద్ద ఇది మంచి ప్రభుత్వం పోస్టులను విడుదల చేసి రాష్ట్ర మానవ వనరుల ఐటి. ఎలక్ట్రానిక్. కమ్యూనికేషన్ శాఖ మంత్రి నర లోకేష్. ఎంపీ దగ్గుమల్ల ప్రసాద్ రావు పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్. జిల్లా కలెక్టర్ సుమంత్ కుమార్. జెసి విద్యా దరి. పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి. నగిరి ఎమ్మెల్యే. భాను ప్రకాష్. చంద్రగిరి ఎమ్మెల్యే నాని. పీలేరు. కిషోర్ కుమార్ రెడ్డి. తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు %అజా%. జయప్రకాష్. ధరణి. విక్రమ్. పారిశ్రామిక వేత బెంగళూరు చెందిన ఈశ్వర్ నాయుడు. జనార్ధన్ గౌడ్. మండల ఉపాధ్యక్షులు వై సర్పంచి లోకనాథ నాయుడు. మాది సింగల్ వింటూ అధ్యక్షులు హేమచంద్ర నాయుడు. కమలాద్ రెడ్డి. కొండేటూరు శివ. సర్పంచ్ల సంఘం అధ్యక్షులు కోకా ప్రకాష్ నాయుడు. మురళి. పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు వారి ఆధ్వర్యంలో మంచి ప్రభుత్వం క్యాలెండర్ను ప్రారంభించారు.. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారుద

## రుయా హాస్పిటల్లో డ్రై డే ఫ్రైడే కార్యక్రమం



తిరుపతి సెప్టెంబర్ 20 మనం న్యూస్:రుయా హాస్పిటల్ నందు శుక్రవారం డ్రై"డే ఫ్రైడే, కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని రుయా హాస్పిటల్ హెల్త్ సూపర్వైజర్ కే.ఆర్. ప్రకాష్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి శుక్రవారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని వివరించారు. హాస్పిటల్ నందు మురికి కాలువలను శుభ్రం చేయడంతో పాటు దోమల నివారణకు పిచికారి కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతున్నదని తెలియజేశారు. రోగులు దోమల నివారణకు గురికాకుండా ఉండేందుకు పీచుకారి కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతున్నదని తెలిపారు. ఆసుపత్రిలో రోగులు కూడా చెత్తను ఎక్కడపడితే అక్కడ ఆసుపత్రి ఆవరణంలో వేయరాదని సూచించారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయడం వల్ల దోమలు ఈగలు వాలుతాయన్నారు. ఆసుపత్రి పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రంగా ఉండేందుకు అందరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పేస్ట్ కంట్రోల్ సిబ్బంది, ఏ. వన్ .సర్వీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## టేబుల్ టెన్నిస్ రాష్ట్రస్థాయి పోటీలకు శ్రీ కాళహస్తి విద్యార్థులు ఎంపిక



శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 20,మనం న్యూస్. రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ అండర్ 19 పోటీలకు శ్రీకాళహస్తి నుంచి ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎనిమిది మంది ఎంపిక అయ్యారు. ఎంపిక అయిన క్రీడాకారులు విజయవాడ కు శుక్రవారం బయలుదేరారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు రాజేశ్వరి మాట్లాడుతూ కృష్ణాజిల్లా విజయవాడ లో నిర్వహించనున్న పోటీలకు తమ పాఠశాల నుంచి 8మంది విద్యార్థులను పిడి శ్రీనివాసులు తీసుకు వెళుతున్నట్లు తెలిపారు.

## ఎమ్మెల్యే ఉగ్ర ఆదేశాలతో శరవేగంతో ప్రారంభమైన కాలువ మరమ్మత్తు పనులు



కనిగిరి సెప్టెంబర్ 20 మనం న్యూస్: కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణం సీఎస్ పురం రోడ్డు లోని శ్రీ శ్రీ హజరత్ మహబూబ్ సుభాని దర్గా వద్ద అధ్వాన్న స్థితిలో ఉన్న కాలువ నిర్మాణం పనులు ఎమ్మెల్యే ఉగ్ర ఆదేశాలతో ప్రారంభమైనవి. కాలువ అద్వాన్న స్థితిలో ఉన్నదని టిడిపి శ్రేణులు ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా ఆగమేఘాల మీద పామూరు పంచాయతీ కార్యదర్శి బ్రహ్మ రెడ్డికి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి కాలువ మరమ్మత్తు పనులు తక్షణమే ప్రారంభించాలని ఆదేశాలు జారీ చేశారు. శుక్రవారం టిడిపి శ్రేణులు ఫోర్ మెన్ కమిటీ సభ్యులు షేక్ గౌస్ బాషా, పంచాయితీ మాజీ వార్డు సభ్యులు షేక్ సింగనపల్లి హాజీ మస్తాన్, సయ్యద్ అమీర్ బాబు, ప్రకాశం జిల్లా ముస్లిం మైనారిటీ చైర్మన్ షేక్ హాజీ గౌస్ , షేక్ చిన్న హాజీ మలన్ (అష్రఫ్ రైస్ ట్రేడర్స్ )బూత్ ఇన్చార్జులు షేక్ ఫత్తు మస్తాన్, మొబీనా మౌలాలి, ఆర్ ఆర్ రఫీ, మాచర్ల రహిమాన్ కాలువ మరమ్మతు పనులను పర్యవేక్షించారు.

# హిందువుల మనోభావాలపై దెబ్బతీసిన వారిపై చర్యలేవి...?

**తిరుమల లడ్డు ప్రసాదం పై వ్యాఖ్యలు చేసిన బిసివై అధినేత రామచంద్ర యాదవ్**

**పుంగనూరులో జరిగిన అరాచకాలపై ఎఫ్ ఐ ఆర్ వేయరా ప్రభుత్వాన్ని ప్రశ్నించిన యాదవ్**



పుంగనూరు సెప్టెంబర్ 20 మనం న్యూస్: ప్రపంచ ధార్మిక వ్యవస్థ టిటిడిలో జరుగుతున్న అవినీతి హిందువుల మనోభావాలు దెబ్బ తినే విధంగా చేస్తున్న అరాచకాలపై చర్యలు ఎక్కడని బీసీవై పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు రామచంద్ర యాదవ్ ప్రశ్నించారు శుక్రవారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తిరుమల లడ్డు ప్రసాదం పై తీవ్ర వ్యాఖ్యలు చేశారు పుంగనూరులో గతంలో జరిగిన అరాచకాలపై ఒక్క ఎఫ్ ఐ ఆర్ సైతం ఫైల్ కాలేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు ప్రపంచవ్యాప్తంగా ఉన్న భక్తుల కొంగు బంగారం కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి ఆలయంలో అవినీతి అరాచకాలు నిధుల దుర్వినియోగం ఒంటి అరాచకాలు మనం చూస్తున్నామన్నారు ఏ ప్రభుత్వాలు మారిన పార్టీలు వచ్చిన తిరుమల తిరుపతి దేవస్థానాన్ని వ్యాపార సంస్థగా మార్చుకునే సంస్కృతి కొనసాగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు తిరుమలలో ఆగమ శాస్త్రానికి వ్యతిరేకంగా ఎన్నో కట్టడాలు జరుగుతున్న దృశ్యాలను చూస్తున్నామన్నారు 2019లో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన తర్వాత తిరుమలలో ఎన్నడూ లేని విధంగా అవినీతి స్వామివారి భక్తుల మనోభావాలు దెబ్బతీసే కార్యక్రమాలు చేపట్టారని గుర్తు చేశారు తిరుమలకు భక్తులు రాకుండా అడ్డుకునే కార్యక్రమాలు సైతం గత ప్రభుత్వం చేసిందని ఆరోపించారు స్వామివారికి సంబంధించిన ఆస్తులు సైతం వైకాపా నాయకులు కార్యకర్తలకు అప్పగించిన ఘనత వైసీపీ ప్రభుత్వానికి దక్కిందన్నారు శ్రీవాణి ట్రస్టు పేరుతో వేల కోట్ల రూపాయలు పక్కదారి పట్టిన విషయం భక్తులందరికీ తెలిసిందే అన్నారు విశాఖ శారదా పీఠం లాంటి పీఠాలకు తిరుమలలో ఆగమ శాస్త్రానికి వ్యతిరేకంగా అక్రమ కట్టడాలు కట్టుకోవడానికి స్వామివారికి భక్తులు ఇచ్చే కానుకల్లో సైతం చేతివాటం ప్రదర్శించారన్నారు దీనంతటికీ అర్హత లేని అవినీతిపరుడైన ధర్మారెడ్డిని నియమించి అతని ఆధ్వర్యంలో ఐదేళ్లలో అవినీతి అక్రమాలు జరిగాయ అనేది జగమెరిగిన సత్యం అన్నారు వీటన్నింటినీ మించి చరిత్రలో సరిదిద్దుకోలేని తప్పులను చేశారన్నారు స్వామివారి ఆలయంలో భక్తులు ఆశించే అత్యంత ప్రీతిపాత్రమైన లడ్డు ప్రసాదంలో గత అందించేవారున్నారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి రోశయ్య నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిల హయాంలో కర్ణాటక రాష్ట్రం నడుపుతున్న నందిని నెయ్యిని లడ్డు ప్రసాదంలో ఉపయోగించే వారన్నారు ఆ సమయంలో ఎటువంటి వివాదాలు లేవన్నారు జగన్ రెడ్డి ప్రభుత్వం హయాంలో వైవి సుబ్బారెడ్డి టీటీడీ చైర్మన్ అయ్యాక నెయ్యి కాంట్రాక్టులను మార్చారన్నారు కేవలం కిలో నెయ్యి రూ 320లకు ఇచ్చే ఆక్వా అనే కంపెనీని తీసుకొచ్చి టిటిడికి నెయ్యి సరఫరా చేసే కాంట్రాక్టును కట్టబెట్టడంలో రెండు కోణాలు ఆలోచించాలన్నారు స్వచ్ఛమైన నెయ్యి కావాలంటే రూ 320లకు ఎక్కడ దొరకదు అన్నారు పాలకమండలి ప్రభుత్వం నాణ్యత లేని నెయ్యి సరఫరాకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం వెనుక అవినీతి దాగి ఉందన్నారు ప్రపంచ దేశాల్లో ఉన్న వెంకటేశ్వర స్వామి భక్తుల మనోభావాలను దెబ్బతీసే చర్యలు చేపట్టారన్నారు వారు సరఫరా చేసిన నెయ్యిలో నిషేధిత జంతువుల కొవ్వు, చేప నూనె ఉందని కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని ప్రయోగశాలలో రుజువైన విషయం విధితమే అన్నారు సరిదిద్దుకోలేని తప్పు చేశారని స్వామివారి నిత్య కైకర్యాలు నైవేద్యంలో సైతం ఇదే నెయ్యిని ఉపయోగించారన్నారు ప్రతిరోజు లక్షలాదిగా భక్తులు స్వామివారిని దర్శించుకుని లడ్డూ ప్రసాదాన్ని స్వీకరించి భావించే ఆ లడ్డు ప్రసాదంలో జంతువుల కొవ్వు ఇంకా ఇతర నిషేధిత పదార్థాలు ఉన్నాయని తెలిసిన తర్వాత కోట్లాదిమంది భక్తులకు అప్పటి పాలవకవర్గం వైయస్ జగన్ రెడ్డి ప్రభుత్వం అధికారులు ఏమని సమాధానం చెప్తారని ప్రశ్నించారు అవినీతితోపాటు హిందూ మతాన్ని కించపరిచే కుట్ర కోణం దాగి ఉందని ఆయన ఆరోపించారు ఇది క్షమించరాని నేరం అవుతుందని ఎవరిని విడిచిపెట్టకూడదని ఆయన ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు నెయ్యికి సంబంధించి జూలై 13న పంపితే 23న ఫలితాలు వచ్చాయని అప్పటినుంచి ఇప్పటివరకు వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి అన్నారు నెయ్యిలో నిషేధిత పదార్థాలు కొవ్వులు కలిసాయని నిర్ధారణ అయినప్పటికీ అప్పటి పాలకవర్గం అధికారులపై కేసులు ఎందుకు నమోదు చేయలేదని ప్రశ్నించారు రెండు నెలలు అయినప్పటికీ బయటకు ఎందుకు తీయలేదని ఏదైనా లోపాయికర ఒప్పందం లేక వేరేదైన రాజకీయం ఉందా అని ప్రశ్నించారు వందరోజుల కూటమి పరిపాలనలో భూ దందాలు అరాచకాలు చేసినప్పటికీ వాటిపై హడావుడి చేయడం తప్ప ఎక్కడ కేసు నమోదు చేయకపోవడం దురదృష్టకరమన్నారు చిత్తూరు జిల్లాలో జరిగిన భూకబ్జాల గురించి అప్పటి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అతని కుటుంబ సభ్యులు చేసిన అవినీతిపైన అనేక రకాల హడావిడి చేశారే తప్ప వారిపై ఒక్క ఎఫ్ ఐ ఆర్ సైతం ఫైల్ చేయకపోవడం లోపాయికర ఒప్పందానికి నిదర్శనం అన్నారు అదేవిధంగా 100 రోజుల పాలనలో సూపర్ సిక్స్ హామీలు నెరవేర్చకపోవడం బాధాకరమన్నారు విజయవాడ వరదలు నెపంతో సూపర్ పథకాలు అమలును పక్కన పడేశారని విమర్శించారు టీటీడీ నెయ్యి విషయంలో సుప్రీంకోర్టు సిట్టింగ్ న్యాయమూర్తితో కమిటీ ఏర్పాటు చేసి న్యాయ విచారణ జరపాలన్నారు లడ్డు ప్రసాదం నెయ్యి విషయంలో ఇంత ఘోరంగా తప్పిదాలు జరిగిన తర్వాత ప్రతి ఒక్కరూ స్పందించాల్సిన అవసరం ఉందన్నారు తప్పు చేసిన వారిని గుర్తించి వారిని శిక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఆయన గుర్తు చేశారు టీటీడీ బోర్డు అంటే అధికార పార్టీకి సంబంధించిన ఉపవాస కేంద్రాలుగా కాకుండా పూర్తిగా స్వామి వారి మీద భక్తి భావంతో ఉన్నవారికి సభ్యులుగా నియమించాలని ఆయన ప్రభుత్వానికి సూచించారు. ఈ కార్యక్రమంలో సాంబమూర్తి, హరినాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి కి పాల్పడిన ఏ ఒక్కరినీ వదలను: బొజ్జల సుధీర్ రెడ్డి




రేణిగుంట సెప్టెంబర్ 20,2024 : ఎన్నడు చూడని అభివృద్ధి చేసి చూపిస్తా తప్పు చేసిన వారు మా పార్టీ అయినా సరే వదలను శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి టిడిపి ప్రభుత్వం ఏర్పడి వందరోజులు అవ్వడంతో రేణిగుంట మండలం కరకంబాడి పంచాయితీ తారకరామా నగర్ లో సభ నిర్వహించిన శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతూ రేణిగుంట, తారకరామా నగర్,ను అధునాతన పద్ధతిలో మార్పు చేయడమే మా పార్టీ ప్రధాన లక్ష్యం...రోడ్లు,వీధిదీపాలు,నీటి సమస్యలు,డ్రెయినేజీ సమస్యలను త్వరగా అభివృద్ధి చేయమని పంచాయితీ అధికారులకు ఆదేశాలను జారీ చేసేమన్నారు పోలీసులు కూడా సమస్యంటు మీవద్దకు వచ్చిన సామాన్యులను కూడా గౌరవంగా పలకరించి వారి సమస్యలను తీర్చాలన్నారు రేణిగుంట మండల పరిధిలో జరిగినటువంటి భూ కబ్జాలకు సంబంధించి ప్రత్యేక ఖమిటి ను నియమించడం జరిగిందన్నారు

67 లక్షల ఎంపి నిధులతో స్మశానవాటికలను మరమత్తులు చేస్తాం అన్నారు పేదవాడికి కడుపు నిండా అన్నం పెట్టడమే తమ ప్రభుత్వ లక్ష్యం అన్నారు అందులో భాగంగానే ఈరోజు ఉదయం శ్రీకాళహస్తి లో అన్న క్యాంటీన్ ను ప్రారంభించాం అన్నారు రానున్న రోజుల్లో రేణిగుంట,ఏర్పేడు లో కూడా క్యాంటీన్ ను ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు

# సమస్యలు పరిష్కరించే వరకు ఆందోళన కొనసాగిస్తాం...

**జిల్లా అధ్యక్షుడు డాక్టర్ చత్ర ప్రకాష్ రెడ్డి**




తిరుపతి సెప్టెంబర్ 20మనం న్యూస్:ప్రభుత్వం ఇచ్చిన జీవో నెంబర్ 85 ను వెంటనే రద్దు చేయాలని కోరుతూఆంధ్రప్రదేశ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారుల సంఘం తిరుపతి జిల్లా అధ్యక్షుడు డాక్టర్.చత్రప్రకాష్ రెడ్డి డిమాండ్ చేశారు.శుక్రవారం జిల్లా వైదారిక కేంద్రం నందు జిల్లా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న డాక్టర్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం నందు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్.చత్ర ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యుల సమస్యలను పరిష్కరించకుండా ప్రభుత్వ నిర్లక్ష్యం ప్రదర్శించడం జరుగుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. నీ ట్, పీజీ కౌన్సిలింగ్ లో గతంలో 30% మార్కులు వేసే విధంగా ఉండేదని, జీవో నెంబర్ 85 తో 15 శాతానికి పరిమితమవుతున్నదని వివరించారు. వెంటనే ఈ జీవోను రద్దుచేసి గతంలో లాగానే పీజీ కౌన్సిలింగ్ చేపట్టాలని కోరారు. అలాగే ఆరేండ్లు సర్వీస్ పూర్తి చేసుకున్న వారికి డిప్యూటీ సివిల్ సర్జనులుగా, 12 ఏళ్లు పూర్తి చేసుకున్న వారికి సివిల్ సర్జనులుగా పదోన్నతి కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన వైద్యం కల్పించేందుకు 104 సర్వీస్ ద్వారా వైద్యం అందించడం జరుగుతుందని అక్కడ పనిచేసేటువంటి వైద్యులకు అలవెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం చర్చలు పేరుతొ కాలయాపన%శీ% చేయకుండా సమస్యల పరిష్కారం కోసం చొరవ చూపాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. సమస్యలు పరిష్కారం అయ్యేవరకు తాము శాంతియుతంగా ఆందోళన చేస్తూ ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో రుయా హాస్పిటల్ సిఎస్ఆర్ఎమ్ఓ. డాక్టర్ హరికృష్ణ, ఆంధ్రప్రదేశ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారుల సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్. కృష్ణ చైతన్య, కోశాధికారి. డాక్టర్ వికాస్, సభ్యులు డాక్టర్ . కళ్యాణ్ రెడ్డి, డాక్టర్ పవిత్ర, డాక్టర్ లి నా కుమారి, డాక్టర్ శ్రీ లక్ష్మి, డాక్టర్. తేజస్విని. వైద్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి. డాక్టర్ శ్రీహరికి అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య అధికారి డాక్టర్ శ్రీహరి మాట్లాడుతూ డాక్టర్లు యొక్క డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లేందుకు తాను కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు.

# శ్రీ సిటీ లోని కార్మికులు గ్రామాల ప్రజలు ప్రశాంత వాతావరణంలో ఉండేలా చూడడమే పోలీసు శాఖ ప్రధాన కర్తవ్యం

**శ్రీ సిటీ సీఐ శ్రీనివాసులు**



వరదయ్యపాలెం, సెప్టెంబర్ 20, మనం న్యూస్,ఈ మధ్యకాలంలోనే శ్రీ సిటీ పోలీస్ స్టేషన్కు బదిలీ అయి వచ్చిన సీఐ శ్రీనివాసులు ఈ సందర్భంగా మాట్లాడుతూ....


డీఎస్పీ పైడేశ్వరరావు గారి ఆదేశాలతో శ్రీ సిటీలో పోలీసు శాఖ తరపున పూర్తిస్థాయి నిఘా పెట్టామని.... ప్రజలు ప్రశాంతంగా ఉండేలా అన్ని చర్యలు చేపడుతున్నామని...

ముఖ్యంగా శ్రీ సిటీలోని దాదాపు 200 పరిశ్రమలలో వేలాదిమంది దేశంలోని నలుమూలల నుండి వచ్చి ఉపాధి కోసం పరిశ్రమల్లో పని చేస్తున్నారని వారికి చట్టాల పైన అవగాహన కల్పిస్తూ మరోవైపు మహిళల భద్రత పట్ల కూడా అవగాహన కనిపిస్తున్నామని స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాలు... నిర్వహిస్తున్నామని... పారిశ్రామికవాడలోని గ్రామాలలో కూడా చట్టాలపై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని.. వేలాదిమంది కార్మికులు పనిచేస్తున్న శ్రీ సిటీ పారిశ్రామిక వాడ లో ఏలాంటి అక్రమ కార్యక్రమాలు ఎలాంటి అక్రమ రవాణాలు జరగకుండా ఎల్లప్పుడు నిఘా ఉంటుందని శ్రీ సిటీ ప్రతిష్ట దెబ్బతినకుండా శ్రీ సిటీ కార్మికుల రక్షణ, గ్రామస్తుల రక్షణ కు మొదటి ప్రాధాన్యత ఇస్తూనే.. కార్మికులు ప్రజలు ప్రమాదాలకు గురికాకుండా ప్రయాణ సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు పాటించవలసిన రూల్స్ పై అవగాహన కల్పిస్తున్నామని హెల్మెట్ లేకుండా వాహనం నడపడం మద్యం సేవించి వాహనం నడపడం ట్రిబుల్ రైడింగ్ చేయడం అతివేగంగా వాహనాలు నడపడం.... ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని చట్టపరమైన చర్యలు తీసుకుంటామని.... ప్రమాదాలకు గురై శరీరంలోని అవయవాలు కోల్పోవడం అంగవైకల్యంతో జీవితాంతం నరకయాతన అనుభవించడం కుటుంబాలను శోకసముద్రంలో ముంచే విధంగా ఎన్నో సంఘటనలు చూస్తున్నామని ద్విచక్ర వాహనాలలో ముఖ్యంగా వెళ్లేవారు పూర్తిస్థాయిలో భద్రత పాటించాలని....

శ్రీ సిటీ పారిశ్రామిక వాడలో నిషేధిత మత్తు పదార్థాలు అమ్మకాలు చేయడం ముఖ్యంగా గంజాయి, శ్రీ సిటీ పారిశ్రామికవాడ లోపల బెల్ట్ షాపులు నిర్వహించి మద్యం అమ్మకాలు చేయడం పట్ల చట్ట పరిధిలో కఠిన చర్యలు తప్పవని హెచ్చరిస్తున్నాం....

అదేవిధంగా శ్రీ సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలో నుండి ఎలాంటి అక్రమ రవాణాలను ఉపేక్షించబోమని సమాచారం అందిన వెంటనే చట్టపరమైన చర్యలు కఠినంగా తీసుకుంటామని ప్రజలు కూడా తమకు సమాచారం ఇచ్చి బాధ్యతాయుతంగా నడుచుకోవాలని తెలిపారు

## 10 వ తరగతి విద్యార్థులకు బోధించే ఉపాధ్యాయులు ఇంటి దగ్గరే ప్రిపేరై రావాలి-డిఇఓ శేఖర్



పాకాల, సెప్టెంబర్ 20,మనం న్యూస్:10 వ తరగతి విద్యార్థులకు బోధించే ఉపాధ్యాయులు ఇంటి దగ్గర ప్రిపేర్ అయ్యి పాఠాలు చెప్పాలని తిరుపతి జిల్లా విద్యా శాఖాధికారి శేఖర్ అన్నారు.శుక్రవారం ఆయన పాకాల మండలం దామల చెరువు ఉన్నత పాఠశాల ను ఆకస్మికంగా సందర్శించడం జరిగింది. ఆయన 10 వ తరగతి విద్యార్థుల సామర్థ్యాలను సబ్జెక్ట్ వారీగా పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు పాఠం చెప్పే ముందు ప్రిపేర్ అయ్యి చెప్పాలని అన్నారు.పాఠశాలకు సరఫరా చేసిన ఇంటరేక్టీవ్ ప్యానెల్ బోర్డ్ ఉపయోగించి పాఠం లోని ముఖ్యమైన అంశాలను విద్యార్థులకు చూపించాలని అన్నారు. సైన్స్ నందు ప్రాజెక్ట్ వర్క్స్ సరిగా చేయించలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులు రాసిన నోట్ బుక్స్ పరిశీలించి బాగా రాసారని పేర్కొన్నారు.సకాలంలో సిలబస్ పూర్తి చేయాలని ఆదేశించారు. బాగా చదివి 10 వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని విద్యార్థులతో అన్నారు.పాఠశాలలో జరుగుతున్న సైన్స్ లాబ్ పనులను పరిశీలించి పనులు వేగవంతం చేయాలని కోరారు. అనంతరం మధ్యాహ్న భోజనం పరిశీలించారు.కార్యక్రమంలో జిల్లా సమగ్ర శిక్ష సహాయ అకడమిక్ అధికారి మధు సూధన్, మండల విద్యా శాఖాధికారి బాబ్జి ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరాజ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





# ప్రజల మంచి కోరే ప్రభుత్వం.. మన కూటమి ప్రభుత్వం

**ప్రజల ఆశీస్సులతో.. బ్రతికున్నన్నాళ్లు నారా చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉంటారు**

**ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తాం..**

**వంద రోజుల్లో 100కు పైగా మంచి పనులు చేసాం..**

**పింఛన్లు ఒకేసారి పెంచి.. బకాయిలతో కలిపి ఇచ్చిన ఘనత చంద్రబాబుదే**

**జీవో వచ్చిన 48 గంటల్లో చిత్తూరులో అన్నా క్యాంటీన్ ప్రారంభించాం**

**చిత్తూరులో అన్ని రకాలుగా అభివృద్ధిలోకి తీసుకెళ్లాలని నా తపన**

**మంచి చేస్తారని అధికారం కట్టబెడితే.. గత ప్రభుత్వం ప్రజలను అన్ని రకాలుగా వంచించింది.**

**వ్యవస్థలో ఎక్కడ చూసినా గోల్ మాల్ లే కనిపిస్తున్నాయి**

**పవిత్రమైన దేవుడు ప్రసాదాన్ని.. కమర్షియల్ చేసిన వాళ్ళని దేవుడు, ప్రజలు క్షమించరు.**

**ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్.**


**చిత్తూరు నగరంలో అట్టహాసంగా "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమం**

(చిత్తూరు,సెప్టెంబర్20,మనం న్యూస్) : రాష్ట్రంలో ప్రజల మంచి కోరే మంచి ప్రభుత్వం.. కూటమి ప్రభుత్వం వచ్చిందని.. ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లో ప్రజలకు వందకు పైగా మంచి పనులు చేసి ప్రజల చేతే "ఇది మంచి ప్రభుత్వం" అని ప్రశంసలు అందుకొంటుందని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వంద రోజులు అయిన సందర్భంగా.. ప్రజా సంక్షేమ పాలనను చాటుతూ శుక్రవారం సాయంత్రం చిత్తూరు సంతపేట పీఎస్సీ మైదానంలో నిర్వహించిన "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ మాట్లాడుతూ.. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అహర్నిశలు శ్రమిస్తున్నారని.. అధికారంలోకి వచ్చిన మొదటి నెలలోనే.. ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ పథకాల్లోని మూడు హామీలను నెరవేర్చమన్నారు. గత ప్రభుత్వంలో మాదిరి దఫదపాలుగా కాకుండా పింఛన్లు ఒకేసారి వెయ్యి రూపాయలు పెంచడంతో పాటు మూడు నెలల బకాయిలను కలిపి రూ. 7వేలు లబ్ధిదారుల ఇంటికి వెళ్లి మరీ అందించిన ఘనత ముఖ్యమంత్రికి తక్కుతుందన్నారు. ఒకటవ తేదీ ఆదివారం వస్తే అవ్వతాతలు ఇబ్బంది పడకూడదని ఒకరోజు ముందుగానే పింఛన్లు పంపిణీ చేసిన చరిత్ర భారతదేశంలో ఎక్కడా లేదని ఒక్క ఆంధ్ర ప్రదేశ్ లో కూటమి ప్రభుత్వమే అమలు చేసిందని విషయాన్ని గర్వంగా చెప్తున్నామన్నారు. పేదవాడికి ఐదు రూపాయలకి అన్నం పెట్టి అన్నా క్యాంటీన్లను గత ప్రభుత్వం మూసివేస్తే.. రాష్ట్రంలో కుటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సత్వరం మళ్లీ అన్నా క్యాంటీన్ ప్రారంభించామన్నారు. అన్నా క్యాంటీన్ల ప్రారంభానికి ప్రభుత్వం జీవో ఇచ్చిన 48 గంటల్లో చిత్తూరులో అన్న క్యాంటీన్ ప్రారంభించామని.. ఇవన్నీ ప్రజల ఆశీస్సులతోనే జరిగిందన్నారు. దీపావళి నుంచి మహిళలకు ఉచితంగా గ్యాస్ సిలిండర్ పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. నమ్మి అధికారమిచ్చిన ప్రజలను వంచించడమే గత ప్రభుత్వానికి తెలుసని.. అదే అధికారంలో ఉంటే అర్ధరాత్రి కూడా ప్రజలకు సేవలు చేస్తూ, కష్టాలు తీర్చడమే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కున్న గొప్ప లక్షణమన్నారు. విజయవాడ వరదల్లో వేకువజాము మూడు గంటల వరకు ఆయన ప్రజలకు సేవలందించడంలో నిమగ్నమైన విషయం దగ్గరుండి చూసి ఆశ్చర్యపోయానని ఎమ్మెల్యే చెప్పారు. ప్రజల కష్టాలను తీర్చడానికి ముఖ్యమంత్రిగా ఆయన పడే తపన అందరికీ స్ఫూర్తిదాయకమన్నారు. గత ప్రభుత్వం వ్యవస్థలను నాశనం చేసినా.. తనకున్న అనుభవం, పట్టుదలతో బాగు చేస్తూ.. మరోవైపు ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతున్నారన్నారు. కోట్లాదిమంది హిందువులు పవిత్రంగా పూజించే తిరుమల లడ్డు తయారీలో కల్తీ పదార్థాలు ఉన్నాయని వార్తలు రావడం తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు. గత ప్రభుత్వం తిరుమల పవిత్రతను దెబ్బతీస్తూ లడ్డూలను కమర్షియల్ గా చూడడం ప్రజలు క్షమించరన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు ఎలాంటి స్వార్థం లేదు కాబట్టే తితిదేకు ఎన్నో ఏళ్లుగా నెయ్యి సరఫరా చేస్తున్న నందిని సంస్థకే మళ్ళీ నెయ్యి సరఫరా అప్పగించారని.. చంద్రబాబు నాయుడుకు స్వార్థం లేదు కాబట్టే ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. అదే అధికారంలో ఉన్న గత ప్రభుత్వం తమ స్వార్థం కోసం సాక్షి పత్రికకు కోట్లు కట్టబెట్టిందని విమర్శించారు.

ముఖ్యమంత్రి స్ఫూర్తితోనే చిత్తూరు నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామని.. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే నగరంలో కనిపించదగ్గ మార్పులు తీసుకొచ్చామన్నారు. పారిశ్రామికపరంగా, కంపెనీలను స్థాపించేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వం ఏర్పడిన 15 రోజుల్లో 16 ఆర్టీసి బస్సులను చిత్తూరుకు తెప్పించామన్నారు. గత కొన్ని ఏళ్లుగా వెనుకబడిన చిత్తూరు నగరాన్ని అభివృద్ధి చేయడానికి స్పష్టమైన ప్రణాళికతో ముందుకు వెళుతున్నానని ఎమ్మెల్యే వివరించారు. నిర్ణయించుకున్న ప్రణాళిక ప్రకారం నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామన్నారు. తాడిపత్రిని ఆదర్శ మున్సిపాలిటీగా అభివృద్ధి చేసిన కమిషనర్ నరసింహ ప్రసాద్ చిత్తూరు కమిషనర్ గా వచ్చారని.. ఆయన ఆధ్వర్యంలో చిత్తూరు నగరం మరింత అభివృద్ధి సాధిస్తుందనే నమ్మకం ఉందన్నారు.

సమావేశంలో భాగంగా మేయర్ ఎస్ అముద, మాజీ ఎమ్మెల్సీ బిఎన్ రాజసింహులు మాట్లాడారు. గడిచిన వంద రోజుల్లో నగరంలో చేపట్టిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలను నగర కమిషనర్ నరసింహ ప్రసాద్ వివరించారు. అంతకుముందు సమావేశానికి విచ్చేసిన ఎమ్మెల్యేను మహిళలు మంగళ హారతులు, పూల జల్లులతో సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు

# సమాజం పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి



కందుకూరు (మనం): పట్టణంలోని తిక్కవరపు రామిరెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం పోలీసు శాఖ ఆధ్వర్యంలో కందుకూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ కే. వెంకటేశ్వరరావు కళాశాలను సందర్శించి విద్యార్థులతో మమేకమై కొన్ని సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా కందుకూరు సిఐకే వెంకటేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థి దశలో ఎటువంటి మార్పులు చేర్పులు వస్తాయి అనే విషయాల మీద విద్యార్థులకు వివరించారు. సమాజంలో మనిషి ఏ విధముగా గుర్తింపు తెచ్చుకొని గౌరవం గా జీవించాలంటే దానికి సంబంధించిన విషయాలను పూసగుచ్చినట్లు వివరించారు. విద్యార్థి దశలో కష్టపడే తత్వాన్ని అలవర్చుకొని అటు తల్లిదండ్రుల మాటలు వింటూ ఇటు కళాశాలలోని అధ్యాపకులు చెప్పిన పాఠాలను జీవిత పాఠాలను అణువణువు నింపుకొని ఉన్నతమైన స్థానాలకు ఎదగాలని తెలిపారు. విద్యార్థులు ఎవరు చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా సోషల్ మీడియా వైపు ఆకర్షితుల కాకుండా చెడు సావాసాలకు, చెడు వ్యక్తులకు దూరంగా ఉండాలని తెలిపారు. చక్కగా చదువుకొని అధ్యాపకుల మాటల మూటను ఒమ్ము చేయకుండా తల్లిదండ్రుల ఆశలకు ఆశయాలకు గండి కొట్టకుండా ప్రతిభతో విలువలతో జీవించాలని, ఇప్పటి నుండే ఒక మార్గదర్శకాన్ని తయారు చేసుకొని తదనుగుణంగా అడుగులు వేసి ఉన్నత స్థానాన్ని అధిరోహించాలని తెలిపారు. క్రమశిక్షణ పట్టుదల రెండు కళ్ళుగా చేసుకొని నీవు నీవుగా ఎదిగి సమాజానికి ఉపయోగపడాలని కోరారు. మనకు మనమే హీరో అనే విధముగా విద్యార్థి జీవితంలో ఉండి సాధించాలని ఏది కూడా అంతా సులభముగా రాదు అని, కష్టపడితేనే జీవితము సుఖమయం అవుతుంది అని కష్టపడకుండా మన లైఫ్ స్టైల్ ఏది మారదని అన్నారు. విద్యార్థులకు ప్రథమ గురువు తల్లిదండ్రులు వారి ఆశయాలకు అనుగుణంగా సాధన చేయాలని, చదువు జ్ఞానాన్ని పెంచుతుంది విలువను ఇస్తుంది కావున 30 సంవత్సరాల లోపు విద్యార్థుల భవిష్యత్తును సుఖమయ జీవితముగా మలుచుకోవాలని అన్నారు. విద్యార్థులు మత్తు మారకద్రవ్యాల మీద దృష్టి పెట్టకుండా, మైనరు విద్యార్థులు డ్రైవింగ్ చేయకుండా జాగ్రత్త వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఓరుగంటి వెంకటేశ్వరరావు, ఫిజికల్ డైరెక్టర్ తొట్టెంపూడి సుబ్బారావు, మస్తాన్వలి, శిరీష, ఉష, శాలిమ,సీతారావమ్మ, శివకుమారి,బాబురావు, హాజరత్తయ్య,కట్ట సుబ్బారావు, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్ జి ఎస్ ఆర్ట్స్ కళాశాలలో విద్యార్థినీ విద్యార్థులకు

# ఐటి,నాన్ ఐటిఉద్యోగ అవకాశాల ఉచిత అవగాహన సదస్సు

సెప్టెంబర్ 20 శుక్రవారం మధ్యాహ్నం గోవిందరాజుల స్వామి ఆర్ట్స్ కళాశాలలో ఫైనల్ ఇయర్ విద్యార్థులకు ఉచిత కెరీర్ గైడెన్స్ సెమినార్ నిర్వహించారు. జగతి నెట్వర్క్ ఇండియా హెచ్ఆర్ సొల్యూషన్స్ మరియు గో ఆన్లైన్ ట్రైనింగ్స్ సహకారంతో హైదరాబాద్ మరియు బెంగళూరు నుంచి విచ్చేసిన జాతీయ శిక్షకుల ద్వారా నాన్ ఐటీ విద్యార్థులకు ఐటీ రంగంలో ప్రవేశానికి కావలసిన స్కిల్స్ గురించి మరియు ఐటీ రంగంలో ఉన్న అవకాశాల గురించి అవగాహన సదస్సు నందు ఫేకల్టీ వివరించారు.

కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. శంకర నారాయణ గారి ఆధ్వర్యంలో ప్లేస్మెంట్స్ ఆఫీసర్ డాక్టర్ పి.చంద్రయ్య గారి సమక్షంలో అన్ని డిపార్ట్మెంట్ల హెచ్ఓడీల సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించబడింది.

ముందుగా డాక్టర్ పి.చంద్రయ్య గారు ప్రిన్సిపాల్ డాక్టర్ బి శంకర్ నారాయణ గారిని మరియు జగతి నెట్వర్క్ ఇండియా, గో ఆన్ లైన్ ట్రైనింగ్స్ సంస్థల మేనేజింగ్ డైరెక్టర్స్ డాక్టర్ జాలే వాసుదేవ నాయుడు మరియు శ్రీ భాస్కర్ జోగి గారిని వేదిక మీదికి ఆహ్వానించి సెమినార్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ జాలే వాసుదేవ నాయుడు మాట్లాడుతూ గత మూడు దశాబ్దాలుగా విద్యారంగంలో ఉన్నామని, విద్యార్థులకు ఉన్నత విద్య అవకాశాలపై అవగాహన సదస్సులు,ఉద్యోగ అవకాశాలపై ఉచిత సెమినార్లు, విద్యార్థులకు స్ట్రెస్ రిలీఫ్ కార్యక్రమాలు అనేకం నిర్వహించామని అలాగే తమ సంస్థ గో ఆన్లైన్ ట్రైనింగ్స్ ద్వారా ఆన్లైన్ ట్రైనింగ్స్ పొందిన అనేకమంది వివిధ దేశాలలో ఉత్తమ ర్యాంకులలో, అత్యుత్తమ శాలరీ ప్యాకేజీలలో పనిచేస్తున్నారని తెలిపారు. విద్యార్థులు తమ ఫ్యామిలీ బ్యాక్ గ్రౌండ్, తమకున్న ఆర్థిక వనరులు, చదువుకునే అవకాశాలు, మార్కులను బట్టి గ్రాడ్యుయేషన్ లో కోర్సుల ఎన్నిక చేపడతారని అయితే కొందరి లాగా ఇంజనీరింగ్ మరియు మెడికల్ లాంటి కోర్సులు చేయలేకపోతున్నామనే బాధ వారిలో ఉంటుందని అలాంటి బాధ అవసరం లేదని, కొంత సమయాన్ని కేటాయించి కొన్ని స్కిల్స్ పై పట్టు సాధిస్తే ఇంజనీరింగ్ విద్యార్థుల కన్నా అధిక శాలరీలు పొందే అవకాశాలు గో ఆన్లైన్ సంస్థ మరియు జగతి నెట్వర్క్ హెచ్ఆర్ సొల్యూషన్స్ కల్పిస్తాయని ఈ విషయం గో ఆన్లైన్ ట్రైనింగ్ సక్సెస్ స్టోరీస్ చూస్తే అందరికీ అర్థమవుతుందని తెలిపారు. శ్రీ భాస్కర్ జోగి గారి శిక్షణ చాలా సరళంగా ఓ మంచి స్టోరీ విన్నట్లుగా ఉంటుందని అతి సులభంగా స్కిల్స్ నేర్పడంలో ఆయన శైలి ప్రత్యేకంగా ఉంటుందని తెలిపారు. తమ సంస్థ ద్వారా కొన్ని ధార్మిక సంఘాలు ,సొసైటీల ద్వారా నడపబడుతున్న కళాశాలలకు ఉచితంగా అందిస్తున్న ఇలాంటి కెరియర్ గైడెన్స్ ప్రోగ్రామ్స్ కు హాజరై విద్యార్థులు అత్యుత్తమ ఉద్యోగాలు పొందే అవకాశాలను తెలుసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. హైదరాబాద్, బెంగుళూరు, తిరుపతి హెడ్ క్వార్టర్స్ గా తాము కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అంతర్జాతీయ స్థాయిలో విద్యార్థులు తమ వద్ద శిక్షణ పొందుతున్నారని తెలిపారు. ఈ కళాశాలలో ఈ సెమినార్ నిర్వహించడానికి అవకాశం కల్పించిన ప్రిన్సిపాల్ డాక్టర్ బి శంకర్ నారాయణ గారికి మరియు ప్లేస్మెంట్స్ ఆఫీసర్ శ్రీ చంద్రయ్య గారికి అధ్యాపక బృందానికి డాక్టర్ జాలే వాసుదేవ నాయుడు కృతజ్ఞతలు తెలియజేశారు.

సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ మరియు ఫేకల్టీ హెడ్ శ్రీ భాస్కర్ జోగి గారు మాట్లాడుతూ ప్రపంచంలో మానవ మేధకు మించినది ఏదీ లేదని, అయితే ఈ మానవ మేధ సృష్టించిన ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్) రాబోయే కాలంలో ప్రపంచాన్ని శాసించబోతోందని చెప్పారు. ప్రస్తుత కాలంలో డాటా ఆనాలెటిక్స్, డాటా ఇంజనీరింగ్, డాటా సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్ లాంటి కోర్సులు అద్భుత ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాయని తెలిపారు. ఇంజనీరింగ్ విద్యార్థులు, కోడింగ్ ,కంప్యూటర్ లాంగ్వేజెస్ నేర్చుకున్న విద్యార్థులతో పాటు వీటిపై అవగాహన లేని ఆర్ట్స్ విద్యార్థులు లో కోడింగ్ ,నాన్కోడింగ్ స్కిల్స్ నేర్చుకోవడం ద్వారా వారితో సమానమైన జీతాలు పొందే అవకాశాలు అనేక కంపెనీలు కల్పిస్తున్నాయని అలాంటి అవకాశాలను తమ గో ఆన్లైన్ ట్రైనింగ్స్ ద్వారా శిక్షణ పొందిన అనేక మంది ప్రపంచవ్యాప్తంగా పనిచేస్తున్నారనీ ఆ విషయం వారి మాటల్లోనే గో ఆన్లైన్ ట్రైనింగ్స్ వీడియోల ద్వారా గమనించవచ్చని తెలిపారు. ఇంట్లోనే ఉంటూ, అదనపు ఖర్చులు ఏమీ లేకుండా,తక్కువ సమయంలో, అతి తక్కువ ఖర్చుతో ఆదనపు స్కిల్స్ నేర్చుకోవడం ద్వారా ఉన్నత జీవనాన్ని ఎంజాయ్ చేయవచ్చునని శ్రీ భాస్కర్ జోగి తెలిపారు. శ్రీ తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఎస్ జి ఎస్ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ మరియు సిబ్బంది తమ విద్యార్థులు ఉన్నత ఉద్యోగాలు పొందాలనే ఆకాంక్ష తో ఈ అవగాహన సదస్సుకు మమ్మల్ని ఆహ్వానించడం ఆనందంగా ఉందని,వారికి మనస్పూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని శ్రీ భాస్కర్ జోగి తెలిపారు.

ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శంకర్ నారాయణ గారు మాట్లాడుతూ జిల్లాలోని అనేక ప్రాంతాల నుంచి విచ్చేసి ఎస్ జి ఎస్ ఆర్ట్స్ కళాశాలలో వివిధ కోర్సులలో ప్రవేశం పొందిన తమ విద్యార్థులు మంచి ఫ్యాకల్టీ ద్వారా ఉత్తమ విద్యను అభ్యసిస్తున్నారని, ఈ విద్యతోపాటు స్కిల్స్ నేర్చుకోవడం ద్వారా మంచి అవకాశాలు అందిపుచ్చుకుంటారని దీనిపై ఉచిత అవగాహన కల్పిస్తున్న 'జగతి నెట్వర్క్ హెచ్చార్ సొల్యూషన్స్' మరియు 'గో ఆన్లైన్ ట్రైనింగ్స్' సంస్థల మేనేజింగ్ డైరెక్టర్ కు అభినందనలు తెలిపారు. విద్యార్థులు డిగ్రీలు పూర్తి చేసి చిన్న చిన్న ఉద్యోగాలపై ఆధారపడి అలాగే అడ్జస్ట్ అయిపోతూ ఉండకూడదని కొంత సమయాన్ని కేటాయించడం ద్వారా ఇలాంటి శిక్షణా సంస్థల సహకారంతో అనేకమైన ఉత్తమ అవకాశాలను అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు.

డాక్టర్ చంద్రయ్య గారు మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులకు కావలసిన అన్ని సదుపాయాలు కలిగిన శ్రీ గోవిందరాజుల స్వామి ఆర్ట్స్ కళాశాలలో విద్యను అభ్యసిస్తున్న వారు అదృష్టవంతులని, ఇక్కడ ఫ్యాకల్టీ విద్యతోపాటు వారికి వివిధ కాంపిటేటివ్ ఎగ్జామ్స్ మరియు శిక్షణలకు ప్రోత్సహిస్తారని తమ ప్రిన్సిపాల్ విద్యార్థుల శ్రేయస్సుకై అనేక కార్యక్రమాలు నిర్వహిస్తుంటారని తెలిపారు. ఎక్కువమందికి నాన్ ఐటీ విద్యార్థులు ఐటీ రంగంలో జాబ్స్ పొందలేమనే అభిప్రాయం ఉందని శ్రీ భాస్కర్ జోగి గారి ఉపన్యాసం ద్వారా అలాంటి అభిప్రాయం మారిందని తెలిపారు. శ్రీ భాస్కర్ జోగి గారి శిక్షణలో డాక్టర్ జాలే వాసుదేవ నాయుడు గారి సహకారంతో తమ విద్యార్థులు ఉత్తమ ఉద్యోగాలు పొందాలని శ్రీ చంద్రయ్య గారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ జాలే వాసుదేవ నాయుడు గారికి, శ్రీ భాస్కర్ జోగి గారికి సంస్థ ఉద్యోగులకు కళాశాలకు విచ్చేసిన టీమ్ అందరికీకృతజ్ఞతలు తెలిపారు.


కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శంకరనారాయణ గారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జగతి గో అండ్ లైన్ ట్రైనింగ్స్ మేనేజింగ్ డైరెక్టర్స్ డాక్టర్ జాలె వాసుదేవ నాయుడు, శ్రీ భాస్కర్ జోగి గారితో పాటు ఈ సంస్థ రీజనల్ కోఆర్డినేటర్ పి మోహన్ గారు , మీడియా హెడ్ రవికుమార్ బైపల్లి గారు, ఏపీ ఇంచార్జ్ జాలె భరత్ కృష్ణ, రమేష్ జోగి , చంద్రశేఖర్, రజిత మరియు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి శంకర్ నారాయణ ,ప్లేస్మెంట్స్ ఆఫీసర్ డాక్టర్ చంద్రయ్య , కళాశాల వైస్ ప్రిన్సిపల్ , కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## లడ్డు పోటును శుభ్రపరచండి లేదా కొత్త లడ్డు పోటును నిర్మించాలి..



శ్రీవారి లడ్డును అపవిత్రం చేసిన గత టీటీడీ పాలక మండలి చైర్మన్, ఈవో మరియు సభ్యులపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలి – కిరణ్ రాయల్ గత ప్రభుత్వంలో పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుమల తిరుపతి దేవస్థానంలో శ్రీవారి లడ్డు లో జంతువుల కళేబరాల నుంచి తీసిన కొవ్వుతో తయారుచేసిన నాసిరకమైన నెయ్యిని వాడి శ్రీవారి ప్రసాదమైన పవిత్రలడ్డును అపవిత్రం చేసిన గత టీటీడీ పాలకమండలి పై, పాలక మండలి సభ్యులపై, ఉన్నతాధికారులపై తక్షణమే తగు చర్యలు తీసుకోవాలని, శిక్ష పడేలా చేయాలని శ్రీవారి భక్తుల మనోభావాలను తీవ్రంగా క్షోభకు గురి చేసిన వారిని ప్రతి ఒక్కరిని శిక్షించాలని శుక్రవారం విజయవాడలో ఎండోమెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎస్ సత్యనారాయణ ను తిరుపతి జనసేన పార్టీ ఇంచార్జ్ కిరణ్ రాయల్ కలిసి వినతి పత్రం అందజేసి తక్షణమే దీనిపై చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది .

## లడ్డూ తయారీ అక్రమాలపై ఉన్నతస్థాయి విచారణ జరిపించాలి: సిపిఎం



తిరుమల శ్రీవారి లడ్డూల తయారీలో జరిగిన అక్రమాలపై ఉన్నత స్థాయి విచారణ జరిపి దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు డిమాండ్ చేశారు. టిటిడి లడ్డూలో వాడుతున్న నెయ్యిలో కల్తీ జరిగిందని, ఇతరేతర పదార్థాలు వాడారని జరుగుతున్న ప్రచారంతో శ్రీవారి భక్తుల్లో ఆందోళన కలుగుతున్నదని అన్నారు. ప్రభుత్వం ఎన్ డి డి బి రిపోర్టుని అధికారికంగా ప్రకటించి విచారణ జరిపించాలని నాగరాజు కోరారు. ఈ వివాదంపై టీటీడీ ఉన్నతాధికారులు మౌనం వీడి సమాధానం చెప్పాలని గుజరాత్ ఎన్డిడిబి డైరీ కి శాంపుల్ ఎప్పుడు పంపారు? ఎవరు పంపారు? రిపోర్టు ఏమి వచ్చింది తదితర వివరాలను వెల్లడి చేయాలని డిమాండ్ చేశారు. టీటీడీ పరిధిలో ఉన్న ల్యాబ్ పరిశీలనలో కల్తీని గుర్తించారా? గుర్తించి ఉంటే చర్యలు ఏమైనా తీసుకున్నారా? తదితర విషయాలను వెల్లడి చేయాలని కోరారు. ఈ వివాదం మాటున మత మనోభావాలు రెచ్చగొట్టే ప్రయత్నాలను తిప్పి కొట్టాలని, ప్రజలు ఇలాంటి శక్తుల పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలని నాగరాజు విజ్ఞప్తి చేశారు. –వందవాసి నాగరాజు, సిపిఎం జిల్లా కార్యదర్శి, తిరుపతి.

## తిరుమల పవిత్రను దెబ్బతీశారు

**గంగాధర నెల్లూరు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ కృపా లక్ష్మి**



(వెదురు కుప్పం :మనం న్యూస్ సెప్టెంబర్ 20): వెదురు కుప్పం మండలం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కూటమి మంత్రులు నాయకులు తిరుమల పవిత్రతను దెబ్బతీశారని గంగాధర నెల్లూరు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ కృపాలక్ష్మి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... రాజకీయ లబ్ది కోసమే సీఎం చంద్రబాబు లడ్డుపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదు అన్నారు. పూర్తిగా విచారించి నిర్ధారణ చేసుకొని తర్వాత మాట్లాడాలని సూచించారు. గత వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వంలో జగనన్న సహకారంతో మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి ప్రత్యేక చొరవతో గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో 127 హిందూ ఆలయాలు జీవం పోయడం జరిగిందన్నారు. అలాగే టిటిడి సహకారంతో కార్వేటినగరం లోని అలత్తూరు, పెనుమూరులోని కలికిరి కొండ, పాలసముద్రం లోని పురాతన ఆలయాలను టిటిడిలో చేర్చడం జరిగిందన్నారు. హిందూ ధర్మ పరిషత్ కు పూర్వ వైభవం తీసుకువచ్చిన ప్రభుత్వం వైఎస్ఆర్సిపి ప్రభుత్వం. రాజకీయంగా జగనన్నను ఎదుర్కోనలేకే ఇలాంటి తప్పుడు ఆరోపణలు సృష్టించడం దారుణం అన్నారు. సూపర్ సిక్స్ వంటి హామీలను అమలు చేయకుండా రాష్ట్ర ప్రజల దృష్టి మళ్లించడానికి తిరుమల లడ్డు ప్రసాదం పై తప్పుడు ఆరోపణలు చేయడం సబబు కాదన్నారు. హిందూ మనోభావాలను దెబ్బతీసే విధంగా మాట్లాడిన చంద్రబాబు నాయుడు ఏడుకొండల శ్రీ వెంకటేశ్వర స్వామికి, హిందూ భక్తులకు,దేశ ప్రజలందరికీ చంద్రబాబునాయుడు బహిరంగంగా క్షమాపణ చెప్పాలన్నారు.

## ప్రజలు గత ఐదు సంవత్సరాలు అరాచక పాలన చూశారు.....

**ఐటీ మినిస్టర్ నారా లోకేష్**

**సాక్షాత్తు ఏడుకొండల స్వామిని కూడా వదలని జగన్ ప్రభుత్వం**



రేణిగుంట సెప్టెంబర్ 20,2024: చిత్తూరు జిల్లా బంగారు పాల్యం ప్రజాదర్బార్ సభలో పాల్గొని తిరుగు ప్రయాణంలో రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న రాష్ట్ర ఐటీ మంత్రి నారా లోకేష్ మీడియాతో మాట్లాడుతూ మా ప్రభుత్వం గురించి, వరదల గురించి మాట్లాడే హక్కు మీకు లేదు ఫేక్ జగన్ అన్నారు యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టిన మహా నాయకుడు నారా చంద్రబాబు నాయుడు విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అన్న నినాదం ప్రారంభం చేసిన వ్యక్తి చంద్రబాబు ఆమాటకు ఇప్పటికీ కట్టుబడి ఉన్నాంమీలా మేము సంవత్సరానికి 250 రూపాయల పెంచన్ ను పెంచలేదు చెప్పిన మాటప్రకారం 1000 రూపాయలను ఒక్కసారి పెంచిన ఘనత మా ప్రభుత్వానిది అన్న ఎన్టీఆర్ ముఖ్యమంత్రి అయిన తరువాతనే తిరుమలలో క్యు కాంప్లెక్స్ ను, అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించారువాస్తవాలను ప్రజల్లోకి తీసుకెళ్ళడానికి మాకు ఎలాంటి ఇబ్బందీ లేదు కనీసం కూర్చోవడానికి కుర్చీ కూడా లేకుండా ప్రజావేధిక నిర్వహించిన నాయకుడు మా అధినేత

## వైకాపా కి రాజీనామా చేసిన కొట్టిడి మధు శేఖర్



శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 20,మనం న్యూస్.శ్రీకాళహస్తి నియోజకవర్గం వైకాపా నాయకులు మాజీ పట్టణ అధ్యక్షుడిగా పనిచేసిన కొట్టడి మధుశేఖర్ వైకాపా కి రాజీనామా చేస్తుశుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పాలనలో తిరుమల లడ్డు కోసం వినియోగించే నెయ్యి సంబంధించి వస్తున్న ఆరోపణలతో ఆవేదనతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు అయన తెలిపారు. తిరుమలలో ప్రసాదాల తయారీలో జరిగిన కల్తీ నెయ్యికు సంబంధించి భారతదేశంలోని హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉన్నవి ఈ విధానాన్ని ఏ ఒక్క హిందువు కూడా సమర్ధించడు సహించడు తిరుమల ప్రసాదం లడ్డు, జిలేబి, వడలకు ప్రపంచ ఖ్యాతి ఉందని విదేశాలకు వెళ్లేవారు కూడా తిరుమల ప్రసాదాన్ని ఇక్కడ నుండి తీసుకుపోయి అక్కడ హిందువులకు ఇచ్చే ఆనవాయితీ ఉందని తెలిపారు. ప్రసాదాలలో కల్తీ నెయ్యి కుంభకోణంలో ఎవరి పాత్ర ఉందో విచారణ జరిపించి వారందరినీ కఠినంగా శిక్షించాలని ఇప్పుడున్న కుటమి ప్రభుత్వాన్ని వెంకటేశ్వర స్వామి భక్తుడిగా కోరుకుంటున్నట్లు తెలిపారు.

## అగ్రవర్ణాల దాడిపై సమగ్ర దర్యాప్తు చేయండి




శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 20: కేవీబీపురం మండలం అంజూరు పాలెం అరుంధతి వాడపై అగ్రకులస్తులు దాడి చేసి దళితుల ఇళ్ళు, ఆస్తులు ధ్వంసం చేసి వారిని గాయపరిచిన ఘటనపై ఉన్నత స్థాయి విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. అంజూరు పాలెం ఘటనపై స్థానిక ఆర్డీవో కార్యాలయం వద్ద సీపీఎం నేతలు శుక్రవారం ధర్నా చేపట్టారు. దళితులపై దాడి చేసి, కులం పేరుతో దూషించిన వారిపై అట్రాసిటీ కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని సీపీఎం జిల్లాకార్యదర్శివర్గ సభ్యులు దాసరి జనార్ధన్ డిమాండ్ చేశారు. ఆస్తుల నష్టంపై పరిహారం అందించాలని కోరారు. దళితులకు రక్షణ కల్పించడంతో పాటు ప్రేమ జంట తులసీ రామ్, లావణ్యలకు భద్రత కల్పించాలని అన్నారు. అనంతరం ఆర్డీవో కార్యాలయ ఏవోకు వినతిపత్రం అందజేశారు. సీపీఎం పట్టణ కార్యదర్శి గంధం మణి, పెనగడం గురవయ్య, గెడి వేణు, నాగరాజు, సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలి.

నాయుడుపేట, సెప్టెంబర్ 20, మనంన్యూస్: విద్యారంగంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ జిల్లా కన్వీనర్ సన్నీ కోరారు. శుక్రవారం తిరుపతి జిల్లా నాయుడుపేటలో ఏబీవీపీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న ఫీజ్ రియంబర్స్మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని వారు కోరారు. తల్లికి వందనం పథకాన్ని అమలు చేసి పేద పిల్లల భవిష్యత్తు కాపాడాలని వారన్నారు. సాంఘిక సంక్షేమ హాస్టళ్ళలో విద్యార్థిని విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం తాహసిల్దార్ కార్యాలయంలో సీనియర్ సహాయకులు స్వర్ణలతకు వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు వినయ్ కుమార్, ముని, సాయి తదితరులతోపాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## నగర నియోజకవర్గ ఇన్ చార్జ్ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డితో భేటీ అయిన.. పలువురు కార్పొరేటర్లు, వైసిపి ముఖ్య నేతలు .



నెల్లూరు, మనం న్యూస్ (కార్పొరేషన్): నెల్లూరు లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నగర నియోజకవర్గ ఇన్ చార్జ్ , ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ని శుక్రవారం వారి నివాసంలో పలువురు కార్పొరేటర్లు, వై సి పి ముఖ్య నేతలు కలిశారు. నెల్లూరు నగర నియోజకవర్గ ఇంచార్జ్ గా భాద్యతలు స్వీకరించిన పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డికి వారు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నెల్లూరు నగర నియోజకవర్గానికి సంబంధించిన పలు అంశాల గురించి వారు చంద్రశేఖర్ రెడ్డితో చర్చించారు. తమ ప్రయాణం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీతోనేని.. పార్టీని ఎవరు వీడిన తాము మాత్రం వైసిపి లోనే కొనసాగుతామని కార్పొరేటర్లు, వైసిపి నాయకులు స్పష్టం చేశారు.నియోజకవర్గ ఇన్ చార్జ్ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డికి సహాయ సహకారాలు అందిస్తూ.. ఆయనతో పాటు నడుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కరిముల్లా, మహేష్, కామాక్షి, రాఘవరావు, జయలక్ష్మి , వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఖలీల్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# నెయ్యి నాణ్యతలో రాజీ లేదు

(మొదటి పేజీ తరువాయి)

వచ్చే అవకాశం ఉంది" అని ఆయన వివరించారు.

### తాత్కాలికంగా గో ఆధారిత ముడి సరుకుల రద్దు

భక్తుల అభిప్రాయాల మేరకు తిరుమల ఆలయంలో శ్రీవారి నైవేద్య అన్నప్రసాదాలలో వినియోగించే గో ఆధారిత ముడి సరుకులైన నెయ్యి, బెల్లం, బియ్యాలను తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు టిటిడిఈఓ తెలిపారు. ఒక నిపుణుల కమిటీని త్వరలో ఏర్పాటు చేసి వారు అందించే నివేదిక మేరకు ఈ ముడి సరుకులను శ్రీవారి నైవేద్య ప్రసాదంలో వినియోగించాలా లేదా పూర్తిగా రద్దు చేయాలని నిర్ణయం తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి కూడా పాల్గొన్నారు.

# "తిరుమల లడ్డు" పై మఠాధిపతుల మౌనం అపచారం కాదా?

(మొదటి పేజీ తరువాయి)

కమిషన్లకు కక్కుర్తి పడి నాణ్యతలేని నెయ్యి కొనుగోలు చేసిన గత ప్రభుత్వంలో టీటీడీ లో "సకల శాఖల అధికారిగా" వ్యవహరించిన కీలక అధికారిపై 24 గంటల్లో విదేశాలకు పారిపోకుండా "రెడ్ కార్నర్ నోటీసు" ఇచ్చి కటకటాల లోపల వేయాలి!

తిరుమలలో అనేక సంవత్సరాలుగా హెల్త్ ఆఫీసర్ కంట్రోల్ లో ఉన్న ముడి సరుకుల క్వాలిటీ కంట్రోల్ ల్యాబ్ ను వారి నుంచి తొలగించి శ్రీనివాస అనే ఒక మైసూర్ కి చెందిన రిటైర్డ్ అధికారికి లాబ్ సీనియర్ అనలిస్టుగా నియమించి కమిషన్లు దండుకున్న అ"ధర్మారెడ్డి" పై వెంటనే చర్యలు తీసుకోవాలి,ల్యాబ్ సీనియర్ అన్నలిస్టు గా రెగ్యులర్ ఎంప్లాయ్ ని వెంటనే ప్రస్తుత ఈవో శ్యామల రావు గారు నియమించాలి!

తిరుపతి మార్కెటింగ్ గోడౌన్ లో సైతం ముడి సరుకుల నాణ్యత ప్రమాణాలను పరిశీలించేందుకు తిరుమల తరహాలో ల్యాబ్ ను, సీనియర్ అనలిస్టులను వెంటనే నియమించాలి!

తిరుమలలో గత ఐదు సంవత్సరాలుగా ఆలయ సాంప్రదాయాలను,కైకర్యాలను తుంగలో తొక్కి,అహంకారంతో అర్చకులను కించపరిచి,శ్రీవారి భక్తులను అవమానపరిచి హిందూ దేవాలయ ప్రతిష్టను దెబ్బతీసిన వ్యవహారాలపై మఠాధిపతుల మౌనం అపచారం కాదా? అన్నారు.

తిరుమలలో గత 5 సంవత్సరాలుగా ఆలయ సాంప్రదాయాలను ఆచారాలను కైకర్యాలను తుంగలో తొక్కి,అహంకారంతో అర్చకులను కించపరిచి,అధికార బలంతో శ్రీవారి భక్తులను అవమానపరిచిన గత పాలకులను,పదవీ విరమణ చేసిన అవినీతి అధికారులను"రీకాల్" చేసి "జ్యుడీషియల్ ఎంక్వయిరీకి" ఆదేశించాలని %ూ్రా జవీ% కు,%ణవజూ్‌ఎ జవీ% కు బిజెపి నేత నవీన్ కుమార్ రెడ్డి విజ్ఞప్తి

# గత ఐదేళ్లుగా తిరుమలలో మహా పాపం జరిగింది.. రమణ దీక్షితులు

(మొదటి పేజీ తరువాయి)

జరుగుతున్నాయని. ఇప్పుడున్న ప్రధాన అర్చకులు చెప్పాల్సి ఉందన్నారు రమణ దీక్షితులు.

ప్రశ్నించినందుకే తనను అనేక ఇబ్బందులకు గురి చేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అయినా స్వామి వారి కైంకర్యాలు సజావుగా సాగాలని కోరుకున్నారు. ఆగమ శాస్త్రం అనుసారం నైవేద్య సమర్పణ జరగటం లేదన్నారు. కోవిడ్ సమయంలో దిట్టని తగ్గించారన్నారు. స్వామివారికి చేయవలసిన దానికన్నా తక్కువ చేస్తే అపచారమే అన్నారు. తక్కువ దిట్టం చేయడం అపచారమన్నారు. ఆర్గానిక్ ప్రసాదంను వ్యతిరేకించారన్నారు. స్వామి వారికి కొన్ని వేల సంవత్సరాలుగా వస్తున్న ఆచారం ప్రకారమే అన్నప్రసాదం నివేదించాలని స్పష్టం చేశారన్నారు.

పాడైపోయిన అర్చక వ్యవస్థను, ఆలయ నిర్వహణను గాడిన పెట్టేందుకు తనకు ఓ అవకాశం ఇవ్వాలని కోరానన్నారు.మూడు రోజులుగా జరుగుతున్న పరిణామాలతో భక్తులు తీవ్ర ఆవేదనకు లోనయ్యారన్నారు. అన్నం పెట్టే దేవుడికి సూచిగా, రుచిగా నివేదనలు పెట్టాలన్నారు. నైవేద్యంలో కల్తీ జరగడం బాధాకరమన్నారు. స్వామి వారికీ సరైన రీతిలో నివేదనలు జరగడం లేదన్నారు. గతంలో చాలా సార్లు టీటీడీ చైర్మన్, ఈవో దృష్టికీ తీసుకెళ్లారన్నారు. గత కొద్దీ సంవత్సరాలుగా ఒంటరి పోరాటం చేస్తున్నానని.గత ఐదు సంవత్సరాలు తిరుమల్లో మహా పాపం జరిగిందన్నారు. నెయ్యిలో కొవ్వు పదార్థాలు కలవడం అపచారం జరిగిందన్నారు. సీఎం చంద్రబాబు ఆదేశాలతో తిరుమల్లో ప్రక్షాళన జరుగుతుందన్నారు. ప్రస్తుతం శుద్ధమైన ఆవు నెయ్యితో ప్రసాదాలు చేయడం హర్షనీయమన్నారు. ఆగమం పైన పట్టు వున్న వారికి స్వామి వారీ సేవ చేసే అవకాశాన్ని సీఎం కల్పించాలన్నారు. నెయ్యి కల్తీ పై విచారణ జరిపి.. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.

## బిఎస్ఎన్ఎల్ ఫ్రీ సిమ్ మేళా

### శనివారం వరదయ్యపాలెంలో

వరదయ్యపాలెం, సెప్టెంబర్ 20, మనం న్యూస్: వరదయ్యపాలెం మండలం, బుచ్చినాయుడు కండ్రిగ రూరల్, సత్యవేడు రూరల్ మండలాల ప్రజల సౌకర్యార్థం బిఎస్ఎన్ఎల్ సిమ్ కార్డ్ వినియోగదారుల సౌకర్యార్థం బిఎస్ఎన్ఎల్ ఫ్రీ సిమ్ మేళ రేపు శనివారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపిన బిఎస్ఎన్ఎల్ అధికారి వీర రాఘవయ్యబిబి(9441491920)ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఎస్ఎన్ఎల్ 3జి సిమ్ నుండి 4%స్త్ర% సిమ్ కు మారడానికి, బిఎస్ఎన్ఎల్ కొత్త సిమ్ములు తీసుకోవడానికి, ఇతర నెట్వర్క్ ల నుండి బిఎస్ఎన్ఎల్ నెట్వర్క్ మారడానికి చుట్టుపక్కల ప్రజల సౌకర్యార్థం మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు... ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు...మేళా నిర్వహించే స్థలం:- వరదయ్యపాలెం లో బస్టాండ్ వద్దనున్న పంచాయితీ కార్యాలయం సమీపంలో నిర్వహించబడును వివరాలకు:- 9441491920బిబిబినెంబర్కు సంప్రదించగలరు

## విజయవాడ తదితర ప్రాంతాల వరద బాధితుల సహాయం



తిరుపతి, సెప్టెంబర్ 20: రాష్ట్రంలో కురిసిన అధిక వర్షాల కారణంగా నష్టపోయిన విజయవాడ తదితర ప్రాంతాల వరద బాధితుల సహాయార్థం ఎలక్ట్రో స్టీల్ కాస్టింగ్ లిమిటెడ్(%జుజూ%) కంపెనీ, శ్రీకాళహస్తి తరపున ఎండీ సురేష్ ఖండేల్వాల్ 25 లక్షల రూపాయల చెక్కును విరాళంగా ముఖ్యమంత్రి సహాయ నిధికి గౌ. ఆం.ప్ర రాష్ట్ర ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్,ఆర్టీజీ, మానవ వనరుల శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ గారికి రేణిగుంట విమానాశ్రయం నందు శ్రీకాళహస్తి ఎంఎల్ఏ బొజ్జల సుధీర్ రెడ్డి తో కలిసి అందచేశారు.

## ఎస్ సి ఎస్ టీ మానిటరింగ్ సమావేశం నిర్వహించాలని.

### దళిత నాయకులు తహశీల్దారుకు వినతి పత్రం.



చంద్రగిరి సెప్టెంబర్ 20 మనం న్యూస్ : ఎస్ సి, ఎస్ టీ మానిటరింగ్ సమావేశం నిర్వహించాలని దళిత నాయకులు దళిత నాయకులు తహశీల్దారు ఎ. శివరామ సుబ్బయ్య కు వినతి పత్రం సమర్పించారు. శుక్రవారం మండల రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దారు కు దళిత సమస్యలు విన్నవించుకున్నారు. ఇందులో భాగంగా వారు మాట్లాడుతూప్రతి మూడు నెలలకు ఒకసారి ఎస్ సి, ఎస్ టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ జరగలేదని. ఈ సమావేశాన్ని పలుసార్లు గత ఎమ్మార్వో నుండి ప్రస్తుత ఎమ్మార్వో వరకు సమావేశం ఏర్పాటు చేయాలని వినతి పత్రాలు ఇవ్వడం జరుగుతున్నది స్పందించకపోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు . ఇచ్చిన వినత పత్రానికైనా తహశీల్దారు వారు స్పందించి మండలంలో ఉన్న అన్ని శాఖాధికారులను సమావేశపరిచిన మండలంలోని ఎస్ సి, ఎస్ టీ ప్రజల సమస్యలను విన్నపించుకొనుటకు అవకాశం ఉంటుంది వెల్లడించారు. ఈ సమావేశంలో అంబేద్కర్ ఆశయ పోరాట సమితి వ్యవస్థాపక బాదురు ఎల్లయ్య.. యానాదుల సంక్షేమ సంఘం పరమాల గోపి, స్టార్ ఇండియా కన్వీనర్ ,సాలె వెంకటాద్రి, సంగీతం రామ్మూర్తి, లాయర్. కొడిదల రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# పల్లెకు జ్వరం వచ్చింది

**రెండో రోజు మెడికల్ క్యాంప్ లో పాల్గొన్న డాక్టర్ సురేఖ.**

**పేషెంట్లకు బ్లడ్ నమోనా తీసుకొని టెస్టులు చయగా డెంగు మలేరియా టైఫాయిడ్ వంటివి లేవన్న డాక్టర్ సురేఖ.**

**వైద్య సిబ్బంది మధ్య కమ్యూనికేషన్ లోపంతో సకాలంలో సంధించలేకపోతున్న వైద్యులు.**

**మొదటి రోజు కన్నా రెండో రోజు తగ్గిన జ్వరాల తాకిడి.**




వెదురుకుప్పం, మనం సెప్టెంబర్ 20: మండలంలోని వాతావరణంలో వస్తున్న మార్పుల కారణంగా గత కొద్దిరోజులుగా విష జ్వరాలతో ప్రైవేటు ఆసుపత్రులకు జనం క్యూ కడుతున్నారు. ఈ క్రమంలో చవనపల్లి గ్రామంలో సుమారు 40 మంది జ్వరంతో మంచం పట్టారు. ఈ ఘటన గత నాలుగు రోజులుగా జరుగుతున్నా క్షేత్రస్థాయి ఆరోగ్య సిబ్బంది ప్రాథమిక చికిత్సలో భాగంగా మొదటి రెండు రోజులు వచ్చి వెళ్లిపోతున్నారని స్థానికులు తెలిపారు. మూడవరోజు సోషల్ మీడియాలో వైరల్ అవటంతో ఆలస్యంగా స్పందిస్తూ సాయంకాలం 3 గంటల ప్రాంతంలో పల్లికి చేరుకొని అప్పటికప్పుడు వైద్య పరీక్షలు నిర్వహించి కొంతమందికి వైద్యం చేశారు. పల్లెలో కొంతలో కొంతమందికి జ్వరం తగ్గుముఖం పట్టిందని తెలిపారు అలాగే నాలుగో రోజు శుక్రవారం కూడా మెడికల్ క్యాంపు నిర్వహించి పీహెచ్ డాక్టర్ సురేఖ చవనపల్లి గ్రామానికి వచ్చి దాదాపు 40 మంది పేషెంట్లను పరీక్షలు చేసి వాళ్ల దగ్గర నుండి రక్త నమూనా సేకరించి టెస్టులు చేయించారు గ్రామంలో మలేరియా డెంగ్యూ టైఫాయిడ్ వంటి జ్వరాలు కావని డాక్టర్ తెలిపారు ఇది మామూలుగా సీజన్ లో వచ్చే వైరల్ ఫీవర్ అని తెలిపారు అయినను ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గ్రామంలో అందరూ వేడి నీటిని త్రాగాలని ప్రజలకు సూచించారు అలాగే గ్రామంలో పారిశుద్ధ కార్యక్రమం ఏమన్నా లోపించిందా అని పి ఆర్ ఈ డి పురుషోత్తం, పంచాయతీ సెక్రటరీ ప్రసన్నకుమార్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ పుష్ప గ్రామంలో ఇంటింటికి వెళ్లి పారిశుద్ధ్య కార్యక్రమాలు గురించి తెలుసుకున్నారు కానీ గ్రామంలో ఎక్కడ పారిశుధ్యం లోపం లేదని తెలిపారు అలాగే ఆశ వర్కులు కూడా ప్రతి కుటుంబంలో ఎంతమందికి వైరల్ ఫీవర్ వచ్చిందో వారందరికీ వైద్య పరీక్షలు చేయించే విధంగా మోటివేషన్ చేయించి అందరికీ వైద్యం అందే విధంగా సహకరించారు ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ ప్రసన్నకుమార్ సచివాలయం ఇంజనీరింగ్ అసిస్టెంట్ పుష్ప పంచాయతి ఆశ వర్కర్ లలిత సచివాలయం ఏఎన్ఎం ఆశ వర్కర్లు పచ్చి కాపురం పిహెచ్ డాక్టర్లు బృందం పాల్గొన్నారు.

## తొండమానుపురంలో వృద్ధుల కు దుస్తులు పంపిణీ




శ్రీకాళహస్తి రూరల్, సెప్టెంబర్ 20,మనం న్యూస్: మోదీ గజన్మదినాన్ని పురస్కరించుకుని నాల్గవరోజుతొండమాన్ పురం లోని వృద్ధుల సంక్షేమ కేంద్రంలో దుస్తులు, పండ్లు పంపిణీ చేశారు.బీజేపీ రాష్ట్ర కార్యదర్శి అసెంబ్లీ కన్వీనర్ కోలా ఆనంద్ ఆధ్వర్యంలో దుస్తులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కోలా ఆనంద్ మాట్లాడుతూ దేశం కోసం, ధర్మం కోసమేజన్మించిన అజాతశత్రువుగా ప్రపంచదేశాల్లో ఖ్యాతించబడిన ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని సేవా పక్వాడ పేరుతో అనేక సేవా కార్యక్రమాలు శ్రీకాళహస్తి నియోజకవర్గంలో నిర్వహించడం జరుగుతున్నదన్నారు.ప్రతిరోజు ఒక్కొక ఏరియాలో సేవా కార్యక్రమాలు జరుగుతున్నాయని బిజెపి నేతలు అందరూ కలసికట్టుగా పనిచేస్తున్నారని కోలా ఆనంద్ తన ఆనందాన్ని వ్యక్తం చేసారు. కార్యక్రమంలోజిల్లా సెక్రెటరీ, అసెంబ్లీ పార్టీ కో - కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి అమ్మపాలెం రమణా రెడ్డి, మండల అధ్యక్షులు కునాటి నాగరాజు, వృద్ధుల సంక్షేమ కేంద్రం మేనేజరు సదాశివపురం కందప్పా రెడ్డి, సుబ్రమణ్యం రాజు, జ్ఞానగారి పోలయ్య, ఎన్. గోపి, సి. సుబ్రమణ్యం, మాధవ రెడ్డి, సజ్జా హరీష్, టి. చెంచు రెడ్డి, నాని, గిరిధర్ సాయి తదితరులు పాల్గొన్నారు.

## నేడు గీతా మందిరం లో గీతా శ్లోకాల పారాయణం



బుచ్చినాయుడు కండ్రిగ, సెప్టెంబర్ 20,మనం న్యూస్. శనివారం పర్వదినంసందర్భంగా బీ.యన్. కండ్రిగ శ్రీ ప్రసన్న వెంకటేశ్వరా దేవాలయం గీతా మందిరంలో సా 6 గం కు ప్రాణాయామం, గీతా శ్లోకాల పారాయణం,కోలాటం రాత్రి ఏడు గం.కు భజన గాత్రకచేరీ నిర్వహించనున్నారు. భక్తులందరూ పాల్గొని ఆ దేవదేవుని దర్శించుకుని తీర్థ ప్రసాదములు స్వీకరించి స్వామి వారి కృపకు పాత్రులు కావాల్సిందిగా గీతా మందిరం కమిటీ కోరారు.

## హైయర్ పెన్షన్ లో నెలకొన్న సమస్యలు పరిష్కరించండి



శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 20,మనం న్యూస్.ఆర్టీసీ ఉద్యోగుల, కార్మికుల హయ్యర్ పెన్షన్ అమలులో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ అనుబంధ ఏపీఎస్ ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కోశాధికారి దివాకర్ కోరారు. స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవన్ లో ఏపీఎస్ ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా స్థాయి సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. 1/2019 సర్కులర్ ను అమలు చేయాలనీ, జీవో నెంబర్ 70ను రద్దు చేయాలని కోరారు. హైయర్ పెన్షన్ వల్ల కార్మికులు అనేక ఆటంకాలు ఎదుర్కొంటున్నారనీ, వాటిని ఈపీఎఫ్ఓ అధికారులు పరిష్కరించాలని చెప్పారు. జిల్లా కార్యదర్శి శివకుమార్, ఎన్వీకే రెడ్డి, జిలానీ, దేవి రాజకుమారి, మనోహరి, ఎన్ విజయలక్ష్మి సుజాత, వినీల, శారద, వజీర్, కృష్ణయ్య, శ్రీధర్, జై కుమార్, ఏలుమలై, సీఐటీయూ జిల్లా కార్యదర్శి పెనగడం గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

## వేమాపురం సంజీవరెడ్డి మెమోరియల్ వెల్ఫేర్ సొసైటీ ప్రజాసేవకే అంకితం....

**లక్ష్మీపతి రెడ్డి**



రేణిగుంట సెప్టెంబర్ 20,2024: విప్పమాన పట్టెడ గ్రామపంచాయతీ నందు గల వేమాపురం సంజీవరెడ్డి కాలనీ నందు ప్రభుత్వం నిర్వహిస్తున్నటువంటి ఆరోగ్య కేంద్రమునకు అత్యవసర మందులు వేమాపురం సంజీవరెడ్డి మెమోరియల్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు లక్ష్మీపతి రెడ్డి ఉచితంగా అందజేయడం జరిగినది. ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలకు అవసరమైనటువంటి సేవలు చేయడానికి మా సొసైటీ ఎల్లవేళలా అందుబాటులో ఉంది అందరికీ సేవ చేయటానికి ముందుంటామని తెలియజేయడం జరిగినది. ఇప్పుడు వస్తున్నటువంటి అకాల విష జ్వరాలు డెంగ్యూ మలేరియా వాటికి సంబంధించి ఏదైనా అత్యవసర మైనటువంటి మందులను గ్రామ పంచాయతీ నందు గల ప్రభుత్వ వైద్యశాలకు అందించడం జరిగిందని ప్రజలకు సేవ చేయడానికి ముందుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు సచివాలయ సిబ్బంది సొసైటీ సిబ్బంది అధ్యక్షులు లక్ష్మీపతి రెడ్డి పాల్గొనడం జరిగింది

## ఉచిత కంటి అద్దాలు పంపిణీ కార్యక్రమం



శాంతిపురం మండలం సెప్టెంబర్ 20 మనం న్యూస్: బుదువారం నాడు రాళ్ళబూదుగూరు గ్రామపంచాయతీ కార్యాలయం నందు ఉచిత కంటి అద్దాల పంపిణీ కార్యక్రమాన్ని టిడిపి నాయకులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం కుప్పం నియోజకవర్గంలో కంటి సమస్యలు పరిష్కారం కోసం ఆధ్వర్యంలో వృద్ధులకు మరియు కంటి సమస్యలు ఉన్నవారికి ఉచితంగా పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కంటి అద్దాలను పంపిణీ చేయాలని ఆదేశించారని అన్నారు. శస్త్ర చికిత్సలు అవసరమైన వారికి కూడా ప్రభుత్వమే ఉచితంగా చేసే కార్యక్రమాన్ని త్వరలో ప్రారంభించినట్టు తెలిపారు. గత నెల ఆగస్టు 25 వ తారీకున రాళ్ళబూదుగూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు నిర్వహించిన ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నందు కంటి పరీక్షలు నిర్వహించగా అందులో కంటి అద్దాలను సూచించిన వారికి అద్దాలను వైద్యులు నాయకులు వారికి నేడు ఉచితంగా అద్దాలను అందించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారిని శివకుమారి, సర్పంచ్ లక్ష్మి మురుగేశ్,పంచాయతీ కార్యదర్శి వనిత,నాయకులు బసవరాజు, జయరాజు,వాజిద్,రామప్ప,పురుషోత్తం మరియు పలువురు నాయకులు అధికారులు లబ్ది దారులు పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని గాడిలో పెడుతున్నా సిఎం చంద్రబాబు

**ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి**



నెల్లూరు, మనం న్యూస్ : ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 34వ డివిజన్ లో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి లు ప్రారంభించారు. గత ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి అనాలోచిత నిర్ణయాలవల్ల ఆంధ్ర రాష్ట్రం ఆర్థికంగా దివాళా తీసిందని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో గత వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి కార్యక్రమాలు , మన బిడ్డలకు ఉద్యోగాలు లేవని పోలవరం, అమరావతి ఛిద్రమైన పరిస్థితి అని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు. అనేక రకాలుగా సర్వనాశనం అయిన ఆంధ్ర రాష్ట్రాన్ని గాడిలో పెడుతున్నారు నారా చంద్ర బాబు నాయుడు అంతర్జాతీయ స్థాయిలో అమరావతిని నిర్మాణం చేస్తున్నారని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు. ఇంకాకుడా ప్రజల నుంచి సూచనలు, సలహాలు తీసుకుంటాం అని పేదల ఆకలి తీర్చేందుకే 5 రూపాయలకే అన్న క్యాంటీన్లను ప్రారంభించార అని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తెలిపారు . విజయవాడను వరదలు ముంచెత్తిన, 74 ఏళ్ళ వయస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కష్టపడిన తీరును ప్రపంచం అంతటా కూడా ప్రశంసించిందని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు.

# వంద రోజుల పాలనలో రాష్ట్రం ఆనందంగా సాగుతుంది

**ప్రజల్లో అభద్రతాభావం తొలగింది**

**కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి**





కావలి, మనం న్యూస్, సెప్టెంబరు 20:ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రజా ప్రభుత్వ పాలన అభివృద్ధి దిశగా రాష్ట్రం ఆనందంగా సాగుతుంది అని, ఎన్నో అడుగులు ముందుకు వేసిందని, వంద రోజుల పాలన అత్యద్భుతమని కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమం, అభివృద్ధిపై ప్రజలకు వివరిస్తూ, రాబోయే రోజుల్లో చేపట్టబోయే కార్యక్రమాలను వివరిస్తూ శుక్రవారం కావలి పట్టణంలోని 26వ వార్డులో 'ఇది మంచి ప్రభుత్వం' పేరుతో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళుతూ కరపత్రాలు అందజేశారు. వార్డుకు విచ్చేసిన ఆయనకు స్థానిక నాయకులు గజమాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. ప్రజల్లో అభద్రతా భావం తొలగిపోయిందని, స్వేచ్ఛగా జీవిస్తున్నారని తెలిపారు. ఏరోజుకు జీతాలు వస్తాయో తెలియని ఉద్యోగుల, పెన్షన్‌దారులు తమ ప్రభుత్వంలో ఒకటవ తేదీన జమ చేస్తున్నామన్నారు. అరకొర పింఛన్ స్థానంలో పెంచిన పెన్షన్ నేరుగా లబ్ధిదారుల ఇంటికే అందజేత కార్యక్రమం చేపడుతున్నామని తెలిపారు. అన్న క్యాంటీన్లకు అయిదేళ్ల గ్రహణం వీడి పేదోడి ఆకలి తీర్చుతూ కళకళ లాడుతున్నాయన్నారు. ఖాళీ ఖజానా నుంచి మళ్లీ ఆర్థిక పరిపుష్టి దిశగా పంచాయతీలు పయనం సాగుతుందన్నారు. ఈ వంద రోజుల్లో పంచాయతీలకు కోట్ల రూపాయల ఆర్థిక సంఘం నిధులు జమ చేయడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో సూపర్‌సిక్స్ పథకాలు ప్రకటించిందని, అందులో ఒక్కో హామీని వడివడిగా అమలుచేస్తోందన్నారు. ఇప్పటికే పింఛన్ల పెంపు అమలు చేసిందన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేయడం జరిగిందన్నారు. డిఎస్సీ ప్రకటించడం జరిగిందన్నారు. అలాగే విజయవాడ వరద బాధితులకు సత్వర సహాయక చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రావణ్ కుమార్, మున్సిపల్ డిఈ సాయి రామ్, కావలి పట్టణ అధ్యక్షుడు గుత్తికొండ కిషోర్ బాబు, గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబు రావు, పోతుగంటి అలేఖ్య, గంగినేని వెంకటేశ్వర్లు, బీజేపీ పట్టణ అధ్యక్షులు కుట్టుబోయిన బ్రహ్మానందం, జనసేన నాయకులు పొబ్బా సాయి విఠల్, టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# క్రీడలు సంస్కారాన్ని పెంచుతాయి







**జేబి క్రీడా మైదానంలో ఎమ్మెల్యే కృష్ణారెడ్డి**

కావలి, మనం న్యూస్:విద్యార్థుల జీవితాలకు క్రీడలు సంస్కారాన్ని పెంచి ఉన్నత స్థాయికి చేర్చుతాయని కావలి శాసన సభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం జవహర్ భారతి విద్యాసంస్థలు యాజమాన్యం డాక్టర్ రామ్ సామాజిక సేవా సాంస్కృతిక కేంద్రం ఆధ్వర్యంలో కావలి పట్టణ మరియు కావలి మండల స్థాయి ఆటల పోటీలు ప్రారంభించబడినవి. కావలి పట్టణంలోని జవహర్ భారతి కళాశాల క్రీడా మైదానంలో శుక్రవారం ప్రారంభం అయ్యాయి. ఈ పోటీలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి వివిధ పాఠశాల ల విద్యార్థులను పరిచయం చేసుకొని క్రీడా జ్యోతిని వెలిగించి పోటీలను ప్రారంభించారు. జెబి కళాశాల యాజమాన్యం ఎమ్మెల్యేకి ఘనంగా స్వాగతం పలికి సత్కరించారు. సందర్భంగా జవహర్ భారతి కళాశాలలో ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి కి అరుదైన అనుభూతిని రెక్టర్ వినయ్ కుమార్ రెడ్డి గుర్తు చేశారు. నాడు జెబి కళాశాల విద్యార్థిగా, అధ్యాపకుడిగా, నేడు శాసనసభ్యుడు హోదాలో కావ్య క్రిష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా డాక్టర్ డిఆర్ బాలల క్రీడోత్సవాలకు రావడం అభినందనీయం అన్నారు. క్రీడాజ్యోతి మార్చ్ ఫాస్ట్ లో ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి పాల్గొనడం జరిగింది. క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. ప్రతి స్కూల్ విద్యార్థుల దగ్గరికి వెళ్లి కరచాలనం చేస్తూ ఉత్సాహంగా ఎమ్మెల్యే సెల్ఫీలు దిగి విద్యార్థులను సంతోషపరిచారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల్లో మానసిక స్థైర్యాన్ని నింపుతాయి అన్నారు.జాతీయస్థాయిలో క్రీడల్లో రాణిస్తుంది నిరుపేద విద్యార్థులే అని కొనియాడారు. జవహర్ భారతి కళాశాల నుంచి ఎన్నో నేర్చుకొని అనేకులు దేశంలో ఏ మూలకి వెళ్ళినా జవహర్ భారతి కళాశాల మూలాలు కనిపిస్తాయి అన్నారు. జవహర్ భారతి కళాశాల అభివృద్ధిలో నా వంతు కృషి ఉంటుంది అన్నారు. సందర్భంగా ఎమ్మెల్యే వెంట పలువురు ఎన్డీఏ కూటమి నేతలు ఉన్నారు.

# పంటల నమోదు కు ఈకేవైసీ తప్పనిసరి: జాయింట్ కలెక్టర్



నెల్లూరు,మనం న్యూస్ :జిల్లాలో వ్యవసాయ, ఉద్యానవన రైతులందరూ ఈనెల 23వ తేదీలోగా పంటల నమోదు, ఇ.కే.వై.సీ తప్పని సరిగా చేయించు కోవాలని జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్ తెలియజేశారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లోని ఆయన ఛాంబర్ లో వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులతో ఖరీఫ్ పంటలనమోదు , ఈ.కె.వై.సి లనమోదు కార్యక్రమాలపై ఆయన అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఖరీఫ్ పంటలకు ఈక్రాప్ నమోదు నూరు శాతం చేయాలని ఆయన అధికారులు ఆదేశించారు. జిల్లాలో ఈ.కే.వై.సీ. చేయడానికి వ్యవసాయశాఖ అధికారులకురైతులు సహకరించాలని ఆయన కోరారు. రైతులకు ప్రభుత్వం నుండి రాయితీలు పొందడానికి తప్పనిసరిగా పంట నమోదు మరియు ఇ. కె. వై. సి. తప్పని సరిగా చేయాలని ఆయన చెప్పారు. జిల్లాలో ఈ క్రాప్ బుకింగ్ అనంతరం సెప్టెంబర్ 19 నుండి 24వ తేదీ వరకు గ్రామాల్లో జాబితాలను ప్రచురించి,గ్రామ సభలు నిర్వహించాలన్నారు. రైతుల నుండి గ్రామ సభల్లో వచ్చిన అర్జీలను సెప్టెంబర్ 25వ తేదీ నుండి 28వ తేదీ వరకు సోషల్ ఆడిట్ గ్రీవెన్స్ రేడ్రెస్సెల్ నిర్వహించాలని ఆయన చెప్పారు. పంటల నమోదు అనంతరం సెప్టెంబర్ 30 తేదీన రైతు సేవా కేంద్రాల్లో జాబితాలు ప్రచురించాలని ఆయన చెప్పారు. ఈసమావేశంలో జిల్లావ్యవసాయ శాఖ అధికారి సత్యవాణి, జిల్లాఉద్యానవన శాఖ అధికారి సుబ్బారెడ్డి, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసరావు, జిల్లా సహకార శాఖ అధికారి గురవప్ప, తదితరులు పాల్గొన్నారు.

# ఫిట్నెస్ టెస్టులను ప్రైవేటు సంస్థలకు అప్పగించ వద్దని ధర్నా

**కందుకూరు ఆర్టీవో కార్యాలయం దగ్గర జరిగిన ధర్నాలో ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి కే సురేష్ డిమాండ్**






కందుకూరు (మనం): డ్రైవింగ్ టెస్ట్, వాహనాల ఫిట్నెస్ టెస్టులను ప్రైవేటు సంస్థలకు అప్పగించరాదని, ఆటో వర్కర్స్ యూనియన్ గుడ్లూరు కందుకూరు ఉలవపాడు కమిటీల ఆధ్వర్యంలో ఈరోజు శుక్రవారం నాడు కందుకూరు ఆర్టీవో కార్యాలయం దగ్గర సిఐటియు ధర్నా నిర్వహించింది. ఈ ధర్నాలో నెల్లూరు జిల్లా ఆటో వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కే సురేష్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం 2019 మోటార్ యాక్ట్ సవరణ చట్టం తీసుకువచ్చింది. దీనిని రాష్ట్ర ప్రభుత్వం అమలు జరుపుతుంది. ఇది అమలు జరిగినట్లయితే ఆటో కార్మికులందరూ కూడా వీధిలో ఫాలో అవుతారని జిల్లా కార్యదర్శి కే సురేష్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ చట్టం ద్వారా, ప్రభుత్వం తన బాధ్యతల నుండి తప్పించుకొని, డ్రైవింగ్ టెస్ట్, వాహనాల ఫిట్నెస్ టెస్టులను ప్రైవేటు వ్యక్తులకు అప్పజెప్తా ఉంది. దీనివలన డ్రైవింగ్ టెస్ట్ సర్టిఫికెట్లు తీసుకోవాలన్న, వాహనాల ఫిట్నెస్ సర్టిఫికెట్లు తీసుకోవాలన్న, వాహనాల రిజిస్ట్రేషన్ జరగాలన్న జిల్లా వ్యాప్తంగా ఒకే ప్రాంతం వెళ్లి అంటే నెల్లూరు వెళ్లి ఈ సర్టిఫికెట్లు తీసుకోవాలి. రోజువారీగా ఆటోలు తోలుకుంటూ జీవనం గడుపుతున్న, ఆటో కార్మికులు నెల్లూరు వెళ్లి సర్టిఫికెట్ తీసుకోవడం వెయ్య ప్రయాసలతో కూడిన పని కొన్ని రాత్రులు అక్కడే ఉండాల్సి వస్తుంది. చాలా ఇబ్బందులు పడే పరిస్థితి ఉంది. కావున డ్రైవింగ్ టెస్ట్ , వాహనాల ఫిట్నెస్ టెస్టులను కందుకూరు ఆర్టీవో కార్యాలయంలోనే చేయాలని, ప్రవేట్ సంస్థలకు అప్పగించరాదని, సెన్సార్ ఫిట్నెస్ ట్రాక్కులను వెంటనే నిలుపుదల చేయాలని జిల్లా కార్యదర్శి కే సురేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని ప్రభుత్వానికి హెచ్చరిక చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి జి వెంకటేశ్వర్లు జిల్లా నాయకులు జి వి కుమార్ ఎస్ ఏ గౌస్, గుడ్లూరు మండల సిఐటియు కార్యదర్శి కొట్టే వెంకయ్య,గుడ్లూరు ఎర్ర ప్రగడ ఆటో వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు గడ్డం రాజేష్, నాయకులు కొట్టే పుల్లయ్య, అంబలకారి చిట్టిబాబు, అక్కిలగుంట జార్జి, కోటేశ్వరరావు, హనుమంతరావు, శివ, ఎస్కే షరీఫ్, జాషువా, మల్లికార్జునరావు, అమ్మోరు పాలెం శ్రీను, పులి మాల్యాద్రి, ఉలవపాడు ఆటో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.



## మాస్టర్ ప్లాన్ తయారు చేయండి

**నుడా విసి సూర్య తేజ**

నెల్లూరు మనం న్యూస్, (కార్పొరేషన్): నుడా కార్యాలయం నందు ఇన్చార్జి వైస్ చైర్మన్ ఎం. సూర్య తేజ నుడా అధికారులతో శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించినారు. స్వర్ణాంధ్ర ఏ2024 - విజన్ ప్లాన్ - లో భాగం గా నెల్లూరు సిటీ పరిసర ప్రాంతాలను ఆధునిక హంగులతో నివాస యోగ్యంగా తీర్చిదిద్దేందుకు వీలుగా నుడా అధికారులు మాస్టర్ ప్లాన్లను తయారు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశములో నుడా సెక్రటరీ శ్రీ లక్ష్మి , అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఈశ్వరరాజు , ప్లానింగ్ అధికారి సుబ్బారావు అకౌంట్స్ ఆఫీసర్ హేమలతా , స్పెషల్ తహసీల్దార్ పెంచల రెడ్డి , ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చంద్రయ్య , ఇతర అధికారులు, సిబ్బంది పలుగున్నారు.

## స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జోనల్ వెల్ కాంపిటేషన్లో నారాయణ విద్యార్థుల ప్రతిభ



కందుకూరు (మనం): స్థానిక కందుకూరు ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన చెస్ పోటీల్లో నారాయణ ఒలంపియాడ్ విద్యార్థులు పాల్గొని పోటాపోటీగా జరిగిన చెస్ కాంపిటీషన్ లు అత్యంత ప్రతిభను కనబరిచి ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారు ఈ విజయాన్ని సాధించినందుకుగాను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ కే ఎన్ సుభాని విద్యార్థులను అభినందించారు. అంతేకాకుండా ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారాయణ విద్యార్థులు కేవలం చదువులోనే మాత్రమే కాదు ఆటల్లో కూడా అత్యంత ప్రతిభను కనపరచగలరని నిరూపించారని విద్యార్థులను కొనియాడారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులుసంతోషాన్ని వ్యక్తపరిచారు. చెస్ పోటీలో ద్వితీయ స్థానాన్ని పొందిన విద్యార్థి పి. జయశంకర్ ను నారాయణ పాఠశాల ఏజీఎం పెద్దిరెడ్డి ఆర్ఐ విజయలక్ష్మి డీన్ రాము పాఠశాల పిఈటి బి మధుబాబు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందించారు.

## కార్పొరేషన్ సెక్రెటరీగా బాధ్యతలు చేపట్టిన ఫజులుల్లాహ్




నెల్లూరు, మనం న్యూస్, (కార్పొరేషన్): నెల్లూరు నగర పాలక సంస్థ కౌన్సిల్ సెక్రెటరీగా ఫజులుల్లాహ్ శుక్రవారం నూతనంగా బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడున్న కౌన్సిల్ కార్యదర్శి హేమావతి విశాఖపట్నం జోనల్ కమిషనర్ గా బదిలీ కావడంతో ఇన్చార్జి కౌన్సిల్ కార్యదర్శిగా టి పి ఆర్ ఓ ప్రసాద్ కు ఇన్చార్జి బాధ్యతలు అప్పగించారు. ఆయన ఇటీవల జరిగిన బదిలీల్లో చిత్తూరు నగరపాలక సంస్థ అసిస్టెంట్ కమిషనర్ గా బదిలీ కావడం తెలిసింది. దింతో గత కొంతకాలంగా ఈ పోస్టు ఖాళీగా వుంది. ఎట్టకేలకు నగరపాలక సంస్థకు కౌన్సిల్ కార్యదర్శిగా ఫజులుల్లాహ్ ను ఇటీవల జరిగిన బదిలీల్లో భాగంగా నెల్లూరుకు బదిలీ చేశారు . నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆయన కమిషనర్ మల్లవరపు సూర్యతేజ ను కార్యాలయంలో కలుసుకుని పుష్పగుచ్ఛం అందజేశారు.

## విద్యార్థులకు క్రీడా దుస్తుల బహుకరణ





కందుకూరు (మనం): జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వలేటి వారి పాలెం నందు చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు క్రీడా దుస్తులను వలేటి ఆంజనేయులు జ్ఞాపకర్థం వారి కుమారులు శ్రీ వలేటి శ్రీధర్ నాయుడు శ్రీ మధు సూధనరావు 41మంది విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. గతంలో పాఠశాల ఏర్పాటు చేసేటప్పుడు పాఠశాలకు అవసరమైన స్థల సేకరణ సందర్భంగా వీరు కొంత స్థలాన్ని కూడా ఇవ్వటం జరిగినట్లు పెద్దలు తెలియజేశారు.పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు వారు శ్రీ ఎస్ సుబ్బరామయ్య అధ్యక్షత వహించారు. పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ శ్రీ కత్తి ఐజక్, మరియు వెంకటేశ్వర్లు, బ్రహ్మయ్య , సూర్యనారాయణ, దామోదర్ మొ..ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, వలేటి ఆంజనేయులు యువ నాయకులు కాకుమాని హర్షకుమార్ ,వలేటి నరసింహం,గుత్తా కొండయ్య, గుత్తా తిరుపతయ్య, చుండూరి కోటేశ్వరరావు, వలేటి మహీంద్రలు పాల్గొన్నారు.

## నేడు ఒంగోలులో జరిగే సదస్సు కు మాలలు తరలిరావాలి



కందుకూరు (మనం): ఒంగోలు లో జరుగు సదస్సు కు కందుకూరు నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున మాలలు, మిత్రులకు, మేధావులకు, అంబేద్కర్ వాదులకు, ప్రజాస్వామిక వాదులకు,యువత కు, సామాజిక వేతలకు, ఉద్యోగులకు, మహిళా తరలిరావాలని కందుకూరు నియోజకవర్గం మాల ఉద్యోగుల సంఘం పిలుపునిచ్చింది. ఉదయం 8:30 గంటలకు కందుకూరు అంబేద్కర్ విగ్రహం వద్దకు వచ్చినట్లైతే అందరం ముందుగా మన నవ భారత రాజ్యాంగ నిర్మాత, దళితుల ఆశాజ్యోతి, మహిళల జీవితాలలో వెలుగులు నింపిన సూర్యుడు, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలతో నివాళులర్పించి, ఒంగోలులో జరుగు ర్యాలీ, మానవహర, సదస్సు కార్యక్రమమాన్నికి బయలుదేరి వెళ్లడం జరుగుతుందని తెలిపారు.

## పట్టణ ఎస్సైగా సాంబయ్య బాధ్యతలు స్వీకరణ





కందుకూరు (మనం): కందుకూరు పట్టణ ఎస్సైగా సాంబయ్య శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావును కలిసి పుష్పగుచ్ఛం అందించారు.